

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :8341110143 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 217 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, నవంబర్, 11 , 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## 51వ సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా

### ముగిసిన జస్టిస్ చంద్రచూడ్ పదవీకాలం..



న్యూఢిల్లీ, నవంబర్,10 : భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పదవీకాలం నేటితో ముగిసింది. దీంతో సుప్రీం కోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తి అయిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. 51వ భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరిం చేందుకు సిద్ధమయ్యారు. సోమ వారం ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. రాష్ట్రపతి భవన్ ఇందుకు వేదిక కానుంది. ఎన్నికల బాండ్లు, ఆర్టికల్ 370 రద్దు వంటి చరిత్రాత్మక తీర్పులు వెలువరించిన ధర్మాసనాల్లో జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక భూమిక పోషించారు.





## చెత్త సంపాదన రూ.2,364 కోట్లు..

### 'స్వచ్ఛత' ప్రచారాల ద్వారా స్క్రాప్‌ల తొలగింపు - ప్రశంసించిన మోదీ

న్యూఢిల్లీ, నవంబర్,10 : కేంద్రప్రభుత్వం 'స్వచ్ఛత' ప్రచారాల ద్వారా స్క్రాప్‌ల (చెత్త) తొలగింపుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే కేవలం మూడేళ్ళలో ప్రభుత్వం ఏకంగా 2,364 కోట్ల రూపాయలను ఆర్జించింది. ఈ విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి 'జితేంద్ర సింగ్' సోషల్ మీడియాలో వెల్లడించారు. స్క్రాప్‌ల ద్వారా భారీ మొత్తాన్ని ప్రభుత్వానికి చేకూర్చడానికి సహకరించిన 'డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్'ను భారత ప్రధాని 'మోదీ' ప్రశంసించారు.

### గత పాలకుల నిర్లక్ష్యం వల్లే

# ప్రాజెక్టులు పూర్తి కాలే

- కురుమూర్తి స్వామి దయ వల్లే సీఎం అయ్యా: రేవంత్ రెడ్డి
- రాజకీయంగా కోపం ఉంటే నాపై చూసుకోండి: సీఎం
- జిల్లా అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్రహీనులుగా మిగులుతారు: సీఎం
- పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు : రేవంత్
- మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించిన సీఎం
- కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు త్వరలో ప్రారంభిస్తాం: సీఎం రేవంత్
- కురుమూర్తి స్వామి ఆలయానికి,ఘాట్ రోడ్డుకు 110 కోట్లు మంజూరు





*మహబూబ్ నగర్,నవంబర్,10, తెలంగాణ పత్రిక : తెలంగాణలో గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కేసీఆర్ హయాంలో ఇక్కడికి పరిశ్రమలు, ప్రాజెక్టులు రాలేదు. పాలమూరు ప్రజలు ఓట్లు వేస్తేనే కేసీఆర్ రెండు సార్లు సీఎం అయ్యారు. ఇక్కడ ఇంకా వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. జిల్లాలో పచ్చని పంటలు పండాలి. మక్తల్, నారాయణపేట్, కొడంగల్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. పాలమూరు అభివృద్ధిని కొందరు అడ్డుకోవాలని చూస్తున్నారు. ఇక్కడి బిడ్డనై ఉండి సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే ప్రజలు క్షమించరు. 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక సీఎంను ఈ ప్రాంతం ఇచ్చింది. పాలమూరు రుణం తీర్చుకుంటాం....*

గతపాలకుల నిర్లక్ష్యం వల్లే పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి కాలేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాజకీయంగా కోపం ఉంటే నాపై చూసుకోండి కానీ.. జిల్లా అభివృద్ధిని అడ్డుకుంటే అలాంటి వాళ్లు చరిత్రహీనులుగా మిగులుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, కురుమూర్తి స్వామి దయ వల్లే తాను సీఎం అయ్యానని రేవంత్ చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించి కురుమూర్తి స్వామిని దర్శించుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. పాలమూరు బిడ్డకు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం వచ్చిందంటే కురుమూర్తి స్వామి దయే.

తిరుపతి వెళ్లటానికి వీలులేని వాళ్లు కురుమూర్తి స్వామిని దర్శించుకుని తరించే గొప్ప క్షేత్రం. ఇప్పటికీ కురుమూర్తి స్వామి ఆలయంలో మౌలిక సదుపాయాలు లేవు. 900 సంవత్సరాల చరిత్ర గలఈ ఆలయానికి, ఘాట్ రోడ్డుకు 110కోట్లు మంజూరు చేశాను.ఆలయానికి ఏంకావాలో కలెక్టర్ నివేదిక ఇస్తే నిధులు విడుదల చేస్తాం.

మన్యం కొండ,కురుమూర్తి ఆలయాల అభివృద్ధికోసం ప్రణాళికలు సిద్ధంచేసి పంపించండి. కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు త్వరలో ప్రారంభిస్తాం. ప్రాజెక్ట్‌లకు నిధులు విడుదల చేస్తుంటే కొందరు చిల్లర మల్లర రాజకీయాలు చేస్తున్నారు. రాజకీయంగా కోపం ఉంటే నాపై చూసుకోండి కానీ.. జిల్లా అభివృద్ధిని అడ్డుకుంటే అలాంటి వాళ్లు చరిత్రహీనులుగా మిగులుతారు. వెనుకబడిన జిల్లా సంపూర్ణ అభివృద్ధికి బాధ్యత నాది. విద్యా, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. రెండు వేలమంది స్థానిక యువకులకు అమర రాజాపరిశ్రమలలో ఉద్యోగులు కల్పించాలని యాజమాన్యానికి సూచించాం అని చెప్పుకొచ్చారు.

# రేవంత్ రెడ్డి గోబెల్స్ ప్రచారం

### తెలంగాణలో ఏ ఒక్క రైతుకైనా బోనస్ వచ్చిందా..?
### కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టలేదు
### సీఎం రేవంత్ మహారాష్ట్రలో చెప్పినవన్నీ అబద్ధాలే: హరీశ్‌రావు
### రైతుబంధు ఇవ్వడం లేదని రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఎందుకు చెప్పడం లేదు: హరీశ్‌రావు



**హైదరాబాద్,నవంబర్,10, తెలంగాణ పత్రిక :** హామీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆదివారం తెలంగాణభవన్‌లో హరీశ్‌రావు మీడి యాతో మాట్లాడారు. 'మహారాష్ట్రలో కూడా సీఎం రేవంత్ అబద్ధాలాడు తున్నారు. తెలంగాణలో ఏ ఒక్క రైతుకైనా బోనస్ వచ్చిందా. రైతుబ ంధు ఇవ్వడం లేదని రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఎందుకు చెప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది లో ఎన్ని ఉద్యోగాలిచ్చిందో చెప్పా లి. రేవంత్‌రెడ్డి గోబెల్స్ ప్రచారం చేస్తున్నాడు. తెలంగాణలో 40 లక్షల మందికి రుణమాఫీ అయిందని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కట్టలేదు.ఉన్న ఇళ్లు కూలగొట్టింది'అని హరీశ్‌రావు విమర్శించారు.

## బీసీల ఓట్ల కోసమే.. కాంగ్రెస్ కులగణన జపం: కేటీఆర్



**హనుమకొండ,నవంబర్, 10,తెలంగాణ పత్రిక :** కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాది అయిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యా యని ప్రశ్నించారు? హనుమకొండలో నిర్వహించిన భారాస నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. చేతి గుర్తుకు ఓటేసిన పాపానికి చేతివృత్తిదారుల గొంతు కోశారని విమర్శించారు. "కొత్త పథకాల మాట దేవుడెరుగు.. ఉన్న పథకాలకే పాతరేశారు. రేవంత్ ప్రభుత్వం రాగానే.. బీసీ బంధు, రైతు బంధును బంద్ చేశారు. బీసీల ఓట్ల కోసమే కాంగ్రెస్ కులగణన జపం ఎత్తుకుంది. కులగణనలో 175 ప్రశ్నలు అడుగుతున్నారు. బ్యాం కుల్లో డబ్బెంత ఉంది? ఏసీ ఉందా? ఫ్రిజ్ ఉందా? అని అడు గుతున్నారు. కులగణన కోసం వెళ్లిన అధికారులను ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. బీసీల ఓట్ల కోసం అధికారులను బలిపశువులను చేస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అవి ఇచ్చాకే స్థానిక సంస్థల ఎన్ని కలు పెట్టాలి. కేంద్రంలో దశాబ్దాలుగా అధి కారంలో ఉన్నా.. కాంగ్రెస్ ఓబీసీ మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయలేదు.

## ప్రముఖ నటుడు ఢిల్లీ గణేశ్ కన్నుమూత




**చెన్నై,నవంబర్,10:** ప్రముఖ తమిళ నటుడు ఢిల్లీ గణేశ్ (80) కన్నుమూశారు. అనారోగ్య సమస్యలతో శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిని కుటుంబసభ్యులు ధ్రువీకరిం చారు. ఢిల్లీ గణేశ్ మరణవార్తతో కోలీవుడ్‌లో విషాదం నెలకొం ది. ఢిల్లీ గణేశ్ దాదాపు 400కు పైగా చిత్రాల్లో నటించారు. సినిమాల్లోకి రాకము ందు 1964-74 మధ్య ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ లో సేవలు అందించారు. కళలపై ఉన్న ఆసక్తితో ఢిల్లీకి చెందిన దక్షిణ భారత నాటక సభలో సభ్యు డిగా వ్యవహరించారు. అనంతరం ఆయన సినిమాల్లోకి అడుగుపెట్టారు. ఆయన నటించిన తొలి చిత్రం 'పట్టిన ప్రవేశం'. కె.బాలచందర్ దర్శకత్వంలో ఇది తెరకెక్కింది. 'ఎంగమ్మ మహారాణి' అనే మూవీలో హీరోగా నటి ంచారు. కథానాయకుడిగానే కాకుండా సహాయ నటుడు, కమెడియన్‌గా ప్రేక్షకులను అలరించారు.

### ప్రేమ వివాహానికి అడ్డొస్తున్నాడని..

## ప్రియురాలి తండ్రిపై కాల్పులు

**హైదరాబాద్,నవంబర్,10, తెలంగాణ పత్రిక :** ప్రేమ వివాహానికి అడ్డొస్తున్నాడని ప్రియురాలి తండ్రిపై ఓ యువకుడు కాల్పులు జరిపిన ఘటన హైదరాబాద్ సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అంబర్‌పేటకు చెదిన బల్వీందర్‌సింగ్ (25), సరూర్‌నగర్ పీఎస్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన ఓ యువతి (23) కొంత కాలంగా ప్రేమించుకున్నారు. ఈ విషయం ఇం ట్లో తెలియడంతో యువతిని ఆమె తండ్రి ఇటీవలే అ మెరికా పంపించారు. ఈ క్రమంలో ఆదివారం యు వతి ఇంటికి వచ్చిన బల్వీందర్‌సింగ్ యువతి తండ్రి రేవంత్ ఆనంద్‌తో వాగ్వాదానికి దిగాడు. ఆగ్రహంతో ఊగిపోయిన నిందితుడు తన వెంట తెచ్చుకున్న ఎయిర్ గన్‌తోరేవంత్ ఆనంద్‌పై ఒక రౌండ్ కాల్చాడు. తూటా కంట్లో నుంచి దూసుకెళ్లడంతో తీవ్ర గాయమైంది.



### జగిత్యాల సమీపంలో..

# రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి



**జగిత్యాల,నవంబర్, 10, తెలంగాణ పత్రిక :** జగిత్యాల సమీపంలో కరీంనగర్– జగిత్యాల రహదారి ధరూర్ వద్ద ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జగిత్యాల డిపోనకు చెందిన సూపర్ లగ్జరీ బస్సు కారును ఢీకొట్టడంతో కారులో ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాలకు చెందిన నలుగురు కారు ప్రయాణిస్తుండగా కారు నడుపుతున్న సంకీర్త్ అనే యువకుడు, అతని పక్కనే ఉన్న యువతి ప్రమాదం కారణంగా మృతి చెందారు. కారులో వెనుక సీటులో కూర్చున్న రాయమల్లు, ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంకీర్త్ తల్లిదండ్రులతో కలిసిజనగామలో పెళ్లి హాజరై తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే టైరు ఊడిపోయి ప్రమాదం జరిగిందా లేక ఢీకొట్టిన సమయంలో టైరు ఓడిపోయిందా తెలియరాలేదు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

### హైవేపై కంటైనర్‌లో అగ్నిప్రమాదం..

## ఎనిమిది కార్లు దగ్ధం



సంగారెడ్డి,నవంబర్,10, తెలంగాణ పత్రిక : సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ బైపాస్ వద్ద అగ్నిప్రమాద ఘటన చోటుచేసుకుంది. కార్లు తరలిస్తున్న కంటైనర్‌లో ఒ?క్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఎనిమిది నెక్సాన్ కార్లు దగ్ధమైనట్టు సమాచారం. వివరాల ప్రకారం.. జహీరాబాద్ బైపాస్ వద్ద కార్లను తరలిస్తున్న కంటైనర్ లారీలో మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో నాలుగు నెక్సాన్ కార్లు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు.

# మంచి కార్యక్రమాలకి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది

## ఇందూరు యువత మనశ్శాంతి కోవెల ఆశ్రమ నిర్మాణానికి త్వరలో సహకారం అందిస్తాం - మానవ సేవే మాధవ సేవ అని నిరుపిస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అందరికి ఆదర్శం-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

నిజామాబాద్ జిల్లా (తెలంగాణపత్రిక ) నవంబర్ 10:మంచి కార్యక్రమాలకి తమ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఇందూరి యువత మనశ్శాంతి కోవెల ఆశ్రమం నిర్మాణానికి త్వరలో సహకారం అందిస్తామని, మానవసేవే మాధవసేవ అని నిరూపిస్తున్న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అన్నారు. ఈ మేరకు శనివారం రాత్రి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ ప్రభుత్వం తోడుగా నిలుస్తుందని 13 ఏండ్లుగా నిర్విరామంగా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిరంతర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇందూరు యువత మనశ్శాంతి కోవెల ఆశ్రమ నిర్మాణానికి కృషి చేస్తామని అందుకు సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరాల రత్నాకర్ మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇందూరు యువత అందరికి స్పూర్తిదాయకమని అన్నారు. అలాగే నూడా ఛైర్మన్




కేశవేణు మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వామ్యం కావలని అన్నారు ఐ డి సి ఎంఎస్చైర్మన్ తారాచంద్ నాయక్ మాట్లాడుతూ.. మానవత్వంతో ఇందూరు యువత చేసే కార్యక్రమాలు గొప్పవని కొనియాడారు. అనంతరం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు మద్దుకూరి సాయిబాబు తమ సంస్థ నిర్వహించే కార్యక్రమాలను సభకు వివరించారు. సంస్థ ప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలు మారిన ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలి

## - పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10:గత ప్రభుత్వం జారీ చేసిన 317 జీవోతో అనేక మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని, వెంటనే బాధితులను వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆదివారం317 జీవో 317 డిస్లోకేటేడ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ అసోసియేషన్ (డేటా) రాష్ట్ర నాయకులు పడకంటి–అజయ్. కుమార్, దత్త్రాద్రి, నిజామాబాద్ జిల్లా నాయకులు దినేష్, సురేష్, మారుతి, అనంతజీవి, ప్రవీణ్, వినాయక్, నర్సయ్య, శివ ప్రసాద్, రాజేష్, రమేష్, మహేశ్వరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయులు వారు పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి అర్ టి యు అద్యక్షులు మోహన్ రెడ్డి, టి ఎస్ యు టి ఎఫ్ అద్యక్షులు సత్యనంద్, ఉపాధ్యాయ నాయకులు కృష్ణవేణి, శ్రీకాంత్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెనిగల్ల సురేష్ పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పి అర్ టి యు అద్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ..నిజామాబాద్ లో 317 జివోలో భాగంగా జిల్లాలు మారిన ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ న్యాయం కోసం ధర్మ పోరాటంలో దీక్షలో పాలోని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ వారి జిల్లాలకు కేటాయించాలని అన్నారు. గత ప్రభుత్వం హయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల వల్లనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతి సాగుతుందని, ఉపాధ్యాయులు మాత్రం ఇతర జిల్లాలకు పంపడం వలన కుటుంబానికి దూరమై, చిన్న చిన్న పిల్లలను వదిలేసి ఎంతో మానసిక వేదన అనుభవిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్ర నాయకులు పడకంటి–అజయ్ కుమార్, నిజామాబాద్ జిల్లా నాయకులు దినేష్ మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయుల వల్లనే విద్యార్థులు భవిష్యత్తు బాగవుతుందని ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ప్రధాన డిమాండ్లుగా 317 జివోపై ఏర్పాటుచేసిన సబ్ కమిటీ ఇచ్చిన రిపోర్టను బహిర్గతం చేయాలని అన్నారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేని, జిల్లాలు మారిన ఉపాధ్యాయులను వెంటనే సొంత జిల్లాలకు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే 317 జివోను సవరించి భాధితులందరికీ సత్వర న్యాయం చేయాలన్నారు. 317 జివో సమస్య గూర్చి, వాటి పరిష్కార మార్గాల గూర్చి ఉపాధ్యాయ సంఘ నాయకులు చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, మారుతి, అనంతజీవి, ప్రవీణ్, వినాయక్, నర్సయ్య, శివ ప్రసాద్, రాజేష్, రమేష్, మహేశ్వరి మరియు వివిధ జిల్లాల నుంచి 317 జివో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ధాన్యం తూకంలో తేడా రావద్దు

## - అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం- కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, నవంబర్–10 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మడిపల్లి కాలనీ, అంకంపల్లి, మడిపల్లి, ఆషన్నపల్లి, గంగారం, పెద్దంపేట, లక్ష్మీపూర్, పందిళ్ళ, ఆరేపల్లి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ముందుగా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యేకు నాయకులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ,రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మ వద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గజవేని సదయ్య,ఎండీ మున్వర్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, రావి సదానందం ,మాజీ సర్పంచులు శంకర్ గౌడ్, దేవేందర్ రావు, బంగారు రమేష్, కొత్తూరు మొందాయ, గాజుల మోహన్ రవి, గోవర్దన్ , మెడి అశోక్, వేమ రెడ్డి,మాదాసి సతీష్, మంద వెంకన్న, ఆకుల చిరంజీవి, రహీమ్, బద్రి, భాస్కర్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


# ముషాయారా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10 నిజామాబాద్ పట్టణంలోని ఎన్నారై కాలనీలో జరిగిన ముషాయారా.లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్షీణిస్తున్న 'ముషాయిరా' సంస్కృతి ముషాయిరా అంటే కవి సమ్మేళనం. ఈ రోజుల్లో ఉత్పత్తి చేయబడిన కవిత్వం మునపటి కంటే సరళంగా ఉంది. కానీ అది ఇప్పుడు ముషాయిరా లకు రచించిన కవిత్వ పుస్తకాలకు ప్రోత్సాహం లేదు. ఈ రోజుల్లో ముషాయిరా కార్యక్రమం నడుస్తుంటే హాళ్లు నిండడం లేదు. కవులు కూడా వారి సరళమైన రచనల కోసం గుర్తుంచుకోబడతారు. కవి ఇక్బాల్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చివరి దశలో అతను ప్రజాదరణ పొందాడు మరియు వివాదాస్పదుడు. అతను సాధారణంగా చాలా మంచి కవిగా పరిగణించబడ్డాడు మరియు కొన్ని సాహిత్య వర్గాలలో అత్యుత్తమమైన వ్యక్తిగా ప్రశంసించబడ్డాడు. అతను ఈ రోజు తన కఠినమైన ఉర్దూ పద్యాలకు కాదు, సరళమైనహాసారే జహాన్ సే అచ్చా, హిందుస్థాన్ హమారాహాకోసం ప్రసిద్ధి చెందాడు. ఉర్దూ మరియు హిందీ కఠినమైనవి అని కాదు ం భాషను నేర్చుకునే ఓపిక తగ్గిపోయింది. ఇంగ్లీషు విషయంలో కూడా ఇదే. జరుగుతుంది. ముషాయిరా లో కూర్చుంటే సమయం కూడా ఏర్పడదు మనసుకి ఎంతో ప్రశాంతత దొరుకుతుంది ఉల్లాసంగా ఉంటుంది. రాజకీయ నాయకులకు వారి ముందే వారిని నవ్వుతూ



కవిత్వంలో విమర్శించే ఆయుధమే ముషాయిరా. ముషాయిరా ద్వారా బడుగు బలహీన వర్గాల సమస్యలు వారి జీవన విధానం కళ్ళ కు కట్టినట్టుగా కవులు వినిపిస్తారు ఈవి ప్రజలను సంఘటితం చేస్తాయి దీంతో ప్రభుత్వాలు కూడా కూలుతాయి ఉద్యమాలకు ఊపిరి ఊదుతాయి. ముషాయరాలు కొనసాగాలి దీనిపై అందరికీ మక్కువ పెరగాలి ఓపికతో వినే చదివే అలవాటు చేసుకోవాలి కవులను సన్మానించాలి ప్రోత్సహించాలి అన్నారు. దేనికైనా చదువు ముఖ్యం అందుకే మైనార్టీ వర్గాలు చదువులో రాణించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నేను ఎంతో కష్టపడి రాష్ట్రంలో 4% తీసుకురావడానికి కృషి చేశాను దాన్ని సద్వినియోగం చేసుకొని ఈరోజు లక్షల్లో ఇంజనీర్లు,వేళల్లో డాక్టర్లు తయారవుతు న్నారు. ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు.

# సెలవు రోజు అక్రమ మట్టి త్రవ్వకాలు వాహనాలను సీజ్ చేసిన తహసీల్దార్



ఎల్లారెడ్డిపేట(తెలంగాణ పత్రిక,నవంబర్ 10)రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం ఆదివారం సెలవు రోజు కావడంతో గుట్టు చప్పుడు కాకుండా వెంకటాపూర్ గ్రామ శివారులోని ఒమోజన ఆశ్రమం సమీపంలోని ప్రభుత్వ భూమిలో అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని త్రవ్వి తరలిస్తున్న వాహనాలను ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ బోయిని రామచంద్రం సీజ్ చేశారు. సెలవు రోజుల్లో అధికారులు విధుల్లో వుండరని భావించిన మట్టి మాఫియా






అక్రమార్కులు ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మట్టిని త్రవ్వి భారీ వాహనాలు టిప్పర్ లతో తరలిస్తూ సొమ్ము చేసుకున్నట్లు తెలుసుకున్న తహసీల్దార్ హుటాహుటిన మట్టి త్రవ్వకాలు జరుపుతున్న ప్రాంతానికి వెళ్లి మట్టి త్రవ్వకాలకు ఉపయోగించిన జేసిబి వాహనంతో పాటు మట్టిని తరలిస్తున్న పలు టిప్పర్ లను సీజ్ చేసి తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తహసిల్దార్ రామచంద్రం తెలిపారు

# నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కలిసిన బీజేపీ ఫ్లోర్ లీడర్


నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10:నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్ ను భారతీయ జనతాపార్టీ ఫ్లో ర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి పార్టీ కార్పొరేటర్లతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ కు వారు శుభాకాంక్షలు తెలిపారు. తమ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కమిషనర్ కు వివరించారు. ప్రతి డివిజన్ కు రూ. 25 లక్షల చొప్పున నిధులు కేటాయించాలని, తాత్కాలికంగా 25 చొప్పున వీధి దీపాలు అందజేయాలని, కౌన్సిల్ సమావేశాన్ని త్వరగా నిర్వహించాలని కోరారు. స్రవంతి రెడ్డి వెంట డిప్యూటీ ఫ్లోర్



లీడర్ న్యాలం రాజు, కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవళిక, భాజపా నాయకులు ఇప్పకాయల కిషోర్, పంచ రెడ్డి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# మాజీ సర్పంచ్ నాగార్జున మానస వివాహ వేడుకల్లో పాల్గొన్న అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

తెలంగాణ పత్రిక నవంబర్ 10 రాయికోడ్ మండల పరిధిలోని ఔరంగ నగర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ దండు నాగార్జున మానస వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదివారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ఉపాధ్యక్షులు మల్లేష్ కురుమ ప్రధాన కార్యదర్శి శంకర్, మండల పార్టీ యూత్ ప్రెసిడెంట్ అంజి వరం మాజీ వైస్ చైర్మన్ తుకారాం వీరభద్రేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ పటేల్ వివిధ గ్రామాల తాజా మాజీ సర్పం చులు ప్రవీణ్ కుమార్ హనుమంతు, ప్రవీణ్ కృష్ణారెడ్డి , కృష్ణ , శంకర్ మొగ్లప్ప , అడిగప్ప . ఔరంగ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ శంక రయ్య ఎంపిటిసిలు విష్ణువర్ధన్ రెడ్డి శివకుమార్ పటేల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు యాదగిరి,



రవి,మల్లు పటేల్, కాశీ బసవరాజ్ పటేల్ శంకరయ్య సౌకారి , సంగమేష్. శ్రీహరి నరేష్ వివిధ గ్రామాల యువకులు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

## -ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్.

సుల్తానాబాద్,నవంబర్–10 (తెలంగాణ పత్రిక) : ఈ నెల 5న కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎస్ జి ఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో జరిగిన 17 సంవత్సరాల బాలబాలికల రగ్బీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు శివ ప్రసాద్, శ్రీకర్, బ్లెస్సి, అన్విత లు ఈ నెల 10,11,12 వ తేదీలలో మేడ్చల్ లో జరిగే రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించి రాష్ట్రస్థాయి నుండి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని అన్నారు.




ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్ పాల్గొన్నారు.


# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డి.ఆర్.డి.ఓ రఘువరన్

వేడిపల్లి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక) వేడిపల్లి మండలంలోని సేర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడిపల్లి, వల్లంపల్లి, దమ్మన్నపేట గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డి.ఆర్.డి.ఓ రఘువరన్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్యాడ్ క్లీనర్ ద్వారా శుద్ధి చేసిన నాణ్యమైన దాన్యాన్ని మాత్రమే తూకం వేసి మిల్లుకు పంపించాలని, రికార్డులను పూర్తిస్థాయిలో సక్రమంగా రాయాలని, రైతుల వివరాలను ఆన్లైన్లో వెను వెంటనే అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేడిపల్లి మండల ఏ.పీ.ఎం అశోక్ కుమార్, సీ.సీ లు, వి.వో.ఏ లు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి






గ్రామ పంచాయతీ నిధుల ద్వారా,గొల్లవాడకు 5 లక్షల సీసీ డ్రైనేజి. స్కూల్ రోడ్డుకూ 2 లక్షల డ్రైనేజి, మన ఊరు మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో వాష్ రూమ్స్,ఆఫీస్ రూమ్ నిర్మించడం జరిగిందని,దాదాపు 5 లక్షలు, సి.డి.పి ద్వారా స్కూల్ కు పోయే దారిలో 4 లక్షల సీసీ రోడ్ నిర్మాణం చేశాను, గ్రామ పంచాయతీ నిర్మాణానికి 1,65,000 రూపాయలు పెట్టి అడుగు జాగా కొనుగోలు చేసి, 10 లక్షలు ఖర్చు చేసి భవనం గోడల వరకు నిర్మాణం చేశాను అని,ఆన్లైన్ లో అధికారులు వర్క్ క్లోజ్ పెట్టారు. ఇలా అన్ని పనులుకలిపి దాదాపు 30 లక్షల మేర బిల్లులు పెండింగ్ లో ఉన్నయి, కాబట్టి ఈ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, లక్ష్మీదేవి పల్లె మాజీ సర్పంచ్ పంపార్తి రంజిత్ తన ఆవేదన తెలిపారు.

# తెలంగాణ పత్రిక

|| సంపాదకీయం ||

## లౌకిక విధానమే దేశానికి శిరోధార్యం

భారతదేశంలో భిన్నమతాల ఉనికి, లౌకిక రాజ్యాంగ సూత్రాల గురించి మతతత్వ రాజకీయ పార్టీలు పదే పదే అనేక విధాల చర్చలు వివాదాలు లేవనెత్తుతున్న నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం గత నెలరోజుల్లోనూ మూడుసార్లు దీనిపై సానుకూల స్పష్టతనివ్వడం స్వాగతిం చదగింది. గతంలో రాజ్యాంగ పీఠిక, తర్వాత యుపి మదరసాల చట్టం, తాజాగా ఆలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ %ొ% మూడు కేసుల్లోనూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఇదే సంకేతాలు ఇచ్చారు. ఈ కేసుల తుది తీర్పులు రాలేదనుకున్నా రాజ్యాంగ నిర్దేశాలను మాత్రం వారు తేల్చిచెప్పారు. దక్షిణాదిన.. అందులోనూ తెలుగు రాష్ట్రాలలోనూ ఇటీవల కేవలం బిజెపి మాత్రమే గాక దానితో జట్టుకట్టిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వంటివారు కూడా లౌకిక సూత్రాల అన్వయం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. వీటన్నిటి కారణంగా ఆరోగ్యకరంగా ఆలోచించేవారిలోనూ అనవసరమైన అనుమానాలు అవాంఛనీయమైన సందేహాలు లేవనెత్తే ప్రయత్నం జరుగుతున్నది. ఇలాటి ఆలోచనాధోరణి వున్నవారే వివిధ కారణాలతో పేర్లతో లౌకిక ప్రజాస్వామ్యాన్ని ప్రశ్నించేందుకు పరిపరివిధాల ప్రయత్నం చేయడం నిత్యకృత్యంగా మారింది. సరిగ్గా ఈ కారణంగానే ఉద్యోగ విరమణ చేసిన సిజెఐ చంద్రచూడ్, రాబోయే సిజెఐ సంజీవ్ ఖన్నాలతో సహా లౌకిక విలువల విషయంలో సానుకూల వ్యాఖ్యలు, తీర్పులివ్వడం ఆసక్తికరమవుతున్నది. సరళీకరణతో సహా వివిధ విషయాల్లో వివాదాస్పదంగా, విమర్శాపాత్రంగా తీర్పులిచ్చిన న్యాయమూర్తులు దేశ భవిష్యత్తు రీత్యా కీలకమైన లౌకిక సూత్రాల వరకైనా గట్టిగా సమర్థించుతూ మాట్లాడటం మంచిదే. అదే సమయంలో పాలక వర్గాలు మతాల మధ్య సంబంధాలను తమ రాజకీయస్వార్థంకోసం ఉపయోగించుకునే తీరును కూడా ఈ కేసులు విదితం చేస్తాయి. రాజ్యాంగం 30వ అధికరణం మైనార్టీ మతాల భాషల వారికి స్వంత విద్యా వికాసాల కోసం సంస్థలు స్థాపించుకునే అవకాశం ఇస్తున్నది. అయితే అక్కడ మత సామరస్యం కోసం విద్యాభివృద్ధి కోసం పాఠ్యాంశాలు వుండాలని , మతపరమైన విద్యకు అవి పీఠాలు కారాదని పేర్కొంటున్నది. ఉదాహరణకు యుపి మదరసాలు ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌ను బోధించాలని వుంది. ముస్లిం మైనారిటీల విద్యావికాసం కోసం ఏర్పాటైన మదరసాల మీద మొదటి నుంచి సంఘ పరివార్ దాడి చేస్తూనే వుంది. మరో వంక ముస్లిం మతఛాందసాల బోధనకు కూడా ప్రయత్నించే శక్తులు వాటి కోణంలో అవి పనిచేస్తుంటాయి, 2004 యుపి మదరసాల చట్టం ఈ సంస్థలను నియంత్రించేందుకు కొన్ని నిబంధనలు జారీ చేసింది. వాటిని అలహాబాద్ హైకోర్టు కొట్టి వేసింది. ఈ చట్టం భారత రాజ్యాంగ మౌలిక స్వభావమైన లౌకికతత్వ వ్యతిరేకం గనక చెల్లదని పేర్కొంది. అయితే సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ధర్మాసనం ఉద్యోగ విరమణకు ముందురోజు దీనిపై తీర్పునిస్తూ ఒక చట్టం కేవలం రాజ్యాంగ మౌలిక స్వభావానికి విరుద్ధమనే కారణంతో కొట్టివేయడం కుదరదని, అందులోని నిబంధనలు రాజ్యాంగంతో ఎలా విభేదిస్తున్నాయో చెప్పాలని అభిప్రాయపడ్డారు. ఆ కారణంతో హైకోర్టు.. మదరసా బిల్లును కొట్టివేయడం కుదరదన్నారు. అయితే అదే సమయంలో వాటిలో విద్య నాణ్యత గురించి తగు నిర్ణయాలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటుందని ఈ రెంటినీ వేరుగా చూడాలని స్పష్టం చేశారు. పాఠ్యాంశాలు బోధన తీరు వంటి విషయాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకోవచ్చునని చెప్పారు. ముందుగా అక్టోబరు 24న కాబోయే సిజెఐ సంజీవ్‌ఖన్నా నాయకత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం పీఠిక నుంచి లౌకికతత్వాన్ని తొలగించాలనే కోర్కెను తప్పు పట్టింది. బిజెపి మాజీ ఎంపి సుబ్రహ్మణ్య స్వామి, అశ్విన్ ఉపాధ్యాయ తదితరులు వేసిన పిటిషన్‌ను విచారించే సందర్భంలో తీవ్ర వ్యాఖ్యలే చేసింది. లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగం మౌలిక స్వభావాల్లో ఒకటి. రాజ్యాంగం ఎప్పుడూ ఈ స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నదని ఈ కోర్టు అనేక తీర్పులలో చెప్పింది. సమానత్వహక్కు, రాజ్యాంగం మూడవ భాగంలో పేర్కొన్న సౌహార్దత అనే పదం, హక్కులు చూస్తే లౌకికతత్వం రాజ్యాంగ మౌలిక లక్షణమని స్పష్టంగా తెలుస్తుంది అని జస్టిస్ సంజీవ్‌ఖన్నా వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరిషత్తు చర్చలలో ఈ పదం లేదనీ, 1976లో లౌకిక తత్వం, సోషలిజం అనే పదాలను 42వ సవరణ ద్వారా చేర్చారని పిటిషనర్లు వాదించారు. అయితే రాజ్యాంగ చర్చల సమయానికి మనకు ఫ్రెంచి రాజ్యాంగ నమూనా మాత్రమే వుందని, తర్వాత కాలంలో మన స్వంత నమూనా రూపొందించుకోగలిగామని జస్టిస్ ఖన్నా వివరించారు. ఇతర హక్కులు కూడా జోడించి మనం దాన్ని సమతుల్యం చేశామన్నారు. మీరు భారత దేశం లౌకిక దేశంగా వుండాలనుకోవడం లేదా?అని ప్రశ్నించారు. దేశం లౌకిక దేశంగానే వుండాలని అయితే ఈ పదాన్ని చేర్చడాన్ని మాత్రమే తాము సవాల్ చేస్తున్నామని పిటిషనర్లలో ఒకరైన బలరాం సింగ్ తరపున హాజరైన విష్ణుశంకర్‌జైన్ వాదించారు. అయితే సామ్యవాదం, లౌకికతత్వం అనే పదాలకు మనం ఇచ్చుకున్న అర్థం వేరని న్యాయమూర్తులు జవాబిచ్చారు. సమాన అవకాశాలు, దేశంలో సంపదను సమానంగా పంపిణీ చేయడం అన్న అర్థంలో కూడా తీసుకోవచ్చని జస్టిస్ ఖన్నా అన్నారు. ఆ రెండు పదాలు మన రాజ్యాంగ మౌలిక స్వభావంలో భాగమని కోర్టులు పదే పదే ప్రకటించాయని గుర్తు చేశారు. 1949 నవంబరు26న ఆమోదించిన పీఠిక ప్రకారం భారత ప్రజలు సోషలిస్టు లౌకిక రిపబ్లిక్‌గా అంగీకరించారని చెప్పడం తప్పవుతుందని స్వామి వాదించారు. వాటిని 1976లో కలిపారు గనకనే ప్రత్యేకంగా బ్రాకెట్లలో వుంచారని సమైక్యత, సమగ్రత అనే పదాలు కూడా సవరణతోనే చేర్చారని జస్టిస్ ఖన్నా చెప్పారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తి కాలేదు గానీ ముందే స్పష్టంగా చెప్పడం ద్వారా న్యాయమూర్తులు తమ ఆలోచనను వ్యక్తం చేశారనుకోవచ్చు. ఇక సిజెఐ చంద్రచూడ్ ఉద్యోగ విరమణ చివరి ఘట్టంలో ఆలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం(ఎఎంయు) తీర్పు వెలువడింది. ఈ విశ్వవిద్యాలయం మైనార్టీ సంస్థనా కాదా అన్నదే ఇక్కడ వివాదం. బ్రిటిష్ పాలకుల హయాంలో చట్టం ద్వారా ఏర్పడింది గనక ఎఎంయు మైనార్టీ సంస్థ కాదనేది పిటిషనర్ల వాదన. ఈ కేసు దీర్ఘకాలంగా వాయిదా పడుతున్నది, చాలా చరిత్ర కూడా వుంది. స్వాతంత్ర పోరాట కాలంలో 1877లో సయ్యద్ అహ్మద్ ఖాన్ మహమ్మదన్ ఆంగ్లో ఓరియంటల్ కాలేజీ పేరిట దీనిని ఏర్పాటు చేశారు. 1920లో దాన్ని కేంద్ర చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. స్వాతంత్రానంతర కాలంలో ప్రతిష్టాత్మక విద్యాలయంగా ఆలీఘఢ్ విశ్వవిద్యాలయం విస్తరించింది. అయితే ఒక కేంద్ర విశ్వవిద్యాలయాన్ని మైనార్టీ సంస్థగా పరిగణించడం చెల్లదని 1967లో సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం ఎస్ అజీజ్ వర్సెస్ కేంద్రం కేసులో తీర్పునిచ్చింది. ఎమర్జన్సీ ఓటమి తర్వాత తిరిగివచ్చిన ఇందిరాగాంధీ 1981లో దాన్ని మైనార్టీ విద్యాసంస్థగా ప్రకటిస్తూ సవరణ చేసింది.

# విద్యార్థుల వెట్టి చాకిరి

## - దుమాల ఏకలవ్య గురుకుల పాఠశాలలో వెట్టి చాకిరి- చాయ్, కాఫీలు అందిస్తున్న విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట తెలంగాణ పత్రిక నవంబర్ 10 మండలంలోని దుమాల గ్రామంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేత ఉపాధ్యాయులు వెట్టి చాకిరి చేపిస్తున్నారు. గురుకుల పాఠశాలలో గురువారం నుండి శనివారం వరకు జరిగిన రాష్ట్రస్థాయి క్రీడాలలో 23 జిల్లాల నుండి విద్యార్థులు ఒక్కో గురుకుల పాఠశాల నుండి 50 మంది క్రీడాల కోసం వచ్చారు. క్రీడల కోసం కేంద్ర ప్రభుత్వం లక్షల రూపాయలు క్రీడాలు జరిపించేందుకు కేటాయించినప్పటికీ విద్యార్థులతో వచ్చిన ఉపాధ్యాయులకు సిబ్బందికి విద్యార్థుల చేత టీ కాఫీలు అందిస్తూ జర్నలిస్టుల కెమెరాకు చిక్కారు. క్రీడాలు గురుకుల హాస్టల్ లో జరుగుతున్న నేపథ్యంలో గ్రౌండ్ లో ఉన్న చెత్తాచెదారాన్ని కూడా పిల్లల చేతనే పనులు చేయించారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు గురుకుల పాఠశాలకు వెళ్తే తమ విద్యార్థుల చేత



వెట్టి చాకిరి చేపిస్తున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. విద్యార్థుల చేత చాలు కాపీలు అందించాలని పనులు చేపిస్తున్న గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, మరియు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు,

# పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

## -ప్రగతి హై స్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్






రాయికల్ నవంబర్ 10(తెలంగాణ ప్రతిక): రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు పోషకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ పిల్లల పెంపకంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని, బాలల వ్యక్తిత్వ వికాసం,బుద్ధి, మానసిక శక్తుల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు కీలకమైన పాత్ర పోషించాలని ఆయన చెప్పారు. మంచి నైతిక విలువలు,ఆత్మవిశ్వాసం, సమాజంలో ఉన్నత స్థానంలో నిలిచే గుణాలు పిల్లలకు బోధించడంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకం అని ఆయన అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపడం,వారికి సహాయం చేయడం,వారి అభిరుచులకు ప్రోత్సాహం ఇవ్వడం ద్వారా పిల్లలు సక్రమంగా ఎదిగే అవకాశాలు ఉంటాయనీ,పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని, ప్రతిరోజు బడికి వచ్చేలా చూడాలని, ఏ రోజు పని ఆరోజు ఇంట్లో పూర్తి చేస్తున్నారా గమనించాలని, పిల్లల కటింగ్ విషయంలో, యూనిఫాం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పిల్లలకి ఎట్టి పరిస్థితుల్లో బైక్ ఇవ్వకూడదని, పిల్లలు ఎవరితో స్నేహం చేస్తున్నారో గమనించాలని, టీవీకి బానిస కాకుండా చూడాలని, తల్లిదండ్రులకు సూచించారు. అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, పోషకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరంలో ప్రారంభమైన పథ సంచలన్

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10 ఆర్ ఎస్ ఎస్ స్వర్ణోత్సవ వేళ ఇందూర్ లో పథ సంచలన్ నిజామాబాద్ నగరంలోని మూడు ప్రాంతాల నుంచి ప్రభుత్వ ఐటిసీ( ఐటిఐ వరకు ) పథ సంచలన్ ఇందూర్ లో ఆర్ఎస్ఎస్ అధ్వర్యంలో జరిగింది. ఖాకీ ప్యాంటు,తెల్ల చొక్క, దండ ధరించిన స్వయం సేవకులు ఈ పథసంచలన్ దాదాపు రెండు వెల పై చిలుకు పాల్గొన్నారు. నగరంలోని ఖిల్లా,శంకర్ భవన్ స్కూల్,రాజీవ్ గాంధి అడిటోరియం నుంచి శివాజీ నగర్ లో గల ప్రభుత్వ ఐటిసి వరకు జరిగే పథ సంచలన్ కార్యాక్రమం అదివారం మధ్యహ్నం జరిగింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ప్రారంబించి శత వసంతాల సంధర్భంగా పథసంచలన్ ప్రాంతం మొత్తం కాషయవర్ణంతో పులకించిపోయింది. పథ సంచలన్ సంధర్భంగా స్వయం సేవకులకు ప్రజలను నిరాజనం పలికారు. వారి ర్యాలి జరిగిన ప్రాంతంలో పుల



వర్షం కురిపించారు. భారత్ మాతకు జై నినాధాలతో ప్రాంతం మారుమ్రోగిపోయింది. సాయంత్రం ఐటిసీ వద్ద సహ ప్రాంత ప్రచార ప్రభు కుమార్ స్వయం సేవలకులకు దిశ నిర్దేశం చేయనున్నారు.

# బీడీ కార్మిక సమస్యలపై నిరంతర పోరాడుతున్నాం

## - ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్ రాజు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక): బీడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరూ ఏఐటీయూసీ నిరంతరం పోరాడుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాలరాజ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన బీడీ కార్మిక సంఘం జిల్లా రెండో మహాసభలు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరంగారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో బీడీ కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహించి కార్మికులకు హక్కులు సాధించిన ఘనత ఏఐటీయూసీకే దక్కిందన్నారు. వెట్టి చాకిరికి గురవుతున్న బీడీ కార్మికులకు కనీస వేతనం జీవో అమలు చేయాలని.. బీడీ కార్మికుల ఖాతాలో కూలి డబ్బులు వేసే విధానం నిలిపివేసి పాత పద్ధతి ప్రకారం కార్మికులకు నేరుగా నగదు పంపిణీ అమలుపరచాలని అన్నారు. అర్హులైన బీడీ కార్మికులందరికీ ఇండ్లు, ఇంటి స్థలం కోసం పదిలక్షల ఆర్థిక సాయం అందించాలని, బీడీ పరిశ్రమపై పలుమార్లు పెంచుతున్న జీఎస్టీ పనులను వెంటనే తగ్గించాలన్నారు. నెలలో 26 రోజుల పనిని కల్పించి బీడీలకు సరిపడా తునికాకు, తంబాకు, దారం తదితర ముడి సరుకులు కంపెనీలే సరఫరా చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీ కార్మిక సంక్షేమ ఆసుపత్రికి తగిన నిధులు కేటాయించి సంక్షేమ పథకాలైన బీడీ స్కాలర్షిప్ ఇండ్ల నిర్మాణంకు ఆర్థిక సాయం ఇతర పథకాలను యధావిధిగా కొనసాగించాలన్నారు. ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం బీడీ పరిశ్రమలోని అన్ని రకాల కార్మికులకు ప్యాకర్స్, సేకర్స్, బట్టి వాళ్లకు కమిషన్ ఏజెంట్లకు రూ.4016 ఎలాంటి నిబంధన లేకుండా జీవన




భత్యం ఇవ్వాలని, ఈఎస్ఐ సిద్దిపేట ఆసుపత్రిని కనీస వసతులు కల్పించి, గతంలో బీడీ పరిశ్రమను నిర్వీర్యం చేసే కార్మికుల పొట్టగొట్టే చట్టాన్ని పోరాటాల ద్వారా నిలిపివేయడం జరిగిందన్నారు. ఈపీఎఫ్ఓ సంస్థలో పిఎఫ్ కు రాజీనామా అనంతరం బీడీ కార్మికులకు కనీస పెన్షన్ రూ. 6వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న పీఎఫ్ ఆఫీసును ఎట్టి పరిస్థితుల్లో తరలించరాదని కోరారు. తరలించిన యెడల కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ బీడీఃఅ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గోవర్ధన్, సుతారి రాములు, రాష్ట్ర నాయకులు ఎండి.ముక్రం, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు అందె అశోక్, జిల్లా నాయకులు దీకొండ శ్రీనివాస్, బెక్కంటి సంపత్, ఈరి భూమయ్య వలబోజు నరసింహ చారి, హరికృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాబగ్యం పక్షవాతం వచ్చిన వారికీ ఆర్థిక సహాయం

## మరియు ఆరోగ్యం మెరుగుపడే వరకు విడుతల వారీగా ఆర్థిక సహాయం చేస్తాం:కావాలి గోవింద్ న్యాయవాది, గ్రామ నాయకులు

తెలంగాణ పత్రిక నవంబర్ ఆదివారం 10 వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం వైశాఖపూర్ గ్రామం సందపాగబిసన్న తండ్రి కొండయ్య ఇటీవల పక్షవాతానికి గురై ఒక కాలు చెయ్యి తోపాటు నోటి మాట కూడా రాకుండా పక్షవాతనికి గురు అయ్యాడు ఇతని కావలి గోవిందు న్యాయవాది మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కలిసి పరామర్శించి, ఆస్పత్రి ఖర్చులకు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కావలి గోవిందు నాయుడు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా వీరి ఆరోగ్య పరిస్థితి మెరుగు అయ్యేవరకు విడుతల వారీగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది వీరితోపాటు 8 నెలల క్రితం డీలర్ బిసన్న తండ్రి బాలయ్య. 64 వయస్సు పక్షవాతంతో



పాటు నోటి మాట కూడా రావటం లేదు, కలిసి పరామర్శించడం జరిగింది. భవిష్యత్తులో వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేస్తానని కావలి గోవిందు నాయుడు అన్నారు.

# షాద్‌నగర్‌లో మాజీ మిలటరీ శ్రీనివాస్ రెడ్డి గృహప్రవేశం



షాద్ నగర్ /తెలంగాణ పత్రిక :ఫరూఖ్ నగర్ మండలం ఏలికట్ట గ్రామా నికి చెందిన మాజీ మిలటరీ శ్రీనివాస్ రెడ్డి షాద్‌నగర్‌లో కొత్తగా నిర్మించిన ఇంటి గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో వివిధ పార్టీ నేతలు, గ్రామ పెద్దలు పాల్గొని శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యెంకనోళ్ళ వెంకటేష్, ఎలికట్ట అంబా భవాని మాత దేవాలయం మాజీ అధ్యక్షులు గుల్లె కృష్ణయ్య, సోడపురం బీమయ్య, బద్దుల కిష్టయ్య, మదులాపూర్ జంగయ్య, మొగిలిగిద్ద వెంకట్ రెడ్డి తదితరులు హాజరై శ్రీనివాస్ రెడ్డీకి గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన నాగిళ్ల మైసమ్మ మృతి



షాద్ నగర్ /తెలంగాణ పత్రిక :తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన నాగిళ్ల మైసమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషాద సమాచారాన్ని తెలుసుకున్న షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్గాల లక్ష్మీనారాయణ గౌడ్ మానవత్వంతో స్పందించి, మైసమ్మ కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. అలాగే గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా వారి కుటుంబానికి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మైసమ్మ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య, నాగిళ్ల బాలయ్య, కం దిన లక్ష్మయ్య, వార్డు సభ్యులు అంతారం నరసింహ, యూత్ అధ్యక్షులు పురుషోత్తం గౌడ్, శ్రీరాములు, బాలస్వామి తదితరులు పాల్గొని మైసమ్మ కుటుంబానికి మద్దతు తెలిపారు.

# కష్టాల్లో ఉన్న స్నేహితునికి అండగా నిలిచిన దోస్తులు



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. నవంబర్ 10.కిడ్నీల వ్యాధితో బాధపడుతున్న స్నేహితునికి 32,000 రూ. ఆర్థిక సాయం చేసిన 1997-98 10 వ తరగతి చందుర్తి బ్యాచ్ వివరాల్లోకి వెళ్తే చందుర్తి మండల కేంద్రానికి చెందిన తోట రమేష్ గత కొద్ది రోజులుగా కిడ్నీల వ్యాధితో బాధపడుతున్నాడు.. ఇంటి పెద్ద దిక్కు మంచం పట్టడంతో.. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదన్న విషయాన్ని సీనియర్ విలేకరి అజీమ్ ద్వారా తెలుసుకున్న.. రమేష్ తో చదువుకున్న అప్పటి విద్యార్థులు...తమ స్నేహితుని కోసం అండగా నిలిచేందుకు ముందుకు వచ్చి, ఆర్థిక సాయం చేసి ఆదుకొని స్నేహమంటే ఇదే అని రుజువు చేశారు.

# కుక్కలను ప్రత్యేక బృందాలతో పట్టుకోవాలి: కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10 నిజామాబాద్ నగరంలో వీధి కుక్కలను ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పట్టుకోవాలని కార్పొరేషన్ కమిషనర్ దిలీప్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన కుక్కలకు కు.ని. ఆపరేషన్లు చేసే యూనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. వీధికుక్కలతో నగరవాసులకు ఇబ్బందులు కగలకుండా చూడాలన్నారు. కమిషనర్ వెంట మేనేజర్ జనార్ధన్, సోల్మన్‌రాజు, ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు.

# చికెన్ సెంటర్లలో తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్

రాయికల్ నవంబర్ 10(తెలంగాణ ప్రతిక):
రాయికల్ పట్టణంలోని చికెన్ సెంటర్లలో మున్సిపల్ కమీషనర్ ఏ. జగదీశ్వర్ గౌడ్ , ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు .పరిశుభ్రత పాటించని, నిల్వ ఉంచిన చికెన్ అమ్ముతున్న పలు చికెన్ సెంటర్లకు జరిమానా విధించాఊ. మరియు అన్ని చికెన్ సెంటర్ల యజమానులకు పరిశుభ్రత పాటించాలని, ఎలాంటి నిల్వ ఉంచిన చికెన్ అమ్మరాదని, ప్రజారోగ్యం పట్ల బాధ్యత వహించాలని తెలుపుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలిపారు.

# విజయ్ స్కూల్ టాలెంట్ షో





నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10 పట్టుదల ఒక సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు విద్యార్థులకు సమయం విలువ తెలియాల్సిన అవసరం ఉంది చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ అంగరంగ వైభవంగా ప్రారంభమైన విజయ్ పాఠశాల టాలెంట్ షో నవతెలంగాణ కంఠేశ్వర్ పట్టుదల ఒక సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, విద్యార్థులకు సమయం విలువ తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ అన్నారు. ఈ మేరకు శనివారం అంగరంగ వైభవంగా విజయ్ పాఠశాల 44 వ టాలెంట్ షో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వాయిస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ, తెలుగు సినిమా ఇండస్ట్రీ పాటల రచయిత అండ్ సింగర్ మిట్టపల్లి సురేందర్, విజయ్ విద్యాసంస్థల కార్యదర్శి అమృతలత, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విజయ్ హై స్కూల్ 44 వ టాలెంట్ షో సందర్భంగా చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వాయిస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ మాట్లాడుతూ.. బడి అన్నా పిల్లలన్నా నాకెంతో ఇష్టం అని తెలియజేశారు. నిజామాబాద్ గడ్డపై అడుగు పెట్టగానే నా మనసులో నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే నానుడి గుర్తొచ్చి నా హృదయం ఆనందంతో నిండి పోయింది. విజయ విద్యాసంస్థల్లో ఒక పండగ వాతావరణం నాకు కనిపించింది. గత నలభై ఏండ్లుగా నడుపబడుతున్న విద్యావ్యవస్థ విజయ్ పాఠశాల అని అన్నారు. డాక్టర్ అమృతలత రచయితగా,రాజకీయ వేత్తగా వివిధ రంగాలలో ప్రవీణ్యురాలై విద్యార్థులను తీర్చి దిద్దుతున్న ఘనత ఆమెకే దక్కుతుందని చెబుతున్న నాకు గర్వంగా ఉంది. విద్యార్థులకు ఉపాధ్యాయు లు వారి అనుభవాలను గుర్తు చేయాల్సిన బాధ్యత కలిగి ఉండాలి. తద్వారా విద్యార్థుల జీవితాల్లో మార్పు వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత నలభై ఏళ్లుగా విజయవంతంగా నడు పుతూ,సమాజంలో మంచి గుర్తింపును పొందడంలో విజయ్ హై స్కూల్ మహిళా శక్తిని నిరూపించుకుంటుంది. ఆడపిల్లలని ఆదరించి వారికి ప్రోత్సహిస్తే వారి జీవితాల్లో వెలుగును నింపినవారౌతాము. అమృతలతా అమ్మ ఒక సామాజిక వెత్తగానే కాకుండా అన్ని రకాలుగా గొప్ప మనస్తత్వం కలిగిన వారని పేర్కొన్నారు. పట్టుదల ఒక సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని అమృతాలత జీవితంలో నిరూపితమైందని ఆనందం



వ్యక్తం చేశారు. అనంతరం మరో అతిథి తెలుగు సినిమా ఇండస్ట్రీ పాటల రచయిత అండ్ సింగర్ మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ గడ్డ నిజామాబాద్ జిల్లాలో విజయ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా బాగుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మంచి అనుభూతి లభిస్తుందన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులు ప్రతిదీ నేర్చుకోవాలని అలా నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు గొప్పగా ఆలోచించగలుగుతారన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్ణయించుకొని ముందుకు సాగాలన్నారు.

**అలరించిన చిన్నారుల నృత్యాలు**

వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను అందించారు. అనంతరం ముఖ్య అతిథులను విజయ్ పాఠశాల తరఫున మెమెంటో, శాలువాలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి అమృతలత, రమాదేవి, లలిత దేవి, విజయ భారతి, విజయ లక్ష్మి, మధు, కరస్పాండెంట్ ప్రభాదేవి అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపల్ విజేత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

పట్టుదల ఒక సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు

విద్యార్థులకు సమయం విలువ తెలియాల్సిన అవసరం ఉంది చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ అంగరంగ వైభవంగా ప్రారంభమైన విజయ్ పాఠశాల టాలెంట్ షో నిర్వహించారు.

పట్టుదల ఒక సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, విద్యార్థులకు సమయం విలువ తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్శిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ అన్నారు. ఈ మేరకు శనివారం అంగరంగ వైభవంగా విజయ్ పాఠశాల 44 వ టాలెంట్ షో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వాయిస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ,తెలుగు సినిమా ఇండస్ట్రీ పాటల రచయిత అండ్ సింగర్ మిట్టపల్లి సురేందర్, విజయ్ విద్యాసంస్థల కార్యదర్శి అమృతలత,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు. విజయ్ హై స్కూల్ 44 వ టాలెంట్ షో సందర్భంగా చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వాయిస్ ఛాన్సర్ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ మాట్లాడుతూ.. బడి అన్నా పిల్లలన్నా నాకెంతో ఇష్టం అని తెలియజేశారు. నిజామాబాద్ గడ్డపై అడుగు పెట్టగానే నా మనసులో నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే నానుడి గుర్తొచ్చి నా హృదయం ఆనందంతో నిండి పోయింది. విజయ విద్యాసంస్థల్లో ఒక పండగ వాతా వరణం నాకు కనిపించింది. గత నలభై ఏండ్లుగా నడుపబడుతున్న విద్యావ్యవస్థ విజయ్ పాఠశాల అని అన్నారు. డాక్టర్: అమృతలత రచయితగా,రాజకీయ వేత్తగా వివిధ రంగాలలో ప్రవీణ్యురాలై విద్యార్థులను తీర్చి దిద్దుతున్న ఘనత ఆమెకే దక్కుతుందని చెబుతున్న నాకు గర్వంగా ఉంది. విద్యార్థులకు ఉపాధ్యాయులు వారి అనుభవాలను గుర్తు చేయాల్సిన బాధ్యత కలిగి ఉండాలి. తద్వారా విద్యార్థుల జీవితాల్లో మార్పు వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత నలభై ఏళ్లుగా విజయవంతంగా నడుపుతూ,సమాజంలో మంచి గుర్తింపును పొందడంలో విజయ్ హై స్కూల్ మహిళా శక్తిని నిరూపించుకుంటుంది. ఆడపిల్లలని ఆదరించి వారికి ప్రోత్సహిస్తే వారి జీవితాల్లో వెలుగును నింపినవారౌతాము. అమృతలతా అమ్మ ఒక సామాజిక వెత్తగానే కాకుండా అన్ని రకాలుగా గొప్ప మనస్తత్వం కలిగిన వారని పేర్కొన్నారు. పట్టుదల ఒక సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని అమృతాలత జీవితంలో నిరూపితమైందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మరో అతిథి తెలుగు సినిమా ఇండస్ట్రీ పాటల రచయిత అండ్ సింగర్ మిట్టపల్లి సురేందర్ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ గడ్డ నిజామాబాద్ జిల్లాలో విజయ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా బాగుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మంచి అనుభూతి లభిస్తుందన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులు ప్రతిదీ నేర్చుకోవాలని అలా నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు గొప్పగా ఆలోచించ గలుగుతారన్నారు. పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్ణయించుకొని ముందుకు సాగాలన్నారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు.....

వార్షికోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి అన్ని రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రతిభా పురస్కారాలను అందించారు. అనంతరం ముఖ్య అతిథులను విజయ్ పాఠశాల తరఫున మెమెంటో, శాలువాలతో సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి అమృతలత, రమాదేవి, లలిత దేవి, విజయ భారతి, విజయ లక్ష్మి, మధు, కరస్పాండెంట్ ప్రభాదేవి అకాడమిక్ డైరెక్టర్ వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సుజాత, ప్రిన్సిపల్ విజేత, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి ఈసారి ఎవరిని కరుణించనుందో..!!??

## త్వరలోనే తేలిపోనున్న ఆశావాహుల భవితవ్యం

- ఎన్నికల సంకేతాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఇప్పటికే గ్రామంలో మొదలైన సందడి
- కీలకంగా మారనున్న ముదిరాజ్ సామాజిక వర్గ ఓటర్లు
- రిజర్వేషన్ మార్పులు జరిగేనా
- యువకుల్లో రాజకీయ చైతన్యం
- దళిత రిజర్వేషన్ దక్కుతుందా

కుకునూరుపల్లి, నవంబర్ 10,(తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం అవుతుండడంతో అన్ని గ్రామాలలో మొదలైనట్టే కుకునూరుపల్లి గ్రామంలో కూడా పంచాయతీ ఎన్నికల సమరం గురించి చర్చ మొదలైంది. గ్రామంలో టీ హోటల్ల వద్ద, రచ్చ బండ వద్ద ఎక్కడ నలుగురు నిలబడ్డ అక్కడ కొత్త సర్పంచ్ ఎవరన్నా చర్చ మొదలైంది. ఇటు రాజధాని నగరానికి, జిల్లా కేంద్రానికి అతి చేరువలో ఉండే రాజీవ్ రహదారిని అనుకొని ఉన్న గ్రామం, మండల కేంద్రం కుకు నూరుపల్లి. 1960-1970వ సంవత్సరంలో ఏర్పడ్డ ఈ గ్రామపం చాయతీలో రెడ్డి, ఆర్యవైశ్య, మున్నూరుకాపు, మైనారిటీ, బీసీ సామాజిక వర్గాలకు సంబంధించిన వ్యక్తులు గతంలో సర్పంచులుగా పదవీ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ గ్రామ పంచాయతీలో ఉన్న ము ద్దాపూర్, బొబ్బాయిపల్లి గ్రామాలను నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు లో భాగంగా వాటిని కూడా గ్రామపంచాయతీలుగా ప్రకటించడం జరిగింది.

**కింగ్ మేకర్లుగా ముదిరాజు ఓటర్లు**

ఈ గ్రామంలో యాదవ, గౌడ, రజక, నాయి, ముస్లిం మైనారిటీ, పద్మశాలి, ఆర్యవైశ్య, దళిత సామజిక వర్గ ఓటర్లు ఉన్నా ఈ పంచాయతీ పరిధిలో ముదిరాజ్ సామజిక వర్గ ఓట్లు అత్యధికంగా ఉన్నాయి. ఎప్పటి లాగే ఈసారి కూడా కొత్త సర్పంచ్ గెలుపు, ఓటమిలో ముదిరాజులు కీలకంగా మారనున్నారని చర్చ మొదలైంది. ఇప్పుడు ఉన్న బీసీ మహిళా రిజర్వేషన్ మార్పు చెందితే పోటీలో ఉండే ఆశవాహుళ సంఖ్య పెరిగే అవకాశం ఉండొచ్చని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

గతంలో జరిగిన ఎన్నికలలో వినూత్న తీర్పు ఇచ్చే కుకునూరుపల్లి గ్రామ ప్రజలు ఈసారి ఎలాంటి తీర్పును ఇస్తారో అంతటా ఆసక్తిరేపుతోంది.

**యువకుల్లో రాజకీయ చైతన్యం**

ఏ గ్రామ రాజకీయ ముఖచిత్రంలో అయినా యువకుల పాత్ర కీలకం. నాయకులు గెలుపు, ఓటములలో యువకుల పాత్ర కీలకం. గ్రామ అభివృద్ధికి యువకుల, యువజన సంఘాల సహకారం ఎంతో ముఖ్య గెలిచాక ఏం చేస్తారో చెప్పే నాయకులను కాకుండా, యువకులే ముందుగా గ్రామ అభివృద్ధికి వారి వారి మేనిఫెస్టో ను సిద్ధం చేసె అవకాశాలు లేకపోలేదు అన్న గుసగుసలు గ్రామంలో మొదలయ్యాయి.

**దళిత రిజర్వేషన్ దక్కుతుందా**

ఈ గ్రామంలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేని ఒకేఒక్క సామాజిక వర్గం దళిత సామాజికవర్గం. ఈ వర్గంలో సర్పంచ్ పదవి కాకుండా వేరే ఇతర పదవులు నిర్వహించిన వారు ఉన్నారు. దళిత వర్గంలో కూడా రాజకీయ, ఆర్థిక చైతన్యం ఉన్నప్పటికీ కూడా రిజర్వేషన్ దక్కకపోవడంతో వారు సర్పంచ్ పదవికి ఓటు వేసే ఓటర్లుగా ఉండిపోతున్నారు. ఈసారి అయినా రిజర్వేషన్ల మార్పులు జరిగితే ఈ సామాజిక వర్గం నుండే



ముగ్గురు లేదా నలుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదనే అభిప్రాయం వినిపిస్తుంది.

**మండల ఏర్పాటు తర్వాత జరగనున్న ఎన్నికలు**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మండలాల ఏర్పాటులో భాగంగా కుకునూరుపల్లి కూడా మండలంగా ఏర్పాటు అయింది. మండల ఏర్పాటు తర్వాత జరిగే ఎన్నికలు కాబట్టి వచ్చే కొత్త సర్పంచులకు ఎన్ని సవాళ్లు ఉంటాయోనని మేధావి వర్గాల్లో చర్చ మొదలైంది. నూతన సర్పంచులకు ముందు ఉండే సవాళ్లు బాగానే ఉండే అవకాశం ఉంది. నూతన గ్రామ పంచాయతీ పూర్తి నిర్మాణం, సమీకృత మండల కార్యాలయాల నిర్మాణం, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, బాలికల వసతి గృహాలు ఇలా చాలా ఉ న్నాయి. నూతన సర్పంచులకు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసే అవకాశం లభించనుంది. ప్రజలు సామాజిక సమీకరణాలతో పాటు, అధికార పార్టీకి అనుకూలంగా ఉండే వ్యక్తులను గెలిపించే అవకాశం లేకపోలేదు. చూ డాలి ఫలితాలు ఎలా ఉంటాయో.

# బాధిత కుటుంబానికి చక్రధర్ గౌడ్ చేయూత



నంగునూరు, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో నిరు పేద కుటుంబానికి చెందిన గౌరబోయిన శ్రీనివాస్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ సంస్థ చైర్మన్ చక్రధర్ గౌడ్ అండగా నిలిచారు. శ్రీనివాస్ మృతి చెందిన విషయం తెలుసుకున్న చక్రధర్ గౌడ్ రూ. 10,000ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ డబ్బులను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడు శివప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షుడు శివ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఫార్మర్స్ ఫస్ట్ సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు చక్రధర్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గౌరబోయిన సంపత్ కుమార్, గౌరబోయిన రాజు, చింతల రాజు,చింతల నవీన్, గుండబోయిన సాయిరాం, గౌరబోయిన సతీష్ ముదిరాజ్ సంఘం పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యువతి యువకులు ఓటు నమోదు చేసుకోవాలి. మెదక్ ఆర్డీఓ రమాదేవి

చిన్నశంకరం పేట నవంబర్ 10 తెలంగాణ పత్రిక: నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేలో అన్ని వివరాలు సేకరించాలని మెదక్ ఆర్డిఓ రమాదేవి అన్నారు. ఆదివారం చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని మెదక్ ఆర్డిఓ రమాదేవి పరిశీలించారు. ఆ తర్వాత ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈసందర్భంగా ఆర్డిఓ రమాదేవి మాట్లాడుతూ. కుల గణన సమగ్ర ఇంటింటి సర్వే లో ఎన్యూమరేటర్లు కుటుంబ వివరాలు సేకరించే, ఫారంలలో నమోదు చేసే విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. దేశంలోనే ప్రథమంగా చేపట్టినా ఈ ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఏ ఇంటిని కూడా వదలకుండా పక్కడ్బందీగా సర్వే చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ తహసిల్దార్ అబ్దుల్ మన్నన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శరవేగంగా ధాన్యం కొనుగోళ్లు.

**- ఇప్పటివరకు.18వేల700 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ. - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. - రైతులకు 48 గంటల్లోపు బిల్లుల చెల్లింపులు.**

తెలంగాణ పత్రిక నవంబర్ 10: మెదక్ జిల్లా ప్రతినిధి :జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియ శరవేగంగా జరుగుతోందని కలెక్టర్ రాహుల్. రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 18వేల 700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరణ జరిగింది, ఎన్ని టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయి, గన్నీ బస్తాలు, లారీల కొరత ఏమైనా ఉందా అని కేంద్రాల నిర్వాహకులను ప్రశ్నించగా, ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, ప్రతి రోజు ఒక్కో కేంద్రం నుండి కనీసం నాలుగు నుండి ఐదు లారీల లోడ్ ల చొప్పున ధాన్యం నిల్వలు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు పంపించాలన్నా రు. అకాల వర్షాలు వంటివి లేకుండా వాతావరణం పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉన్నందున ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణకు సంబంధించి గన్నీ బ్యాగులు, లారీల కొరత వంటి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో సన్నరకం, దొడ్డురకం వరి ధాన్యం సేకరణకై వేర్వేరుగా మొత్తం 490 వరకు కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో



ఉంచామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివరించారు. ఎక్కడ కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కలిపిస్తూ, పకడ్బందీ పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా 48 గంటల్లోపు రైతులకు బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటదివెంట ఓపీఎంఎస్ లో డాటా ఎంట్రీ చేయిస్తున్నామని తెలిపారు. రైతులకు సన్న ధాన్యానికి సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 2320 ముందుగా చెల్లించడం జరుగుతుందని అన్నారు సన్న రకం వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ను కూడా ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో. తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సంబంధిత ఫ్యాక్స్ కొనుగోలు కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రేజింతల్ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ స్థాపన కార్యక్రమం

తెలంగాణ పత్రిక నవంబర్ 10 నాల్కల్ మండల్ రేజింతల్ గ్రామంలో అమ్మవారి విగ్రహ స్థాపన కార్యక్రమంలో ధనసిరి మహారాజు గారు గంగువార్ మాతాజీ విట్టల్ రెడ్డి రేజింతల్ శ్రీనివాస్ శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు మరియు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సత్సంగ్ రామ్ రెడ్డి పాల్గొని ప్రసంగించినారు

# రేజింతల్ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ స్థాపన కార్యక్రమం

తెలంగాణ పత్రిక నవంబర్ 10 నాల్కల్ మండల్ రేజింతల్ గ్రామంలో అమ్మవారి విగ్రహ స్థాపన కార్యక్రమంలో ధనసిరి మహారాజు గారు గంగువార్ మాతాజీ విట్టల్ రెడ్డి రేజింతల్ శ్రీనివాస్ శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు మరియు విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సత్సంగ్ రామ్ రెడ్డి పాల్గొని ప్రసంగించినారు





## కురుమ యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక






బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్,10)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్ర%శీ% లో కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం లో భాగంగా ఈ రోజు కుర్మ యువజన సంఘం నూతన కార్యవర్గన్ని ఎన్నోకోవడం జరిగింది నూతన అధ్యక్షునిగా గుంటి మహిపాల్,యూత్ అధ్యక్షునిగా గుంటి శేఖర్, ఉపాధ్యక్షుడు సంబ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఈర రాజు, కోశాధికారి గుంటి అనిల్, సంయుక్త కార్యదర్శి సంబ అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు గుంటి రాజు, సంబ రమేష్, సంబ పర్శురాములు, ఒళ్ళెం జేలెందర్, కోరే తిరుపతి, గుంటి శ్రీకాంత్, ఒళ్ళెం రాకేష్ లను ఎన్నుకున్నందుకు అందరికి అభినందనలు తెలిపారు.

## నిజామాబాద్ నగరంలో రక్తపింజర హల్‌చల్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10నిజామాబాద్ నగరంలోని నాలుగో టౌన్ పరిధిలోని అరేబియన్ మండి హోటల్ ప్రాంతంలో రక్తపింజర పాము హల్‌చల్ చేసింది. పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ ఇంటికి వెళ్లే దారిలో పాము జనావాసాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేయడంతో 4వ టౌన్ కానిస్టేబుల్ బాలాజీ పాములు పట్టే వ్యక్తిని పిలిపించారు. స్నేక్ క్యాచర్ వచ్చి పామును అటవీప్రాంతంలో వదిలిపెట్టారు.

## నిజామాబాద్ లో భారీగా పీడీఎస్ బియ్యం పట్టివేత



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10:నిజామాబాద్ నగరంలోని ఒకటో టౌన్ పరిధిలో పోలీసులు ఓ గోడౌన్‌పై పోలీసులు దాడి చేశారు. సుమారు రెండు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నారు. రేషన్ బియ్యం డంప్‌ను ఇతర ప్రాంతాలకు తరలించేందుకు డీసీఎంలో ఎక్కిస్తుండగా పక్కా సమాచారం మేరకు పోలీసులు రైడ్ చేశారు.

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్

**- కేటీఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి**

**- కేటీఆర్ సేన రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా నరేంద్ర చారి మాట్లాడుతూ**

ముస్తాబాద్ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మరియు తెలంగాణ రాష్ట్ర సారధి అయిన కేసీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడం చాలా సిగ్గ చేటు అని ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది రేవంత్ రెడ్డి మీరు తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ ఉన్నారని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మా కెసిఆర్ మీద నోరు పరేసు కోవడం సిగ్గుచేటునిజంగా ఆనాడు తెలంగాణ ఉద్యమకారుల పై గన్ ఎక్కు పెట్టిన నువ్వు రేవంత్ రెడ్డి ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ లేకుండా చేస్తానని అనడం చాలా సిగ్గ చెటు అసలు మీరు ముఖ్యమంత్రి పదవిలో ఉండి మాట్లాడుతున్నారా అని సందర్భంగా ప్రశ్నించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మె%శీ%గని మనోహర్ మరియు కేటీఆర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి కేటీఆర్ సేన రాజన్న సిరిసిల్ల జిల్లా సోషల్ మీడియా నరేంద్ర చారిమీ పాలన ఎలా ఉందో ఈ 11 నెలలు తెలిసిపోయింది ప్రజలు కూడ



## మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో జెసిబి తో గ్రౌండ్ పనులు కొనసాగుతున్నాయ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

తెలంగాణ పత్రిక నవంబర్ 10 రాయికోడ్ మండల పరిధిలోని అల్లాపూర్ చౌరస్తాలో గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను గత రెండు రోజుల క్రితం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేసిన విషయం తెలిసిందే, మంత్రి విద్యార్థుల సమస్యలపై ఆరతీయగా తమకు గ్రౌండు బాగోలేదని విద్యార్థులు మంత్రికి వివరించగా మంత్రి ఆదేశాలతో జెసిబి తో గ్రౌండ్ పనులు కొనసాగుతున్నాయి. ఆదివారం ఈ పనులను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య పరిశీలించారు ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో వారం రోజుల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించనున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



డైరెక్టర్ విట్టల్ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బాసిత్ పటేల్ నాయకులు గాజుల బాబు తదితరులు పాల్గొన్నారు

## అభయ హస్తం కాలనీలో దుప్పట్లు, స్వెటర్ల పంపిణీ



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10:నిజామాబాద్ నగరంలోని అభయ హస్తం కాలనీలో నివసిస్తున్న నిరుపేదలకు ఇండోరోస్ నర్సరీ ప్రొప్రైటర్ సయీద్ గారి సహకారంతో 50 కుటుంబాలకు,దుప్పట్లు, షటర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ధనం అనేకమంది దగ్గర ఉంటుంది కానీ దానం చేసే గుణం కొద్దిమందిలో మాత్రమే ఉంటుంది అందుకు అతిథుడు ఇండో రోజ్ నర్సరీ ప్రొప్రైటర్ సయీద్ అని అన్నారు. చలికాలం చలి తీవ్రత దృష్ట్యా శివారు ప్రాంతాల్లోని ప్రజలకు దుప్పట్లు,చిన్నపిల్లలకు స్వెటర్లు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. గతంలో కూడా కాలనీ ప్రజల దాహార్తి తీర్చడం కోసం సొంత ఖర్చులతో బోర్ వేయించడం జరిగిందని అన్నారు. ఈయనకు ప్రజల అండ దండలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అభయ హస్తం కాలనీ అధ్యక్షులు దేరంగుల కృష్ణ,మునావర్, లక్ష్మణ్, అఖిల్,ఆకాష్, సునీత,కావేరి, సాయవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదే

**సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికండి సత్యం**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 10:దేశంలో త్యాగాల చరిత్ర కమ్యూనిస్టులదేనని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికండి సత్యం అన్నారు, ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల రాములు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, దేశంలో రాష్ట్రంలో నిత్యం ప్రజల పక్షాన కొట్లాడి త్యాగాలు చేసిన వారంతా కమ్యూనిస్టులేనని అన్నారు, సిపిఐ పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 కు 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఈ వంద సంవత్సరాల చరిత్రలో ఎంతో మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు సైతం చేసి నిత్యం ప్రజల గొంతుకై నిలబడ్డారని గుర్తు చేశారు, నేటికీ సమాజంలో జరుగుతున్న అన్యాయాన్ని దోపిడిని అరికట్టడానికి చట్టసభల్లో సైతం ప్రశ్నించే గొంతుకగా నిలిచింది సిపిఐ పార్టీ అన్నారు, కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను చేసి రైతులను మోసం చేస్తున్న క్రమంలో ఎదిరించి నిలబడిందన్నారు ఎన్నో మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి సంక్షేమ పథకాల పేరు చెప్పి గద్దెనెక్కిన బిజెపి కాంగ్రెస్ పార్టీ లు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి వెలలేని సంపద కూడగట్టుకుందన్నారు నేటికీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా అదే పంతాను అవలంబిస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని పేద




ప్రజ లకు ఇస్తానన్న ఇందిరమ్మ ఇల్లులు, కొత్త రేషన్ కార్డులు, నిత్యావసరమైన గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరగబోయే భారీ బహిరంగ సభకు సిపిఐ పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా అన్ని మండల కేంద్రాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించాలని సభ్యత్వాలను భారీ ఎత్తున సేకరించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మండల పార్టీ కార్యదర్శి జిల్లా యాదగిరి పార్టీ సీనియర్ నాయకులు వెన్నెల వెంకన్న సల్ల వెంకన్న పుట్టల కృష్ణ, కత్తుల బిక్షం కమలహాసన్ సత్యం ఆనందం లింగయ్య బస్క సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్తికేయ సర్వీసెస్ ఔట్ సోర్సింగ్ టెండర్ రద్దు చేయాలని దండి వెంకట్ డిమాండ్

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10 నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధుల నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల టెండర్ టైం మార్చి నెల వరకు ఉన్నప్పటికి 8 నెలల ముందే కొత్తగా కార్తికేయ సర్వీసెస్ హైదరాబాద్ వారికి కాంట్రాక్ట్ ఇచ్చారని కానీ,ఆ కాంట్రాక్టర్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ చెల్లించడం నిర్లక్ష్యం చేస్తున్నందుకు కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ టెండర్ ను రద్దు చేసి ఔట్ సోర్సింగ్ కార్మికుల హెల్ప్ హెల్ప్ గ్రూప్ ల ద్వారా వేతనాలు చెల్లించాలని, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్- నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్- (బిఎల్ టీయూ) రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు.ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కలిసి ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల నెల వేతనాలు వేసే సందర్భంగా కొంత మంది కార్మికులకు బ్యాంక్ లో డబ్బులు వేయడం లేదన్నారు.కార్మికులు ఫోన్ చేసి అడిగితే రేపు మాపు అంటూ కాలేయాపన చేస్తున్నారని తెలిపారు.దశరా పండుగ రోజున జోన్ 2 లో పని చేసే మధుకు జీవితం వేయలేదని పండుగ రోజున కార్మికుని కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా ఇబ్బంది పడ్డదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు వ్యక్తిగతంగా ఫోన్ చేసినా స్పందించడంలేదని, యూనియన్ నాయకులు ఫోన్ చేసి కార్మికుల సమస్యలు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికుల వేతన డబ్బులు బ్యాంక్ లో ఎందుకు వేయడం లేదని ప్రశ్నిస్తే వివరాలు



సరిగా లేవని బుకాయిస్తున్నారని తెలిపారు. 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న కార్మికుల వివరాలు కొత్తగా వచ్చిన కార్తికేయ సర్వీసెస్ కాంట్రాక్టర్ రాగానే మాయమవుతుందా అని ప్రశ్నించారు.అదేవిధంగా కార్మికుల కుటుంబ సభ్యుల పేరుపై ఔట్ సోర్సింగ్ కార్మికుల మార్పు విషయంలో కార్తికేయ సెక్యూరిటీ సర్విస్ నుండి మున్సిపల్ కార్పొరేషన్ కు లెటర్ కోసం గత రెండు నెలలుగాఫోన్ చేస్తే లెటర్స్ ఇవ్వడం లేదన్నారు. గతంలో ఉన్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టర్లు ఈవిధంగా ఎప్పుడు వ్యవహారించలేదని, కావున కార్తికేయ సర్వీసెస్ వెంటనే నోటిసులు జారి చేసి ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ న రద్దు చేసి కార్మికుల సెల్ఫ్ హెల్ప గ్రూప్ ల ద్వారా వేతనాలు చెల్లించాలని దండి వెంకట్ డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి ఉంటుంది హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్-బి ఎల్ టి యు నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ సప్లై యూనియన్ కార్యదర్శి ఎ.హరిష్, నాయకులు మురళి, శ్రీశైలం, విశ్వనాథ్, ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## సర్వేలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి


**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 10, తెలంగాణ పత్రిక: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 5, 6 ,17 వార్డులు, మంచిర్యాల మున్సిపల్ పరిధిలో గల 5వ వార్డులలో ఆయా మున్సిపల్ కమిషనర్లు సతీష్, మారుతీ ప్రసాద్ లతో కలిసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయినందున కుటుంబ సభ్యుల సర్వేలో వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయినందున కుటుంబ సభ్యుల సర్వే కార్యక్రమం కొనసాగుతుందని,



ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలో పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పనిచేయాలని తెలిపారు.

## నూతన వధువు వరుణ్ణి ఆశీర్వదించిన మాజీ ఎంఎల్ఏ మైనపల్లి



నవంబర్ 10 ( తెలంగాణ పత్రిక) :మెదక్ నియోజకవర్గం నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాతి లక్ష్మ గౌడ్ అన్న కుమారుడు నాతి సందీప్ గౌడ్-సుచరిత లో వివాహ రిసెప్షన్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు. దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మరియు నిజాంపేట్ మండలం తాజా మాజీ ఎంపీపీ సిద్ధ రాములు, లింగం గౌడ్, మారుతి,నజీర్, పరశురామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతు రాలి తండ్రి సోపిమీయాకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత



రాయికోడ్ తెలంగాణ పత్రిక నవంబర్ 10 నల్లంపల్లి లోని రోడ్డు ప్రమా దంలో ఆటోను ట్రాక్టర్ ఢీకొని పీపట్పల్లి గ్రామానికి చెందిన లాలూ బి, 19 మృతి చెందిన విషయం తెలిసిందే, ఆ కుటుంబానికి రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ ఆదేశాల మేరకు ఆదివారం పరామర్శించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ న్యాయవాది జి అంజయ్య, మృతు రాలి తండ్రి సోపిమీయాకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత మృతురాలి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి దామోదర్ హామీనిచారని జి అంజయ్య తెలిపారు మాజీ జెడ్పిటిసి సుభాష్ పటేల్ ఎంపీటీసీ కృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్కప్ప , విఠల్ . నాయకులు రాజు సామెదాస్ నర్సింలు పలువురు నాయకులు ఉన్నారు

## నేడే న్యాల్ కల్ మండల కేంద్రం లో సదర్ కార్యక్రమం విజయవంతం చేయాలి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక నవంబర్ 10న్యాల్ కల్ మండలం లోని అన్ని గ్రామాలలో గొల్ల కుర్మ కుల బంధావులకు మరియు వివిధ పార్టీ నాయకులకు యువజన సంఘం నాయకులకు కలిసి రేపు జరగనున్న సదర్ కార్యక్రమంకు రావాలని పత్రీ ఇవ్వడం జరిగింది రేపు సాయంత్రం 6:00లకు అందరు న్యాల్ కల్ కి అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలనీ నిర్వాహకులు తెలియచేశారు ఈ కార్యక్రమం లో ఓంకార్ యాదవ్ మాజీ సర్పంచ్ జంట్గొండ మారుతీ యాదవ్ మల్లేష్ గంగ్వర్ పాండు యాదవ్ నాగప్ప లు ఉన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



లక్షెటిపేట్ (తెలంగాణ పత్రిక ప్రతినిధి) నవంబర్,10:మండలంలోని మోదెల, ఇటిక్యాల గ్రామలలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...... రైతుల వరి ధాన్యం చివరి గింజ వరకు కోంటామని అన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం అని హామీ ఇచ్చారు. రైతుకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా తూకం చేయాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, ప్రెమ్ చంద్ వైస్ చైర్మన్ ఎండీ ఆరీఫ్, మండల అద్యక్షుడు పింగలి రమేష్,బియ్యల తిరుపతి, బాణాల రమేష్, కిషన్ గౌడ్, డైరెక్టర్లు, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, మంచిర్యాల వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## సర్వే కు సహకరిస్తున్న గ్రామ పెద్దలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మం: ఆదివారం నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కులగణన సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా నేడు ముజ్జుగూడెం గ్రామంలో సర్వే సంబంధించిన అధికారులు సర్వేను కొనసాగించారు ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఆ గ్రామంలోని పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేగినాటి లక్ష్మీనర్సయ్య ,యూత్ నాయకులు కె ,నరేష్,ఉండేమొదుగుల శ్రీనివాస్ రావు,తన్నీరు నారాయణ,రెగళ్ళ సురేష్,రెగళ్ళ నాగేందర్, బొడ్డు శ్రీను,ఉపేందర్ పాల్గొన్నారు...

## సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ప్రశంస పత్రం




సుల్తానాబాద్,నవంబర్–10 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ మండల పరిధిలోని నరసయ్యపల్లి గ్రామం స్థానిక ఫోటోఫామ్ లో ఆదివారం లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ మిషన్ 1.5 కార్యక్రమంలో భాగంగా, ప్రపంచ వ్యాప్తంగా 15 లక్షల మంది లయన్స్ క్లబ్ సభ్యుల సభ్యత్వ నమోదు చేరుకోవడమే లక్ష్యంగా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులను చేర్పించి సభ్యత్వ నమోదుకు కృషి చేసినందుకుగాను అభినందనలు తెలియజేస్తూ, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అప్రిషియేషన్ సర్టిఫికెట్లను క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో–ఆర్డినేటర్లు వలస నీలయ్య,మాటేటి శ్రీనివాస్ లకు ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, జిల్లా గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు.

## లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయాలి : చైర్పర్సన్, శ్వేతా శ్రీధర్



బెల్లంపల్లి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్–రమా దంపతుల ఆధ్వర్యంలో ఏఎంసి. గ్రౌండ్లో కార్తీక మాసం సోమవారం నిర్వహించనున్న లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ కోరారు. హరిహర కళ్యాణ మహోత్సవం, లక్ష్మీపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. లోక కళ్యాణం కొరకు అందరు బాగుండాలని, సంకల్పంతో ఈ కార్యక్రమం చేయడం జరుగుతుందని దీనికి ప్రజలందరూ సహకరించాలని నియోజకవర్గ ప్రజలు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

## చెత్తతో నిండిపోయిన గుడి చెరువు



వేములవాడ నవంబర్ 10తెలంగాణ దినపత్రిక : వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి చెరువు చెత్తతో నిండి దుర్గంధం వెదజల్లుతోంది. వీఐపీ వాహనాలు వచ్చే దారిలో దుర్గంధంతో స్వాగతం పలు కుతోంది. గుడి చెరువును శుద్ధి చేయాలని స్థానికులు కోరిన ఎవరూ పట్టించుకోవట్లేదని ఆవేదన చెందుతున్నారు. ఆ దారి వెంట వెళ్లే భక్తులు ముక్కు మూసుకుని వెళ్తూ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. సంబంధిత అధికారులు స్పందించి శుద్ధి చేయాలని భక్తులు కోరారు.

## రాజన్న సన్నిధిలో కార్తీకదీపం వెలిగిస్తున్న మహిళా భక్తులు

వేములవాడ నవంబర్ 10తెలంగాణ దినపత్రిక :దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధానంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. హరిహరులకు ఇష్టమైన మాసం కార్తీక మాసం కావడంతో భక్తులు కుటుంబ సమేతంగా కార్తీకదీపాలు వెలిగించి సేవలో తరిస్తున్నారు. స్వామివారి కరుణ కటాక్షాలు కార్తీక మాసంలో పూజలు చేసిన వారికి దక్కుతాయని శాస్త్రాలు చెబుతున్నాయని అర్చకులు తెలిపారు. దీంతో కార్తీకమాసంలో ఆలయాలకు భక్తులు అధికంగా వస్తారు.



# వేములవాడ పట్టణంలో ఉచిత వైద్య శిబిరం...

వేములవాడ నవంబర్ 10తెలంగాణ దినపత్రిక : వేములవాడ పట్టణంలోని %వా==ఖ% ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్రం మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం గార్ల ఆధ్వర్యంలో పట్టణ %వా==ఖ% ఆర్యవైశ్య వాసవి కళ్యాణ మండపంలో యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ మరియు మాతృశ్రీ మల్టీస్పెషల్టి హాస్పిటల్ వారి పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో గుండె క్యాన్సర్ వ్యాధులు, ఊపిరితిత్తులు, మెదడు, నరాలు ,ఎముకలు ,జీర్ణాశయ వ్యాధులు, సాధారణ వ్యాధులకు గాను సేవలు అందించనున్నారు ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మనోహర్ రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో మాతృశ్రీ హాస్పటల్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ మరియు డాక్టర్ ఆర్ ప్రవీణ్ కుమార్, బుస్స శ్రీనివాస్ ,బుస్సా దశరథం.కొత్త పెల్లి శ్రీనివాస్, కట్కమ్ కిషన్, కట్కమ్ జనార్ధన్ ,సిద్ధంశెట్టి వేణు ,దైతా సతీష్ లు పాల్గొన్నారు ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేషస్పందన వచ్చిందని మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని నిర్వాహకులు తెలిపారు




# ప్రభుత్వం ఇస్తున్నసన్న వడ్లకు క్వింటాలకు 500 బోనస్ కార్యక్రమం ప్రారంభం

### - పి,ఎ,సి,ఎస్ వారి ఆధ్వర్యంలో -వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి -వైస్ ఛైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి- ఎపి,ఎ,సి,ఎస్ ఛైర్మన్ కోదండరామిరెడ్డి



పెబ్బేరు నవంబర్ 10 ( తెలంగాణ పత్రిక): పెబ్బేరు మండల పరిధిలో కల్చిరావుపల్లి గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న క్వింటాల్ సన్న వడ్లకు 500 బోనస్ ఈ కార్యక్రమాన్ని, ఆదివారం రోజు పి ఏ సి ఎస్, ఆధ్వర్యంలో కేంద్రం ప్రారంభించిన వారు, వ్యవసాయ,మార్కెట్ ఛైర్మన్ గౌని ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి,పి ఎ సి ఎస్ ఛైర్మన్ కోదండ రాంరెడ్డి,, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల సీనియర్ నాయకులు గౌని యుగంధర్ రెడ్డి , కంచిరావుపల్లి సింగిల్ విండో డైరెక్టర్ యం. కిష్టన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు జయపాల్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు నాయుడు , లింగారెడ్డి , సాయి ప్రసాద్ , గ్రామ రైతులు, పెద్దలు,హమాలి సంఘం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బెల్లంపల్లి, హనుమాన్ బస్తి లో సమగ్ర కుటుంబ సర్వే షురూ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్.



బెల్లంపల్లి నవంబర్ 10 (తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు 33వ వార్డు కౌన్సిలర్ పోలు ఉమాదేవి శ్రీనివాస్, ఆధ్వర్యంలో హనుమాన్ బస్తి ఏరియాలో సోమవారం సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో రాష్ట్రంలో కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం శుభపరిణామం అని, ఈ సర్వే వలన ఎవరికి నష్టం ఉండదని ప్రతిపక్షాల ఆరోపణలు ప్రజలు పట్టించుకునే పరిస్థితులలో లేరని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆర్ పి, అరుణ అంగన్వాడీ టీచర్ పద్మ, సర్వే సూపర్ వైజర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలు శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేటర్ బ్లాక్ లను అకస్మికంగా తనిఖీ నిర్వహించిన జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు:రంగారెడ్డి జిల్లా. శేర్లింగంపల్లి నియోజకవర్గం.

నవంబర్ 10, (తెలంగాణ పత్రిక):సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే లో భాగం గా ఆదివారం చందానగర్ సర్కిల్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లొ కుటుంబాల వారీగా వివరాల సేకరణకు సుపర్వైసర్లు మరియు ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఎన్యూమరేటర్ బ్లాక్ లలో సర్వే కొనసాగిస్తున్నారు.సర్కిల్ పరిధి లోని చందానగర్ వార్డ్ నందు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,నివాసం నందు సర్కిల్ పర్యవేక్షకులు( అబ్జర్వర్) ప్రధాన కార్యాలయం నుండి మయాంక్ మిట్టల్ ఐఏఎస్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఊపేందర్ రెడ్డి, సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి, ఎన్యూమరేటర్ బ్లాక్ లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అబ్సర్వర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్, మాట్లాడుతూ. ఈ కుటుంబ సర్వే లో భాగంగా ప్రతి ఎన్యుమరెటర్,సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులము, వివరములు జాగ్రత్తగా మార్గదర్శక పుస్తకం లో సూచించిన ప్రకారం పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఆదేశించడం జరిగింది. జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, మాట్లాడుతూ.. ప్రతి రోజు సంబధిత నాలుగు వార్డుల ఇంచార్జిలు, సుపర్వైసర్లు పది శాతం ఎన్యూమరేటర్ల నమోదును క్షేత్ర స్థాయిలో తనిఖీ లు నిర్వహించి ఎన్యుమరేటర్లకు తగు మార్గదర్శకత్వం చేయాలని ఆదేశించడం జరిగింది. ప్రజా ప్రతినిధులు, కాలనీ సంఘాలు మొదలైన వారు సర్వే సిబ్బందికి సహకరించి సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ ఈ సందర్బంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో సర్కిల్ ప్రాజెక్టు అధికారిని ఉషా రాణి, ఏ ఎం సి లు విజయ్ కుమార్, కృష్ణ, పాల్గొన్నారు..



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్ కలెక్టరేట్, నవంబర్ 10, తెలంగాణ పత్రిక: ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని సాయి కుంట లో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు విశిష్టమైన చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్య అందించడంతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టి తదనుగుణంగా చర్యలు



తీసుకోవాలని తెలిపారు.హౌఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు



మేడిపల్లి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక) మేడిపల్లి మండలం పోరుమల గ్రామానికి చెందిన అంబరిపేట శ్రీనివాస్ 12000/-, కామోజీ గంగు 28000/-, మంద రమేష్ 17500/- రూపాయల చెక్కులను బి.ఆర్.ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ సహకారంతో మేడిపెల్లి మండల మాజీ ఎమ్.పి.పి దొనకంటి ఉమాదేవి-రాజరత్నాకర్ రావు ఆధ్వర్యంలో గ్రామశాఖ అధ్యక్షుడు సల్లూరి నారాయణ గౌడ్, మాజీ ఎ.ఎమ్.సి డైరెక్టర్ ఏలేటి తిరుపతి రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు తాండ్ర మధు, గడ్డం జలేంధర్, ఐలవేణి సాయి కుమార్, చిట్యాల రాజేందర్, నల్ల మధు చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

## రాష్ట్ర స్థాయి పోటీలకు మడూర్ విద్యార్థులు ఎంపిక



చిన్నశంకరంపేట నవంబర్ 10 తెలంగాణ పత్రిక : చేగుంటలోని మాడల్ స్కూల్ లో జిల్లా స్థాయి అండర్ 14 బాల బాలికల వాలీబాల్ పోటీలలో చిన్న శంకరంపేట మండలం మడూర్ పాఠశాలలోని ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడూర్ గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎస్ రేవేష్, సిహెచ్ అంకిత, ఎంపిక పట్ల, పాఠశాల ఉపాధ్యాయులు డా.అల్లి నరేష్, రాములు, ఆంజనేయులు, శివ, లక్ష్మి, ప్రమోద్, నరేందర్, రాజు, శ్రవణ్, జరీనా హర్షం వ్యక్తం చేశారు.

## మేమున్నామంటూ,స్నేహితురాలుకి, పదవ తరగతి మిత్రుల,ఆర్థిక సహాయం

### -అలేఖ్య వెన్నెముక ఆపరేషన్కు,60000-అందజేత




ఎబ్బేరు, నవంబర్ 10 ( తెలంగాణ పత్రిక):పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ 2001- 2002 పదవ తరగతి విద్యార్థులు, రాజేశ్వరి ఆమె కూతురు అలేఖ్య పాపకు వెన్నెముక ఆపరేషన్ జరిగింది. కుటుంబానికి ఆధారంగా ఉండే ఆమె భర్త మరణించడం మరణించడంతో,.కుటుంబ%శీ% పోషించడం భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు వైద్య ఖర్చుల నిమిత్తం ఈరోజు ఆర్థిక సహాయం 60,000 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహితులందరూ పాల్గొనడం జరిగింది.

## పోలింగ్ బూత్ పరిధిలో డబల్ ఓట్లు ఉంటే తనిఖీ చేసి తొలగించాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం-2025 లో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో డబల్ ఓట్లు ఉంటే తనిఖీ చేసి తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలోని పోలింగ్ బూత్ ను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం -7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం - 8 ద్వారా చేయాలని సూచించారు.అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. 1-1-2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచని, ఇందుకోసం బీఎల్ఓ లు ఇపుడు అందుబాటులో ఉంటారని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలని సూచించారు.ఇంటింటి సర్వే సమగ్రంగా చేయాలి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటీ లోని బండారు నగర్ లో ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.సూపర్ వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు.కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలన్నారు.ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలన్నారు.



## ఏటూరునాగారంలో కూలిన ఇల్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం,నవంబరు10 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రమాదశావత్తు ఇల్లు కూలిపోయింది ఆదివారం రోజున పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచన మేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన వావిలాల రవి ఇల్లు ప్రమాదవశాత్తు కూలిన విషయం తెలుసుకొని మండల కాంగ్రెస్ నాయకులు వెళ్లి ఎలా జరిగిందో తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. రానున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో న్యాయం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, వావిలాల పెద్ద ఎల్లయ్య పాల్గొన్నారు.

## సామాజిక సాధికారత కోసం సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఆదర్శం కావాలి



తెలంగాణ పత్రిక ప్రతినిధి 11 మహబూబ్నగర్ నవాబుపేట మండల పరిధిలోని కాకర్జాల గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశానికి ఆదర్శం కావాలని లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు మూడవత్ సంతోష్ నాయక్ తెలిపారుకేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన ఆలోచనను మార్చుకొని జాతీయస్థాయిలో కుల గణన చేపట్టాలని కోరారు. మండలంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన సామాజిక,ఆర్థిక,రాజకీయ, విద్య, ఉపాధి,కుల సర్వేను పరిశీలించిన అనంతరం ఆదివారం కాకర్జాల తండా సర్వేలో పాల్గొనడం జరిగింది.కుల గణన చేపడితే దేశంలో, సామాజిక, అసమానతలు,పెరుగుతాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొనడంలో వాస్తవం లేదన్నారు. సర్వేతో బీసీలకు, ఎస్టీలకు,ఎస్సీలకు వారి కులాల వారీగాలెక్కలు తెలిస్తే,రిజర్వేషన్లు, అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలు,నిధులకేటాయింపు,సాధ్యమవుతుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన,కార్యదర్శి, మూడవత్, లక్ష్మణ్,నాయక్,పెంట్య,నాయక్, మంగ్య,నాయక్, పాత్లవత్, గంగ్య,నాయక్,కేతవత్,లక్ష్మణ్, నాయిక్,శ్రీధర్,ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ సార్, కారోబార్ బద్రి నాయక్,శంకర్, తదితరులు పాల్గొన్నారు


## తబ్లికే జమాతే ఇస్తేమాకోసం స్థలాన్ని సందర్శించిన: ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10: నిజామాబాద్ నగరంలోని సారంగాపూర్ ప్రాంతంలో జనవరిలో జరిగే జమాతే ఇస్తేమా సభకు స్థలాన్ని ఆదివారం సందర్శించిన ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్. విద్యుత్ రెవెన్యూ మున్సిపల్ ఆర్డబ్ల్యూఎస్ ఉన్నత అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.రెండు రాష్ట్రాలు తెలంగాణ మహారాష్ట్ర నుండి ముస్లిం సోదరులు 2 లక్షల మంది తో దాదాపు వంద ఎకరాల్లో సభకు హాజరవుతున్నందున ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లను చేయడానికి కసరత్తు మొదలుపెట్టారు సభకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తామన్నారు.

## తెలంగాణ పత్రిక పేపర్ ఆవిష్కరణ

చందుర్తి(తెలంగాణ పత్రిక, నవంబర్ 10)రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రం లో ఆదివారం రోజు తెలంగాణ పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక స్టాపర్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా పేపర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల అర్సీ కుమ్మరి రమేష్, చందుర్తి మండలం రిపోర్టార్ కార్తీక్, బోయిని పెల్లి రిపోర్టార్ మైలారం మహేష్,ఎల్లారెడ్డిపేట రిపోర్టర్ అందే బాలకృష్ణ, పాల్గొన్నారు.



## ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే లో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ - ఇంటింటి కుటుంబ సర్వేకు అందరూ సహకరించాలి





పెబ్బేరు నవంబరు 10 ( తెలంగాణ పత్రిక): పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో ఆదివారం రోజు మూడో వార్డు బీసీ కాలనీ నందు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పరిశీలించడం జరిగింది. సర్వేను ఏ విధంగా చేస్తున్నారో ఎన్యుమరేటర్ సర్వే ఫామ్ లో వివరాలు ఏ విధంగా నమోదు చేస్తున్నారో పరిశీలించి, ఎన్యుమరేటర్ పట్ల సంతృప్తి వ్యక్తం చేయ డం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని తమ యొక్క పూర్తి వివరాలను తెలియజేయాలని, అదేవిధంగా ఎన్యుమరేటర్ లు అంకితభావంతో చాలా చక్కగా విధులు నిర్వహిస్తున్నారని కొనియాడారు.

అదేవిధంగా ఐదో వార్డులో ఎన్యుమరేటర్ అశోక్, ఇంటి యజమానులతో అడిగివివరాలు అడిగి సేకరించి నమోదు చేయడం జరిగింది.కార్యక్రమంలో ఆర్డీవో , మండల ఎమ్మార్వో లక్ష్మీ, పెబ్బేర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ గణేష్, ఎంఈఓ ఎస్ జయ రాములు, మూడో వార్డు సూపర్వైజర్ రాధా తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న మంత్రి


## డీసీఎం, ఆటో ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

## క్షతగాత్రులను అంబులెన్సులో ఆసుపత్రికి పంపిన మంత్రి పొన్నం



కుకునూరుపల్లి, నవంబర్ 10,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం జాతీయ రహదారిపై రామచంద్రపురం స్టేజీ వద్ద డీసీఎంను ఆటో ఢీకొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కి పూలు అమ్మేందుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో సిద్దిపేటకు చెందిన మురికి పెద్దమ్మ, కనుకవ్వ, స్వప్నలు ప్రయాణిస్తున్న ఆటో ముందుగా వెళ్తున్న డీసీఎంను ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. అటుగా వస్తున్నా మంత్రి పొన్నం ప్రభాకర్ తన వాహన శ్రేణిని ఆపి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రామప్ప దేవాలయాలను సందర్శించిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్.మహా అద్భుతమైన కట్టడం రామప్ప.



వెంకటాపూర్ నవంబర్ 10 తెలంగాణ పత్రిక( ములుగు జిల్లా ప్రతినిధి ) మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయం ఆదివారము ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా జడ్జి ఎస్. వి. పి.సూర్యచంద్ర కళ, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్య లాల్, అదనపు సివిల్ జడ్జి జె.సౌఖ్య , జిల్లా ఎస్పీ శబరిష్ లు పూల బొకేలు మొక్కలతో స్వాగతం పలికారు, ఆలయ అర్చకులు కోమల్లపల్లి హరీష్ శర్మ, మోహన మఠం ఉమాశంకర్లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు ఆలయ మహా మండపంలో వారిని శాలువాలతో సన్మానించి మహా ఆశీర్వచనం అందజేశారు ఆలయ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ రామప్ప దేవాలయం మహా అద్భుత కట్టడమని, తో 800 సంవత్సరాల క్రితమే అత్యద్భుతమైన టెక్నాలజీ తో నిర్మించారడానికి తో నీళ్లలో తేలే ఇటుకలు సాంగ్ బాక్స్ టెక్నాలజీ గర్భగుడిలోని లైటింగ్ ప్రతిదీ అత్యద్భుతం అని కొనియాడారు ఇప్పటికంటే నాడే అడ్వాన్స్ టెక్నాలజీ ఆధునికత ఉండడానికి అప్పటి హై హీల్స్ మినీస్ కార్ట్స్ ఇక్కడ రాయిలో సరిగమలు సూక్ష్మ రంధ్రాలు నిదర్శనం అని అన్నారు, జడ్జి దంపతులు ఆలయంలోని ప్రతి శిల్పమును ఫోటోలు వీడియోలు తీసుకున్నారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. ,ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి సిహెచ్. పంచాక్షరీ, ములుగు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. వి. పి సూర్య చంద్ర కళ, హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సిహెచ్. రమేష్ బాబు, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి వి. నిర్మల గీతంబా, సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె. సౌఖ్య, జిల్లా ఎస్పీ శబ రీష్, ఆర్. డి. ఓ వెంకటేష్, డి.ఎస్పీ రవీందర్, సి. ఐ శంకర్, బార్ అసోసియేషన్ అద్యక్షులు ఎమ్.వినయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కె. సునీల్ కుమార్, ఎస్సై సతీష్, తాసిల్దార్ సదానందం ఆర్ఐ రమేష్, న్యాయవాదులు, పోలీసు అధికారులు, రెవిన్యూ అధికారులు, కొర్టు సిబ్బంది, టూరిజం దేవాదాయ పురావస్తు శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కొత్తగూడ మండలంలో వ్యవసాయ మార్కెట్ ను ఏర్పాటు చేయాలి

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డిమాండ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-కొత్తగూడ మండల సెంటర్ లో వ్యవసాయ మార్కెట్ లేకపోవడంతో, రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండల సెంటర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభాకర్ మాట్లాడుతూ.. మండలం నుండి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు ఉన్నప్పటికీ, నేటికీ మండల సెంటర్ లో మార్కెట్ ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఐక్యంగా ఉద్యమించి రైతులకు కావాల్సిన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మార్కెట్ లేకపోవడం వల్ల కొనుగోలు కేంద్రాలలో వడ్లు, మక్కలు ప్రభుత్వం కొనకపోవడంతో, గత 20 రోజుల నుండి రైతులు ఇబ్బందులు పడుతూ కాలం వెల్లదీస్తున్నారని, అదేవిధంగా ఈమధ్య కురిసిన అకాల వర్షానికి అనేకమంది రైతు పంటలు తడిసి, చేతికొచ్చిన పంట నీళ్ల పాలు చేసుకోవడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు వెంటనే గ్రామాలలో ఉన్న కొనుగోలు కేంద్రాలలో, పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వంఅనేక రోజుల తరబడి పంటలను కొనుగోలు చేయకపోవడంతో, అతి తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులైన దళారులకు అమ్ముకోవడం జరుగుతుందన్నారు. దీంతో రైతులు మరింత నష్టపోయి అప్పుల పాలు కావలసి వస్తుందని ఆయన అన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయాలని, లేనియెడల ప్రభుత్వ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా మండల సెంటర్ లో వెంటనే ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ ను నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల కమిటీ సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు, నాయకులు గొంది సమ్మన్న, కంగాల పాపన్న, రాజబోయిన రాజు, కొమ్మన్న, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ 50వేల చెక్కు అందజేత




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలోని వెంగంపేట గ్రామ పంచాయతీలో, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఆదేశాల అనుసారంగా, ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద, జరుపుల మీటీయా నాయక్ కు 50 వేల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంగంపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కట్ల నరేందర్ రెడ్డి, బొడ్డు వెంకటయ్య, పాల్య సురేందర్, ఆదొండ యాకస్వామి, ఆదొండ సాయిలు, నానబాల మునేష్, పెద్దకాసు కుమారస్వామి, గుగులోతు వెంకన్న, యూత్ అధ్యక్షుడు బానోతు రాజు, జరుపుల వెంకన్న, జెరుపుల లక్ష్మణ్, గుండబోయిన కొమురయ్య, మలయాళ సూరయ్య, గంద్రకోట ఐలయ్య, తొగరు లింగయ్య, బొబ్బల యాకయ్య, చినూరు సాంబయ్య, బొడ్డు చిన్న సూరయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజామాబాద్ లో గంజాయి పట్టివేత..



నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10:నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ బైపాస్ నుండి మాధవనగర్ వచ్చే మార్గంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు రెండు వాహనాలలో గంజాయి తరలిస్తుండగా పట్టుకున్నట్లు నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్ ఆదివారం తెలిపారు. ఎస్ హెచ్ ఓ దీపక్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సోమిరెడ్డి సూచనల మేరకు జిల్లా ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి ఆదేశాల ప్రకారం తేది 9 న సాయంత్రం నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్ టీం కంటేశ్వర్ బైపాస్ నుండి మాధవనగర్ వచ్చే మార్గం లో తనిఖీలు చేయగా ఇద్దరు వ్యక్తులు రెండు వాహనాలలో గంజాయి తరలిస్తుండగా నిజామాబాద్ అసద్ బాబా నగర్ కి చెందిన సర్ఫరాజ్ ఖాన్ అనే వ్యక్తి ని అరెస్ట్ చేసి 2.1 కేజీల గంజాయి, పల్సర్ బైక్ ను సీజ్ చెయ్యడం జరిగింది అని తెలియజేశారు. ఆ వ్యక్తిని విచారించగా మహా రాష్ట్రలోని నాందేడ్ పట్టణం నుండి తీసుకొని వచ్చి ఇక్కడ అధిక లాభానికి అమ్ముతానని తెలిపాడు. మరొక కేసులో అదే మార్గంలో ఆటోలో గంజాయి తరలిస్తున్నట్టు సమాచారం మేరకు.. తనిఖీ చేయగా నిజామాబాద్ ద్వారకానగర్ కి చెందిన సాజిత్ అలీ అనే వ్యక్తి ఆటోను వదిలి పారిపోవడం జరిగింది. ఆ ఆటోలో 2.1 కేజీ ల గంజాయి లభించింది. మొత్తం రెండు కేసులలో (4.2) కేజీలు గంజాయి,1 పల్సర్ బైక్, ఒక ఆటో ను సీజ్ చెయ్యడం జరిగింది. సర్ఫరజ్ ఖాన్ నీ అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామన్నారు. ఈ తనిఖీలలో నిజామాబాద్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్, ఎస్సై మల్లేష్, సిబ్బంది షబ్బీర్, ప్రభాకర్, దారి సింగ్, రవి, సంగయ్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన రేసు చిన్న వెంకన్న గౌడ్ అనే గీత కార్మికుడు ఇటీవల గ్రామ సమీపంలోని సంగేమ్ కాలువ ఐనపల్లి దగ్గర తాటి వనంలో వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకుజారీ ప్రమాద వషాత్తు కింద పడగా తీవ్ర గాయాల పా డైనాడు. సమీపంలో ని తోటి గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆది వారం గాయపడిన గీత కార్మికుడు చిన్న వెంకన్న గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్,మాట్లాడుతూ గాయపడిన చిన్న వెంకట్ గౌడ్ వివరాలను ఎక్సైజ్, బీసీ కార్పొరేషన్ కు పంపించడం జరుగుతుందన్నారు.గాయపడిన గీత కార్మికుడు చిన్న వెంకన్న గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సాధానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, బుదరావుపేట గౌడ సంఘం అధ్యక్షులు నారాగోని పరమేష్ గౌడ్,ఉపాధ్యక్షులు చిర్ర క్రాంతి కుమార్ గౌడ్, క్యాషియర్ మామూనూరి మహేష్ గౌడ్, తిరుపతి గౌడ్, ఎల్లాగౌడ్ ,నర్సంపేట,మోకుదెబ్బ ఖానాపురం మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్,మేరుగు గంగాధర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్,కార్యదర్శి కొండి రాము గౌడ్, గౌడ్,యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఎరుకొండ కర్ణాకర్ గౌడ్, మర్ద రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ..దేశంలో కులగణన జరిగితే బీసీలకు సామాజిక న్యాయం..

### ..ప్రధానమంత్రి మోడీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..

### ..బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్..

గంభీరావుపేట ,తెలంగాణ పత్రిక నవంబర్ 10:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు యాదవ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కుల గణన మాదిరిగానే దేశంలో కూడా జన గణన జరిగితేనే బీసీలకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు జనాభా ప్రకారం దక్కుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహారాష్ట్ర జారండ్ రాష్ట్రాలలో ఎన్నికల సందర్భంగా అక్కడ ప్రచారంలో ప్రచార నిమిత్తం భారత ప్రధాని నరేంద్ర మోడీ తోపాటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ పలు ప్రచార సభలో పాల్గొంటూ వారు మాట్లాడినటువంటి మాటలను ఈరోజు ముఖ్యంగా దేశంలో జాతి జనగణలో బీసీ కుల గణన జరగాలని చెప్పి మేము మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నాం బీసీ కులగనన జరిగితేనే ఈ దేశంలో సామాజిక న్యాయం జరుగుతుంది ఈ దేశంలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజ్యాంగ బద్ధమైనటువంటి చట్టబద్ధమైనటువంటి హక్కులు కలుగుతాయి అని మేము బీసీలు కోరుతున్నాం కానీ ఈ దేశంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ఓబీసీ అని చెప్పుకుంటూనే ఓబీసీ కార్డు పేరుతోటి ప్రధానమంత్రి పదవి మీద కూర్చొని ఓబీసీలకే అన్యాయం చేస్తున్నాడు నిన్న జార?ండ్లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ కులం పేరుతో ఈ దేశాన్ని పిలుస్తు న్నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాహుల్ గాంధీ పై చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం కులాల పేరుతో మోడీ ఈ దేశాన్ని చీల్చున్నాడు హిందూ మతం పేరుతో దేశాన్ని తీరుస్తూనే ఎవరైనా ఆలోచన భారతదేశము ఒక ఉపఖండం భారతదేశంలో విభిన్న మతాలు ఉన్నాయి విభిన్న సంస్కృతులు ఉన్నాయి విభిన్న జాతులున్నాయి వేలాది కులాలు ఉన్నాయి ఇవి చరిత్ర భారతదేశంలో ఒకే కులం ఎప్పుడు లేదు ఒకే మతం ఎప్పుడు లేదు ఎవరి కులము ఎవరు మతం చెప్పుకునేటువంటి ఎస్సీ ఎస్టీ కులాల లెక్కలు జరుపుతున్నారు కదా ఎస్సీ ఎస్టీ కులాల లెక్కలు తీసినప్పుడు లేని దేశభద్రత కేవలం బీసీ కులాలు తీసినప్పుడే దేశభద్రత దెబ్బతింటుందా? ఇది ప్రధానమంత్రి అలా మాట్లాడడానికి బీసీగా ఆయన చెప్పుకునేటువంటి నైతిక అర్హత కోల్పోయింది ఈరోజు రాహుల్ గాంధీ అదే సభలో మాట్లాడుతూ అదే రాష్ట్రంలో ఈ దేశంలో బీసీ ఎస్సీ ఎస్టీలకు వాళ్ళ జనాభా లెక్కల ప్రకారం బీసీలకు వాట దక్కాలి ఈ దేశంలో బీసీ కులగన్న జరగాలి సంపద ఇవాళ అన్ని వర్గాలకు సమా నమైనటువంటి సంపదలో వాటర్ దక్కాలని ఒకవేళ బీసీ ఎస్సీ ఎస్టీలను నేను మాట్లాడింది తప్పయితే నేను ఈ తప్పే మాట్లాడతాను రాహుల్ గాంధీ గారు మాట్లాడింది ఈరోజు మేము అంటున్నాం మొన్న ఎన్నికల్లో మొన్న జరిగినటువంటి దేశంలో జరిగినటువంటి లోక్సభ ఎన్నికల్లో నరేంద్ర మోడీ 400 ఎంపీ సీట్ల తోటి సంపూర్ణ మెజార్టీ సాధిస్తాడు 400 ఎంపీ సీట్లు నుంచి మొదలుకుంటే 240 ఎంపీ సీట్లు పడిపోయాయి సంపూర్ణ మెజార్టీ నుంచి సంకీర్ణ మెజార్టీకి పడిపోయింది ఎందుకు సంకీర్ణ మెజార్టీ వచ్చింది అంటే కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ వ్యక్తం బీసీ రిజర్వేషన్లు పెన్షన్ అదేవిధంగా సామాజిక రిజర్వేషన్ ఉన్న 50 శాతం పరిమితి మహిళా బిల్లులో బీసీ మహిళకు సగం కోట పెట్టమని పచ్చి బీసీ వ్యతిరేక చర్యలు తీసుకున్నాడు కాబట్టి సంపూర్ణ మెజార్టీ నుంచి కాబట్టి ఇప్పటికైనా కూడా ఇవాళ ప్రధానమంత్రి బీసీల పట్ల ఒక బీసీ బిడ్డగా బీసీల పట్ల అండగా నిలవాలి ఇయాల హిందువులు అంటే మేమే నిజమైన హిందువులం మేము బరాబర్ చెప్తున్నాం ఈ దేశంలో హిందూ మతాన్ని మోసేదిం బీసీలమే హిందూ మతం వారసులం మేమే బరాబర్ వ్యాపారం కోసం స్వలాభం కోసం మేము ఇందుమతమనం మా పుట్టుకే ఇందు బీసీల పుట్టుకే ఎందుకు పుట్టుక కాబట్టి మేము హిందువుగా మాకు హక్కు ఉంది కాబట్టి హిందువులోనే వెనుకబడినటువంటి కులాలు నేనే వాస్తవాన్ని గ్రహించాలి హిందువుల లోనే సామాజిక అసమానతలు ఉన్నాయని గ్రహించాలి హిందువుల లోనే కులవ్యక్షతుందని గ్రహించాలి కాబట్టి మాత్రాన దేశ సమగ్రత ఎక్కడ దెబ్బతిన్నరు బీసీలలో దేశవ్యాప్తంగా 2003 అదేవిధంగా ఎస్సీలను 600 కులాలు ఉన్నాయి భారత ప్రధానమంత్రి అంటే మాకు అపూర్వమైనటువంటి గౌరవం ఎందుకంటే దేశమే కుటుంబంగా భావించేటువంటి నరేంద్ర మోడీ గారు ఇయాల దేశంలో ఉన్నటువంటి మెజార్టీ ప్రజల ఆకాంక్షను గౌరవించాలి ఆర్ఎస్ఎస్ ఇప్పటికైనా రేపు జనవరి 2025 జనవరి నుంచి దేశవ్యాప్తంగా జాతి జన గణన జరుగుతున్నది ఆ జన గణ మనలో బీసీ కులగలను మొదలుపెట్టాలి బీసీలకు జనాభా రిజర్వేషన్ ఇవ్వాలి మహిళా బిల్లులో బీసీ మహిళకు



సబ్ కోట ఇవ్వాలి మాకు ఈ సామాజిక రిజర్వేషన్ల పరిమితి నెత్తి ర్యాలీ కేంద్రంలో ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలి హిందువులు అంటే నేను అడుగుతున్న బనియన్లు బ్రాహ్మణులు క్షత్రియులైన హిందువులంటే ఈ మూడేనా హిందూ మతాన్ని నిజమైనటువంటి హిందూ మతాన్ని మోసేది బీసీ బిడ్డలమే హిందూ మతానికి సంబం ధించిన వాళ్ళమే మాకు హిందూ మతం అంటే మాకు అభిమానము నందు కానీ హిందూ మతం కంటే ముఖ్యంగా మాకు కులం యొక్క మా జాతికి అన్యాయం జరుగుతున్నది ఇవాళ బాడీలో శరీరం ఉ ంటది శరీరంలో లోపట క్యాన్సర్ కురుపులు అయితాయి క్యాన్సర్ గడ్డ అయితే క్యాన్సర్ ఆ గడ్డను ఆపరేషన్ చేసి తీసేయక పోతే అదే క్యాన్సరు మొత్తం శరీరంలో కూడా ఈ అసమానతలు సామాజిక వివక్షత మనుషులు మనిషిగా చూడకపోవడం మనిషికి అన్యాయం చేయడం ఇది మంచి పద్ధతి కాదు కాబట్టి ఈ సందర్భంగా విద్యార్థులు రేపు 2025 జనవరి నుంచి జరిగేటటువంటి జనాలను తెలంగాణలో జరుగుతుందో అదే మోడల్గా బీసీ గర్జన చేయాలని మాత్రం మహారాష్ట్రలో లక్షలాది మంత్రి బహిరంగ సభ పెట్టి మీ బీసీ విగ్రహాల కార్యక్రమాన్ని బహిరంగ సభలో ప్రకటిస్తామని తెలిపారు, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ,జిల్లా అధ్యక్షుడు వీరబోయిన మల్లేశ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కులుకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ , విద్యార్థి సంఘం కేంద్ర అధ్యక్షుడు విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జాగృతి పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం 2003-04వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాము చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, హరి ప్రసాద్, సత్య కుమార్, వెంకటేశ్వర్లు, రమేష్, బిక్షపతి, సాంబయ్య, సంతోష్, నరసయ్య, సాంబయ్య, శౌరి అసంతీన, సంగీత, విజయ, మంజుల, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సృజయ్ పాల్కికి వినతి పత్రం అందజేత

నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట కోర్టులో రెగ్యులర్ న్యాయమూర్తిని నియమించాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సృజయ్ పాల్కికి వినతి పత్రం అందజేశారు. అనంతరం బార్ అసోసియేషన్ నాయకులు అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేటలో మూడు కోర్టులకు రెగ్యులర్ న్యాయమూర్తి లేకపోవడం వలన కక్షిదారుల కేసులు త్వరగా పరిష్కారం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు, పుట్టపాక రవి, మొటూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయడం లేదంటూ రోడ్డెక్కిన రైతన్నలు

### ధాన్యం ధర తగ్గిన కొనుగోలు చేయకపోయినా నేరుగా నాకు ఫోన్ చేయండి...రైతన్నలకు భరోసా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 10: మిర్యాలగూడ లోని పలు రైస్ మిల్లులను సందర్శించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రైతులతో కలసి ధాన్యం ధరల గురించి అడిగి తెలుసుకున్నారు.రైస్ మిల్ ఒనర్స్ తో, గుమస్థాలతో మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసిన రైస్ మిల్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ధాన్యం రకాన్ని,తేమ శాతాన్ని బట్టి మద్దతు ధర కంటే ఒక్క రూపాయి కూడా తగ్గకుండా ధరలను నిర్ణయించాలని మిల్లర్స్ కి సూచించారు.అలాగే రైతులు కూడా ధాన్యం తేమ విషయంలో గానీ ధర విషయంలో గాని ఎలాంటి సందేహాలు ఉన్నా, మిల్లర్లు కొనమని చెప్పినా మీకు అందుబాటులో అగ్రికల్చర్ అధికారులు, మేము ఉంటాము మాకు తెలియజేయండి మేము మీ తరుపున మిల్లుకు వచ్చి చెక్ చేస్తామని అన్నారు. రైతులు కూడా ఎవ్వరూ తొందర పడకండి ధాన్యం మిల్లర్స్ కొనుగోలు చేయకపోతే ఐకెపి సెంటర్స్ లో తీసుకెళ్ళండి అక్కడ అన్ని రకాల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో మీడియటర్స్ నీ నమ్మి



రైతులు మోసపోకండి నేరుగా మిల్లర్ తో గాని ఐకెపి సెంటర్ లో గాని అమ్ముకోవాలని అన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరు ఎలాంటి అసత్య ప్రచారాలు చేసి రైతులను బయందోనలకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు కూడా సహనంతో ఉంటూ.. ధాన్యానికి తగిన ధర ఇవ్వకపోయినా, కొనను అని చెప్పినా నేరుగా నాకే కాల్ చేయండి అని ఫోన్ నెంబర్ రైతులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సిపిఎం ఏరియా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి

### - సిపిఎం చెన్నారావుపేట మండల కార్యదర్శి నమిండ్ల స్వామి

నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) చెన్నారావుపేట మండల కేంద్రంలో నవంబర్ 17న జరుగు చెన్నారావుపేట, నెక్కొండ,పర్వతగిరి మండలాల ఏరియా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం మండల కార్యదర్శి నమిండ్ల స్వామి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగే ఏరియా మహాసభ కు సంబంధించిన కరపత్రాలను పార్టీ నాయకులతో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రానున్న రోజులలో ప్రజా ఉద్యమాలు చేయడం కోసం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపడం కోసం ఈ మహాసభ జరుపుతున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు, ప్రజా సమస్యల పరిష్కారానికి



రాను రోజుల్లో మరిన్ని ఆందోళన,పోరాటం చేస్తామని, ప్రజా పోరాటాలతోటే ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బిల్ల భూపాల్ రెడ్డి,మొగులూరు శారద,పరికి మధుకర్, ఏనుగుతల నరేష్,జన్ను రమేష్, చీనూరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారి చేసే ప్రయత్నం..

### -మాలలందరూ ఏకతాటిపై ఉండి సమస్యను పరిష్కరించుకోవాలి- మాలలందరం ఐక్యమత్యంతో ఉండాలి - చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

జామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక ) నవంబర్ 10 ఎస్సీ వర్గీకరణ అంశం కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన చేయాలని ఆలోచనలో ఉందని, మాలలందరూ ఏకతాటిపై ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని, మాలలందరూ ఐక్యమత్యంతో ఉండాలని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్ లో నిర్వహించిన మాలల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అంశం కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన చేయాలని ఆలోచనలో ఉందని తెలిపారు. మాలలందరూ ఏకతాటిపై ఉండి సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. కొందరు బురద చల్లే పనులు చేస్తుంటారని వారిని పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ పార్మర్ కమిషన్ కమిటీ సభ్యులు గడుగు గంగాధర్, అలుక కిషన్, ఎడ్ల నాగరాజు, అమృత్, విజయ్, చెన్నయ్య, బంగారు సాయిలు, కేశ్పల్లి రవి,రామచందర్, ప్రదీప్, ఎల్లమయ్య, స్వామి దాస్, దేవిదాస్, సర్వయ్య, విజయ్ కుమార్, జయపాల్, సుంకరమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే అధికారులు ఓటీపీలు, లింకులు అడగరు:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 10:సామాజిక, ఆర్థిక ,విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కు సంబంధించి ఎవరు ఓటీపీ లేదా లింకులు అడగరని,అలాగే ప్రజలు లింకులు, ఓటీపీలు చెప్పాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం ఆమె నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి లోని లక్ష్మీపురం, గాంధీనగర్ వీధులలో సమగ్ర కుటుంబ సర్వేను తనిఖీ చేశారు.ఎన్యుమరేటర్లు సర్వే ఎలా చేస్తున్నారో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె ఎన్యుమరేటర్లకు పలు అంశాలపై సూచనలు ఇచ్చారు.అనంతరం ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ఎవరు ఎలాంటి ఓటీపీలు గాని, లింకులు కానీ అడగరని, అందువల్ల ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ఎవరికి ఓటిపి లేదా లింకులు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వము నియమించిన ఉపాధ్యాయులు మాత్రమే గుర్తింపు కార్డులు ధరించి సమాచారం కోసం ఇండ్లకు వస్తారని, సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలని ఆమె కోరారు.సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని,రోజుకు కొన్ని ఇళ్ల చొప్పున



కేటాయించుకొని వాటిని పూర్తి చేసేందుకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు లక్ష్యం నిర్దేశించుకోవాలని,అలాగే సర్వే పని నాణ్యతగా ఉండాలని అన్నారు.ఎక్కడ పొరపాట్లు లేకుండా పూర్తి వివరాలతో సర్వే ఫారాలను నింపాలని చెప్పారు. ప్రజలు ఎన్యుమరేటర్లు ఇండ్లకు వచ్చే ముందు ప్రజలు ఆధార్ ,రేషన్ కార్డు, ధరణి వంటివి ముందే సిద్ధంగా ఉంచుకొని వివరాలు అందించాలని కోరారు.దామరచర్ల తహసిల్దార్ జవహర్ లాల్, ఎంపీడీవో మూర్తి, వాడపల్లి స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దినేష్, ఆర్ ఐ సురేందర్, పంచాయతీ కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.

## సామాజిక ఆర్థిక సర్వే పరిశీలించిన ఎమ్మార్వో



నూతనకల్,నవంబర్10 (తెలంగాణ దినపత్రిక) సామాజిక ఆర్థిక సర్వే నిర్వహణను ఎర్రపహాడ్ గ్రామంలోని ఎన్యూమరేషన్ బ్లాక్ నెంబర్ 46 %ఒ% 52 లలో తాసిల్దార్ శ్రీనివాసరావు పరిశీలించడం జరిగింది మరియు నిర్ణీత సమయములో సర్వేను పూర్తి చేయుటకు అలాగే ఏ ఒక్క కుటుంబము కూడా వదలకుండా పారదర్శకంగా పూర్తి చేయాలి అన్నారు.ధాన్యపు కొనుగోలు కేంద్రం (సన్న రకము) పరిశీలించారు. రైతులు నిర్ణీత తేమశాతము వచ్చేటట్లుగా ఆరబెట్టాలని తదుపరి వెంటనే కొనుగోలు చేయుటకు నిర్వాహకులను ఆదేశించారు

## ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంబావ్ కు ఘన సన్మానం





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):జిల్లాలో లైంగిక నేరాలకు వ్యతిరేకంగా పిల్లలపై జరిగే అత్యాచారం, రక్షణ (పోక్సో )చట్టం కేసులను వేగవంతమైన విచారణ చేయడానికి ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా రాష్ట్ర ప్రభుత్వం చే నియమించబడ్డ ఏ రాంబావ్ ను జిల్లా కేంద్రంలో నేతకాని (మహార్) సేవా సంఘం, తెలంగాణ నేతకాని మహార్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారంవేరువేరుగా ఘనంగా సన్మానిం చారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సాంబయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్ శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి శంకర్, జిల్లా కార్యదర్శి డి సహదేవ్, ఏ కిష్టయ్య , డి దుర్గదాస్, జయశంకర్, రామ్మూర్తి, కొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో రక్త దాన శబిరాని ప్రారంభించిన చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి

నవంబర్ 10 (తెలంగాణ పత్రిక ) చేగుంట మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో హుతాత్మ దివస్ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కే జీ ఎస్ హాస్పటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమనికి పరిసర ప్రాంతాల నుండి యువత పెద్ద ఎత్తున కదిలి నా దేశం, నా ధర్మం, నా రక్తం, అనే నినాదంతో రక్తదానం చేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, పుట్టి మల్లేశం మెదక్ విభాగ్ సంఘటన మంత్రి పబ్బ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు నీల శ్యాంజి, జిల్లా కార్యదర్శి రామానుజపురం ప్రభాకర్, జిల్లా సహకార దర్శి భువనగిరి నాగరాజు,జిల్లా బజరంగ్దళ్ దూడ రవీందర్,జిల్లా సప్తయిక ప్రముఖ సంయోజక్ సోమ సురేష్, ప్రఖండ అధ్యక్షులు దుర్గం నవీన్ గౌడ్, ప్రఖండ



బజంగల్ సంయోజక్ దాసరపు ఆంజనేయులు ,చేగుంట ప్రఖండ వి హెచ్ పి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# సమాచారాన్ని సేకరించి జాగ్రత్తగా నమోదు చేయాలి





## - సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక): ఎన్యూమరేటర్లు ప్రజలతో ఓపికగా వ్యవహరించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజల నుండి నిర్ణిత సమాచారాన్ని సేకరించి జాగ్రత్తగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. ఆదివారం కోహెడ మండలంలోని బస్వాపూర్ , హుస్నాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా సందర్శించి ఎన్యుమారేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు అంత కృషి చేయాలని అన్నారు. ఎవరికైనా సర్వేపై సందేహాలు ఉంటే వాటిని కూడా నమోదు చేసుకొని తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. సూపర్వైజర్లు ప్రతిరోజూ సర్వేను పర్యవేక్షించాలని సూచించారు. కోహెడ మండలంలోని బస్వాపూర్ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు హుస్నాబాద్ లోగల పిఎసిఎస్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి వరిధాన్య కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని వసతులను కల్పించామని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చిన వెంటనే తేమ శాతం కొలిచి నిర్ణీత శాతం రాగానే తూకం వేసి మిల్లులకు పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దారులు తదితరులు ఉన్నారు.

# ఇంటింటి కుటుంబ సర్వే ను విజయవంతంగా నిర్వహించాలి

## - కుటుంబ సర్వేలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి గ్రామాన్ని సందర్శించి ఇంటింటికి జరుగుతున్న కుటుంబ సర్వేను పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి ఎనిమరేటర్ లు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనా కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని అధికారులతో కలిసి సమగ్ర కుటుంబ సర్వేలు పరిశీలించి విజయవంతం చేయాలని అన్నారు సర్వే జరిగే .సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలనీ కలెక్టర్ అధికారులకు సూచించారు సర్వే కాలం లో ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహాలను తొలగిస్తూ అవగాహన కనిపించాలని ఈ సర్వ కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావనీ గ్రామ ప్రజలకు తెలియజేయాలని సర్వే



సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు ఏ ఒక్క ఇంటిని వదలకుండా సర్వే నిర్వహించాలని ఎటువంటి సమస్య తలెత్తినా వెంటనే పై అధికారులకు ఎన్ని మారేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఫణి కుమార్ మండల అభివృద్ధి అధికారి నల్ల శ్రీవాణి పంచాయితీ కార్యదర్శి నాసం వీరన్న గ్రామ ప్రజలు నెలుగొండ సూరయ్య చెవ్వ రవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత...

పెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు గ్రామ పంచాయతీ పరిధికి చెందిన, చంద్రుగూడేం వాసి గుండమల్ల వేంకన్న ఇటివలే అనారోగ్యంతో మృతి చెందగా, వారి గృహానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి పూలతో నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి, మీ కుటుంబానికి అన్నివేళలా అండదండగా ఉంటామని హామీ ఇచ్చి, తాత్కాలిక సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేసిన, గూడూరు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వీరితో పాటుగా, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్నయాదవ్, కోరే కుమార స్వామి, టౌన్ ప్రధాన కార్యదర్శి దోమ ఉపేందర్,గోనే శోభన్ బాబు, పత్యం వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు హెచ్. శివ,



గోపగాని యాదగిరి గౌడ్, మండల మల్లేష్యాదవ్, ఓర్సు ధర్మేందర్, శివరాత్రి నాగరాజ్, మూడు మహేష్, సూరయ్య, అనిల్, గుండమాల మల్ల స్వామి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్

వేములవాడ. తెలంగాణ పత్రిక. నవంబర్ 10. వేములవాడ పట్టణం లో ఆదివారం సాయంత్రం తిప్పాపూర్ బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ ఎస్ ఐ రాజు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు లైసెన్స్ లేని వాహనా దారులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ ఐ రాజు మాటాడుతూ,మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని,మద్యం సేవించి వాహనాలను నడిపిస్తే వారిపై కఠిన



చర్యలు తీసుకుంటామని, వారి లైసన్సును రద్దు చేస్తామని అన్నారు. ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ పెట్టుకొని వాహనాలను నడిపించాలని సూచించారు. ప్రయాణం సమయంలో డ్రైవర్ సెల్ఫోన్ మాట్లాడరాదని పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఎక్కువ ప్రమాదాలు సెల్ఫోన్ మాట్లాడుతుండగానే జరుగుతున్నాయని వివరించారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు కలిసి ప్రయాణం చేస్తుంటారని, అలా చేయడం చట్టవిరుద్ధమని అన్నారు.

# పర్ష హన్మాండ్లు కుటుంబాన్ని పరామర్శించిన జాజుల శ్రీనివాస్

## - ఉద్యమ బిడ్డలను అందించిన పర్ష నర్సయ్య కు జోహార్..

## - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్..

(గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 10) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీగద గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు తండ్రి నర్సయ్య ఇటీవల మరణించగా ఆదివారం రోజున బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పోరాటాల గడ్డ అయినటువంటి ఈ భూస్వాములకు పెట్టుబడిదారులకు పేత్తందారులకు వ్యతిరేకంగా జరిగినటువంటి ఒక మహోద్యమైన పోరాటం లో తన బిడ్డల్ని కూడా ఈరోజు అటు విప్లవోద్యమానికి ఇటు సామాజిక ఉద్యమాలకు అందించి, జీవించి ఉన్నంత కాలం తాను సామాజిక సేవలో తన వంతుగా ఈ సమాజ అసమానత లేనటువంటి సామాజిక విలువ స్థితి అయినటువంటి సమ సమాజం కోసం వారు తాపత్రయ పడ్డ నర్సయ్య ఎంతోమంది అభిమానులు సొంతం చేసుకున్నాడు. ఈ ప్రాంతంలో మంచికి ప్రతిరూపం నర్సయ్య ఒక కవి జీవిస్తారు, మరణిస్తారు అలాగే ఈరోజు నర్సయ్య మరణించిన జీవించే ఉంటాడు. ఎందుకంటే ఇయ్యాల ప్రజల కోసం పని చేసినటువంటి వాళ్ళు సమాజం కోసం సేవ చేసినటువంటి వాళ్ళు ఎప్పుడూ సూర్యచంద్రుడు ఉన్నంతవరకు



జీవించే ఉంటారు ఒక సామాజిక స్ఫూర్తి తోటి ఒక సామాజిక విలువలు కోసం పరితపించినటువంటి వారు ఇలా నూటికో కోటికో ఒక్కరే అందులో నర్సయ్య మనకు గుర్తొచ్చేదాంట్లో మొదటి వరుసలో ఉంటారు అట్లాంటి నర్సయ్య గారు ఈరోజు భౌతికంగా మా మధ్యన లేకపోవడం చాలా బాధాకరం ఈ విధంగా మానవ పరిణామ క్రమం మరణం తప్పదు ఎవరి ప్రయోజనాల కోసం కాబట్టి వారు జీవించి ఉన్నంతకాలం అట్టడుగు వర్గాల కోసం బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం అర్పిస్తున్న వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు ఆ భగవంతుడు ఆ కుటుంబానికి ఆయురారోగ్యాలను అదేవిధంగా ఆత్మస్థైర్యాన్ని కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు

# మేచరాజుపల్లి-మల్లన్న గుట్టను కాపాడుకుందాం..

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు నవంబర్ 10:మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజు పల్లి గ్రామంలోని మల్లన్న గుట్ట ఏరియా ప్రభుత్వ స్థలాన్ని మట్టి తరలింపు నుంచి తో పాటు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకుందామని ఆ గ్రామ భవిష్యత్తు కాంక్షించే వ్యక్తులు గ్రామస్తులకు పిలుపునిచ్చారు. మల్లన్న గుట్ట స్థలం పశువులు, గొర్రెలు,మేకలు మేపుకోవడానికి అనువైన స్థలం అని ఆ ప్రాంత మట్టి ఎందుకుని అనుమతులు లేకుండా సొంత అవసరాలకు జెసిబి యంత్రాలతో ఎవరికివారు ఇష్టా రీతిలో స్వాహా చేస్తున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుట్ట ప్రాంతంలోని బోడు రాళ్ల ను,నాణ్యమైన మట్టిని తరలించుకుంటూ పథకం ప్రకారం అక్కడ చదును చేస్తున్నారని అనంతరం సంబంధిత భూమి ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామ గ్రామస్తుల పశువులు జీవాలను మేపేందుకు స్థలం లేకుండా పోతుందని,సంబంధిత ప్రభుత్వ



భూమిని ప్రభుత్వ అధికారులు దృష్టి పెట్టి పరిరక్షించాలని కోరుతున్నారు.

# వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల కేంద్రంలో, గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 2000- 2001లో,10వ తరగతి అభ్యసించిన, పూర్వ విద్యార్థులు. ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆనాడు తమతోటి విద్యనభ్యసించిన, తోటి మిత్రులందరికీ కలుసుకొని కనులవిందుగా, ఆలింగనం చేసుకొని ఒకరి ఒకరు ఆత్మీయంగా పలకరించుకొని, వారి బాగోగులను తెలుసుకొని, వారితో ఆనందం పంచుకొని మురిసిపోయారు. వీరికి విద్యను ప్రసాదించిన, బ్రహ్మ చారి, త్రిశూలం, రామచంద్రయ్య, ప్రసాద్ రావు, రాజేంద్ర రెడ్డి, సాంబయ్య, ఉపాధ్యాయులను, అదేవిధంగా ఉపాధ్యాయురాలు రజితలను పూర్వ విద్యార్థులందరూ, పాదాభివందనం చేసి, గురువుల ఆశీర్వాదాలు తీసుకొని, తదానంతరం గురువులందరికి, పుష్పగుచ్ఛాలు ఇచ్చి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాపని శ్రీనివాస్, వెంకన్న, కృష్ణ, మండల మల్లేష్, మధు, చిక్కుల నరేష్, సులేమాన్, సురేందర్, మల్లేష్, మహేష్, పూర్వ విద్యార్థిని విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# "కర్ర సాముతో ఆత్మరక్షణ"...

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ,తెలంగాణ పత్రిక నవంబర్ 10: హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ రోజు ప్రభుత్వ కళాశాల మైదానంలో రెండవ విడత కర్ర సాము శిక్షణ శిబిరం ప్రారంభించినట్లు హెల్పింగ్ హార్ట్స్ వ్యవస్థాకులు కె. పున్నంచందర్ తెలిపారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతు మహిళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు కర్ర సాము శిక్షణ ఉపయోగపడుతుందని అన్నారు. బాలికలు, మహిళల్లో ఆత్మరక్షణ తో పాటు ఆత్మవిశ్వాసం, మానసిక, శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని అన్నారు. నిజ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదురించే ధైర్యం కర్ర సాము ద్వారా వస్తుందని తెలిపారు. ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం, ఉత్సాహాన్ని మహిళలో నింపడమే లక్ష్యంగా కర్ర సాము శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మాస్టర్ వద్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చేందుకు హెల్పింగ్ హార్ట్స్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. నిరంతర శిక్షణా కార్యక్రమంగా కర్ర సాము మహిళల కోసం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని మహిళలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు ఆలువాల ఈశ్వర్ మాట్లాడుతు మహిళలపై దాడులు జరిగినప్పుడు కర్ర ఆయుధంగా ఉపయోగించి రక్షణ పొందే అవకాశం కర్ర సాము కల్పిస్తుందని అన్నారు. హెల్పింగ్ హార్ట్స్



ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల తిరుమల మాట్లాడుతు మహిళలందరూ రుద్రమా దేవి, జాన్సీ లక్ష్మీబాయి లాగ ధైర్యాన్ని కల్గి ఉండాలని అన్నారు. చరిత్రలోని ధైర్య సాహసాలు ప్రదర్శించిన మహిళల్ని స్ఫూర్తిగా తీసుకొని కర్ర సాము నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ వద్నాల శ్రీనివాస్, హెల్పింగ్ హార్ట్స్ అధ్యక్షుడు అలువాల ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల తిరుమల, కౌసల్య, మౌనిక మరియు కర్ర సాము సాధకులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను పరిశీలించిన ఎమ్మార్వో - బషీరుద్దీన్

ఎలిగేడు, నవంబర్11, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండల్, బురహానియాపేట గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఆదివారం రోజున ఏన్యూమరేటర్సతో పాటు మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో అలాగే పంచాయతీ కార్యదర్శులు పాల్గొని ఇంటింటా తిరిగి ఇంటింటికి స్టిక్కర్లు అతికించి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు వివరాల నమోదు తీరును అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారని ఎమ్మార్వో బషీరుద్దీన్ తెలిపారు. పాల్గొన్నవారు ఎమ్మార్వో బషీరుద్దీన్, ఆర్ ఐ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మల్లన్న టీం కమిటీని బలోపేతం చేయాలి



### -తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు స్వామి..

పెద్దపల్లి జిల్లాప్రతినిధి, నవంబరు-10 (తెలంగాణ పత్రిక) : జిల్లాలో తీన్మార్ మల్లన్న టీం కమిటీని బలోపేతం చేయడంపై ప్రతీ కార్యకర్త దృష్టి సారించాలని జిల్లా అధ్యక్షుడు గుండవేణ స్వామి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మల్లన్న టీం బలోపేతంలో భాగంగా నియోజకవర్గస్థాయిలో కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. కాగా పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా చల్ల సాయిక్రిష్ణ పటేల్, ఉపాధ్యక్షులుగా ఉమ్మల రాజేందర్, రామగుండం నియోజకవర్గం గోదావరిఖని పట్టణ అధ్యక్షునిగా కందికట్ల రమేష్ బాబు, రామగుండం డివిజన్ అధ్యక్షులుగా ఈదునూరి ధర్మరాజు, మంథని నియోజకవర్గ తొలుచూరి రమేషును ఎన్నుకున్నారు. రాబోయే 20రోజుల్లోగా అన్ని కమిటీలు పూర్తి చేయనున్నారని స్వామి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసిపేట ఉదయ్, జిల్లా కమిటీ సభ్యుడు అడ్లురి గంగారం, పెద్దపెల్లి మండల అధ్యక్షులు నాంపల్లి శివ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పోలుదాసరి రాజయ్య, న్యాతరి రాజశేఖర్, భూపెల్లి ప్రసాద్, నర్లశీను, అభిగౌడ్, సిరాలపు రమేష్, ఇందారం రాజయ్య, రేకుంట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం...





### - 24 ఎండ్లకు ఒకే వేదికపై కలుసుకున్న వంద మంది 2000-01పూర్వ విద్యార్థులు..

చిగురుమామిడి,నవంబర్ 10(తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తను చదువుకునే రోజులు,చేసే అల్లరి,స్నేహితుల కోసం చేసే ఫైటింగ్ లు వారితో కలిసి ఆడిన ఆటలు,చిన్న చిన్న గ్యాంగ్లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు.మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 24 ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.ఇందుర్తి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 - 01వ 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందుగా స్కూలు చౌరస్తా నుంచి డీజే పాటలతో గురువులకు పూల వర్షం తో స్వాగతం పలికారు. అనంతరం గురువుల తో జ్యోతి ప్రజ్వలన చేశారు అనంతరం మరణించిన చదువు చెప్పిన 2 గురువులు తోటి చదువుకున్న 10 మిత్రులు విద్యార్థిని విద్యార్థులు మృతి చెందిన సందర్భంగా మొదటగా వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు వారి వారి కుటుంబం గురుంచి చిన్న నాటిజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియాను వేదికగా చేసుకొని దాదాపు 100మంది పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు,కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబసమస్యలు,ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి పూలమాలలతో మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. విద్యార్థులతో కలిసి సందడిగా ఆటపాటలతో డ్యాన్స్ నిర్వహించారు సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు. పాఠశాలకు భవిష్యనీతి నిధి కోసం అకౌంట్ తీసి 2000 - 2001 బ్యాచ్ తరపున అమౌంట్ డిపాజిట్ చేస్తామని పూర్వ ఉపాధ్యాయులు సమ్మిరెడ్డి, రమేష్ రవీందర్, రమణయ్య,హరీఫ్,ముని ప్రసాద్,,సి. హెచ్ రాము, ప్రస్తుతం స్కూలు హెచ్ఎం సి. హెచ్ జయప్రద,నడిగొట్టు తిరుపతి,అటెండర్లు ఎల్లమ్మ కనకయ్యపూర్వ విద్యార్థులు ,గాదె రఘునాథ్ రెడ్డి, నేదునూరి సత్యనారాయణ జెల్ల శ్రీనివాస్,బత్తిని చంద్రశేఖర్,కోకొండ సంతోష్ కుమార్,మంతీన సాంబమూర్తి,దుస్స మహేందర్,జెల్ల కిసాన్,జగన్, మదు,మోహన్ రెడ్డి,అప్పల మల్లయ్య,అందె సరయ్య , కున సదయ్య,డి.కుమార్ స్వామీ,కమఠం స్వప్న, తుముల మమతా,ప్రవంతి,ఏ రజిత,టి లక్ష్మి,పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు...

### - ఆశ్రమ పాఠశాల వార్డెన్ పై ఆగ్రహం



నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్ పై వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని రుద్రగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని సందర్శించిన అనంతరం ఆమె మూడు చెక్కలపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలనుఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని వంట గదిని పరిశీలించారు. స్టీమ్ ఇంజన్ (ఆవిరి యంత్రం )నిరూపయోగంగా ఉండటానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. వంట పాత్రలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ప్రధానోపాధ్యాయుడి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గేటు ముందు ఉండవలసిన ఫిర్యాదుల పెట్టే వార్డెన్ రూమ్ లో ఉండడం పట్ల ఆమె ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ సంబంధిత శాఖ ఉన్నతాధికారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి వెంటనే ఫిర్యాదులు పెట్టెను ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీను తో పాటు హాస్టల్ వార్డెన్ వీరమ్మ కు షోకాజు నోటీసులు అందజేశారు. వీరి వెంట జడ్పీ సీఈవో, స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ తదితరులు ఉన్నారు.

## కవి సమ్మేళనంలో అత్యంత ప్రతిభ కనబరిచిన కర్ల శ్రీనివాస్



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 10 తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన భారత్ కల్చరల్ అకాడమీ మరియు తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ప్రజాకవి కాళోజి స్మారక జాతీయ స్థాయి కవితల పోటీలలో మఠంపల్లికి చెందిన కవి గాయకుడు కర్ల శ్రీనివాస్ తన కవితని వినిపించి ప్రతిభా పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు తెలుగు టెలివిజన్ రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల సురేష్ నిర్వహణ చైర్మన్ సాధనాల వెంకటస్వామి నాయుడు సినీ గేయ రచయిత బంగారు నంది అవార్డు గ్రహీత మౌనశ్రీ మల్లిక్ కర్ల శ్రీనివాసును అభినందించి సన్మానం తో పాటు ప్రతిభా పురస్కారం అందజేశారు రెండు తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 150 మంది కవులు పాల్గొని కవితలు గేయాలు వినిపించారని శ్రీనివాస్ తెలిపారు ప్రతిభా పురస్కారం రావడం పట్ల గ్రామస్తులు బంధుమిత్రులు శ్రీనివాస్ ను అభినందించారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి



తెలంగాణ పత్రిక హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి నవంబర్ 10 సూర్యాపేట జిల్లా మఠంపల్లి లోని సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో ఆదివారం సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుదురుగా ఢీ కొనడంతో ఇద్దరు వ్యక్తులు వెంటనే చనిపోవడం జరిగింది. ఒక మహిళ గాయపడటంతో వెంటనే హుజుర్నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగింది.మృతుల వివరాలు.1, సంగు శ్రీనివాసరావు, వయసు(30) సంవత్సరాలు, రఘునాథపాలెం గ్రామం 2, షేక్ మస్తాన్, వయసు 36 సంవత్సరాలు, పెదవీడు గ్రామానికి చెందిన వారిని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్సై రామాంజనేయులు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామానికి చెందిన గన్న లక్ష్మి-నరేష్ కూతురు సాన్విక నూతన వస్త్రాలంకరణ ఫంక్షన్ కి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థాన అధ్యక్షునిగా సైపా సురేష్ ఎన్నిక



నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట లోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవస్థానం అధ్యక్షునిగా సైపా సురేష్ ని ఎన్నుకున్నారు సెక్రటరీగా చింతల కమలాకర్ రెడ్డి మరియు ట్రెజరర్ గా దొడ్డ రవీందర్ ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సైపా సురేష్ ని వారి స్నేహితులు బాదం రంజిత్ కుమార్ గండు నవీన్ కుమార్ మురహరి రంజిత్ కుమార్ చిప్ప శ్రావణ్ రంగోజు వెంకటేశ్వర్ల చారి అభినందించి సత్కరించారు.

## రాష్ట్ర మైనార్టీ వక్ఫ్ బోర్డు చైర్మన్ నీ కలిసిన గంభీరావుపేట వాసులు..



గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 10: మైనార్టీ వర్క్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్ ని గంభీరావుపేట గంగపుత్ర మండల అధ్యక్షులు కరువారి శంకర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఆయన తోపాటు ఎం రాజు బక్కగారి శంకర్ శివ రాష్ట్ర మైనార్టీ నాయకులు సయ్యద్ సజ్జత్ అసాద్ లు ఉన్నారు

## ధర్నాలు రాస్తారోకోలు చేస్తే కఠినమైన చర్యలు

### - హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి



హుజురాబాద్ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా కమిషనరేట్ పరిధిలో పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నిన్నటి రోజున హుజూరాబాద్ పట్టణం లో జరిగిన ధర్నా మరియు రాస్తారోకో వల్ల ఎంతో మంది సామాన్య జనం, ఆసుపత్రికి వెళ్లే వారికి, ఎమర్జెన్సీ లో అంబులెన్సు లో వెళ్లే వారికి ఇట్టి ధర్నా మరియు రాస్తారోకో వలన ఇబ్బందులు తలెత్తడం జరిగింది. అటువంటి చర్యలపైన భారత కొత్త చట్టాల ప్రకారం చట్ట పరిధిలో కఠినమైన చర్యలు తీసుకుంటామని అదే విధంగా ఎవరైనా ఎలాంటి అనుమతులు పర్మిషన్లు లేకుండా సభలు, సమావేశాలు, హైవేల మీద ఇతర మార్గాల మీద అక్రమంగా గుమ్మిగుడి ధర్నాలు గాని రాస్తారోకో లు చేయరాదు. ఎవరైనా ఎలాంటి పర్మిషన్స్ లేకుండా సభలు, సమావేశాలు, హైవే ల పైన ఇతర మార్గాల పైన ధర్నాలు రాస్తారోకోలు చేసి ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరూ చేసినా ఎవరిని ఉపేక్షించబోమని తెలుపనైనది . శాంతి భద్రత పరిరక్షణ విషయంలో కరీంనగర్ కమిషనరేట్ పోలీసు వారుప్రజలకు ఇబ్బంది కలిగించే వారి పైన కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలపడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భీమారం, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక): భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో1995-96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం భీమారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమ్మేళనానికి విచ్చేసిన ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం తమ పాత జ్ఞాపకాలను పదవ తరగతి చదువుకున్నప్పుడు చేసిన మంచి చెడు పనులన్నింటినీ నెమరు వేసుకుంటూ కేరింతల మధ్య చప్పట్లతో ముచ్చటించుకున్నారు. కొన్ని సందర్భాలలో కొన్ని విషయాలపై ఆనంద భాష్పాలతో పాటు కన్నీటి పరంతమైయరు. ఇంతకాలం తర్వాత కలవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల స్థాన్నిత్యంలో తమ అందరం కలుసుకొని వారికి సన్మానం చేసుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్దిని పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) కంటి ఆపరేషన్ చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత %ఆ% నర్సంపేట మాజీ శాసనసభ్యులుపెద్ది సుదర్శన్ రెడ్డి ని వారి స్వ గృహం నందు పరామర్శించిన బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ , మాజీ మంత్రులు,ఎంఎల్ఏ లు,పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గోన్నారు...

# సమగ్ర కుటుంబ సర్వే కు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజల సహకరించాలి

### - అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి

కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 10. (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండలంలోని నెమలికొండ గ్రామంలో జరుగుతున్నటువంటి సమగ్ర ఇంటింటి సర్వేని ఈరోజు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గౌతమి రెడ్డి పరిశీలించడం జరిగింది.ఇంటి వివరాలు సేకరణ ఏ విధంగా చేస్తున్నారు ఆయన అడిగి తెలుసుకున్నారు ఎక్కడ ఎటువంటి తప్పులు లేకుండా ప్రతి కాలం కూడా బుక్లెట్లో సూచించిన విధంగా కోడ్ ద్వారా నింపాలని అదేవిధంగా గోడపై అంటించిన స్టిక్కర్ పై కూడా ఎన్ని మారేటర్ డేటు పూర్తి ఇళ్ల సంఖ్యను పూజించాలని సూచించడం జరిగింది.వారు మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని,ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు.ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని.సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని,ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు,ఎంపీడీవోను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు.సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని,ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని,అన్నారు.ఎన్యుమరేటర్లు నేటితో దాదాపు 1100 ఇళ్ల వివరాలు సేకరించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియు .ఎన్యుమరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొన్నం,ప్రణవ్

హుజురాబాద్ నవంబర్ 10 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్స్ లో మాజీ చెల్పూరు గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేరెళ్ల మహేందర్ గౌడ్ కుమార్తె వివాహానికి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,సిద్ధిపేట గ్రంథాలయ కమిటీ చైర్మన్ కేడం లింగమూర్తి,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ

నర్సంపేట నవంబర్ 10( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి సహకారంతోనర్సంపేట నియోజకవర్గందుగ్గొండి మండల కేంద్రంలోకనుకుంట్ల జ్యోతి రమేష్ 25500,బీరబోయిన రజిత సుమన్ 18000, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు .ఈ కార్యక్రమంలో దుగ్గొండి మాజీ ఎంపీపీ బూర్గు రవీందర్, దుగ్గొండి గ్రామ అధ్యక్షులు కొలిపాక బుచ్చయ్య ,సీనియర్ నాయకులు కొమ్మ లక్ష్మయ్య , కామిశెట్టి రమేష్, ఏరుకొండ కొమురయ్య, జన్ను రవి, అడుప బుచ్చయ్య, ఎలబోయిన సాంబారావు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను గౌరవించడం మన సంప్రదాయం

### - గుంటపల్లి స్వామి సేవలు అభినందనీయం
### - పోటీల్లో రాణించిన మహిళలకు అవార్డు,సత్కారాలు
### - సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ రవీందర్ సింగ్



కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 10. (తెలంగాణ పత్రిక) మహిళలను గౌరవించడం మన సంప్రదాయమని, రానున్న రోజుల్లో మహిళలు అన్నీ రంగాల్లో రానించాలని కరీంనగర్ సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ రవీందర్ సింగ్ లు కొనియాడారు. జనసైన్యం దినపత్రిక ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవం. ఆదివారం స్థానిక టీఎన్జీవో పంక్షన్ హల్ లో జన సైన్యం పత్రిక ఎడిటర్ గుండ్లపల్లి స్వామి ఆధ్వరంలో నిర్వహించిన కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, రవీందర్ సింగ్ చేతుల మీదుగా దీపావళి, బతుకమ్మ పండుగలు, ఫోటో కాంటెస్ట్ పోటీలో రాణించిన పలువురు మహిళలకు అవార్డులు, మెమంటో లు, ప్రసంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన సైన్యం పత్రిక వార్షికోత్సవ సందర్భంగా , వివిధ రంగాలలో కృషి చేసిన వారికి ఈ సన్మానించడం గొప్ప కార్యక్రమమని కొనియాడారు. మహిళ సమస్యలపై స్పందించే జనసైన్యం దిన పత్రిక, యాజమాన్యం, ఎడిటర్ గుంటపల్లి స్వామి నిరంతరం కృషి చేస్తారని, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, విద్యావేత్త ఫాతిమారెడ్డి, కేంసారపు తిరుపతి, చంద్రం ఉపాధ్యాయులు, మేధావులు, జన సైన్యం, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## జెల్ల బూదయ్య కుటుంబాన్ని పరామర్శించిన దళిత నాయకులు

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక నవంబర్ 10: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దోసెలగూడెం కాలనీకి చెందిన సీనియర్ దళిత నాయకులు మాజీ వార్డు సభ్యులు జేల్ల బూదయ్య రాజనర్స్ శ్రీనివాస్ యొక్క తల్లి జేల్ల రాజవ్వ ఇటీవల మరణించగ ఆదివారం రోజున వారి కుటుంబ సభ్యులను మాల మహానాడు నాయకులు జాతీయ కార్యదర్శి రాగుల రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా మాలల ఐక్యవేదిక కన్వీనర్ తుంగశివరాజు కో కన్వీనర్ జక్కుల యాదగిరి జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రాజ్ కుమార్ దోసల రాజు ఉద్యోగ సంఘం నాయకులు దోసల శ్రీనివాస్ దోసల విజయ్



## నిర్మల్ చిన్నారి నృత్యం కనులవిందుగా అయోధ్యలో..

నిర్మల్ జిల్లా ప్రతినిధి-నవంబర్-10-తెలంగాణ పత్రిక:- కార్తిక మాసాన్ని పురస్కరించుకొని భారత్ ఆర్ట్స్ అకాడమీ, రామ్ లాల సంగీత నిత్యార్చన వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉత్తరప్రదేశ్ లోని అయోధ్యలో కూచిపూడి నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడికి దేశంలోని అన్ని రాష్ట్రాల వారు ఈ నృత్య ప్రదర్శనలో పాల్గొనడానికి వెళుతుంటారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిర్మల్ కు చెందిన సుంకరి ప్రమీల- మహేష్ దంపతుల కుమార్తె సహస్ర శ్రీ నాట్య గురువు నవ్య ఆధ్వర్యంలో పాల్గొని, ప్రతిభ చాటింది. సహస్ర జిల్లా కేంద్రంలోని వాసవి వరల్డ్ స్కూల్లో 8వ తరగతి చదువుతుంది. సుమారు 1200 కిలోమీటర్ల దూరంలో ఉన్న అయోధ్యకు వెళ్లి తాను నృత్య ప్రదర్శన చేసి జిల్లాకు మంచి పేరు తెచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు ఎంతగానో గర్వపడ్డారు. ఈ సందర్భంగా ఆ చిన్నారికి రాముడు ప్రతిమను బహుమానంగా అందజేశారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

చేగుంట నవంబర్ 10 తెలంగాణ పత్రిక మండల పరిధిలోని వడియారం గ్రామంలో ఆదివారం గోల్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆకుల వారి పెండ్లికి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో నార్సింగి మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, చేగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,విజయపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్,చేగుంట నార్సింగ్, మండల సీనియర్ నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## సుందరగిరిలో తాడిచెట్టుపై నుండి పడి గీతాకార్మికుడు మృతి

### - మృతుడు కుటుంబానికి 10లక్షల ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలన్న జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్..

చిగురుమామిడి, నవంబర్ 10(తెలంగాణ పత్రిక): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన కక్కర్ల కృష్ణస్వామి గౌడ్(58) అనే గీత కార్మికుడు తాటి చెట్టుపై నుండి కిందపడి మృతి చెందినట్లు గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్ తెలిపారు.వివరాల్లోకి వెళితే కక్కర్ల క్రిష్టస్వామి కల్లుగీతావృత్తిని జీవనోపాధిగా చేసుకొని తన కుటుంబాన్ని పోషించుకున్న క్రమంలో రోజువారీగా కళ్ళు గీసేందుకు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో రేణుక ఎల్లమ్మ గుడి సమీపప్రాంతంలో కళ్ళు గీసేందుకు తాటి చెట్టు పైకిఎక్కి కళ్ళు గీస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మొకుతాడు చెట్టు పైనుండి జారి చెట్టు ప్రక్కల ఉన్న సమీపంలో గుంతలో పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు గౌడ సంఘ నాయకులు తెలిపారు.మృత్యునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.కాగా కల్లు గీసేందుకు వెళ్లిన భర్త ఇంటికి తిరిగి రాకపోయేసరికి భర్త కోసం వెళ్లి సమీప తోటి గీతా కార్మికులను అడుగగా కృష్ణ స్వామి గీస్తున్న తాటి చెట్టు వద్దకు తొలి వెతికారు.విగత జీవై పడి ఉన్న మృతి చెందిన భర్తను చూసి





భార్య,బంధువులు,తోటి గీత కార్మికులు బోరున విలపించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, తోటి గీత కార్మికులు కోరుతున్నారు.తక్షణం ఆప్కారి శాఖ ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి 10లక్షల ఎక్స్ గేషియా అందించి,బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్న ప్రభుత్వాన్ని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో స్థానిక పత్రికల పట్ల తీవ్రమైన వివక్ష

### -అక్రిడిటేషన్లు, ప్రకటనల కేటాయింపులో అన్యాయం.
### -డబ్ల్యూజేఐ రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్.



పెద్దపల్లి జిల్లాప్రతినిధి, నవంబర్-10 (తెలంగాణ పత్రిక) : కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో స్థానిక పత్రికల పట్ల వివక్ష కొనసాగుతోందని బిఎంఎస్ అనుబంధ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర సహ నిర్వహణ కార్యదర్శి బెజ్జంకి నరేష్ అన్నారు. అక్రిడిటేషన్లు, రేటుకార్డ్ విషయంలో తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలకు అన్యాయం జరుగుతూ వచ్చిందని ఆరోపించారు. ఆదివారం పెద్దపల్లిలోని డబ్ల్యూజేఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ ఎర్రోజు వేణుగోపాల్ తో కలిసి నరేష్ మాట్లాడారు. స్వరాష్ట్రం ఏర్పడితే తమకు న్యాయం జరుగుతుందని స్థానిక పత్రికల యాజమాన్యాలు భావించాయని, అయితే గడచిన పదేళ్ల కాలంలో స్థానిక పత్రికల పరిస్థితులు మరింత దిగజారిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయ ప్రాపకంతో, పైరవీలతో కొందరు మాత్రమే పెద్ద పత్రికల ముసుగులో లబ్ధిపొందారని, విలువలతో నిత్యం పత్రికలు వెలువరిస్తున్న వారికి మాత్రం తీరని అన్యాయం జరిగిందని అన్నారు.

**12న స్థానిక పత్రికల హక్కుల సాధనకై సదస్సు...**

నవంబరు 12న హైద్రాబాదు నాగోలులోని శుభం కన్వెన్షన్ హాలులో తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాలు అక్రిడిటేషన్లు రేటుకార్డు విషయంలో జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు నరేష్ తెలిపారు. ఈ సదస్సులో స్థానిక పత్రికల యాజమాన్యాల నుండి సలహాలు, సూచనలు తీసుకొని వాటిని క్రోడీకరించి ఆ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోనున్నట్లు వివరించారు. స్థానిక పత్రికల యాజమాన్యాలకు గుర్తింపు, గౌరవం దక్కేంతవరకు డబ్ల్యూజేఐ పోరాడుతుందని నరేష్ స్పష్టం చేశారు. స్థానిక పత్రికలకు జరుగుతున్న అన్యాయాలను సరిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అనునిత్యం ప్రభుత్వంతో సంప్రదింపులు, ఉద్యమాలు జరుపుతామన్నారు. 12వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే తెలంగాణ స్థానిక పత్రికల యాజమాన్యాల సదస్సుకు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పత్రికలు నిర్వహిస్తున్న ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నరేష్ పిలుపునిచ్చారు.

# ‘తండేల్’ అప్‌డేట్ ఇచ్చిన దర్శకుడు..

# జనవరికి సిద్ధమే..?




నాగచైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ‘తండేల్’ చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి కథానాయిక. సరికొత్త కథాంశంతో రూపొందుతోన్న ఈ చిత్రం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌పై దర్శకుడు అప్‌డేట్ ఇచ్చారు. ‘షూటింగ్ దాదాపు పూర్తయింది. జనవరికి సిద్ధంగా ఉన్నాం. ఇంకా 10 రోజుల చిత్రీకరణ మాత్రమే ఉంది. సంక్రాంతికి రామ్‌చరణ్, వెంకటేశ్ సినిమాలు వస్తే.. ఈ సినిమా కొంచెం వాయిదా పడుతుంది. జనవరి 26న విడుదల చేద్దామంటే అది ఆదివారం కాబట్టి చేయలేకపోతున్నాం. సంక్రాంతి కంటే ముందు విడుదల చేయాలంటే సినిమా కంప్లీట్ కాదు. ఇక ఈ సినిమాలో ఎన్నో భావోద్వేగాలు ఉన్నాయి. కచ్చితంగా అందరూ ఈ చిత్రాన్ని ఎంజాయ్ చేస్తారు’ అని చెప్పారు. దీంతో వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అల్లు అరవింద్ సమర్పిస్తున్న ‘తండేల్’ దేశభక్తి అంశాలతో నిండిన రా రస్టిక్ ప్రేమకథతో తెరకెక్కుతోంది. నాగ చైతన్య ఇందులో రాజు అనే మత్స్యకారుడిగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ పూర్తయింది.

చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.40 కోట్లకు ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ మూవీ రైట్స్‌ను దక్కించుకుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది. ఇంతకుముందెప్పుడూ చేయని సరికొత్త పాత్రలో చైతూ.. సాయిపల్లవి డీగ్లామర్ లుక్స్‌లో కనిపించనుం డడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. కొన్ని రోజుల కిందట హైదరాబాద్‌లో జరిగిన షెడ్యూల్‌లో నాగచైతన్యపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కించారు. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తున్న సంగతి తెలిసిందే.

## ‘ఇకపై ఆ తప్పు చేయను’...

# పూజా హెగ్డే



2014లో ‘ఒక లైలా కోసం’ మూవీతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది అందాల తార పూజా హెగ్డే. తొలి సినిమాతోనే తనదైన అందం, అభినయంతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేసిందీ బ్యూటీ. ఆ తర్వాత అనతి కాలంలోనే అగ్ర కథానాయికగా పేరు సంపాదించుకుంది. వరుసగా బడా సినిమాల్లో నటించే అవకాశం కొట్టేసింది. దాదాపు అందరు స్టార్ హీరోల సరసన నటించే లక్కీ ఛాన్స్ కొట్టేసిందీ బ్యూటీ. అయితే గత కొన్ని రోజులుగా ఈ బ్యూటీ టైం బాగా లేదు. పూజా నటించిన సినిమాల పరిస్థితి చూస్తే ఇది నిజమే అనిపిస్తోంది. ‘అల వైకుంఠపురం’ తర్వాత మళ్లీ ఆ స్థాయిలో విజయాన్ని అందుకోలేదు. వరుసగా పరాజయాలు ఎదురయ్యాయి. దీంతో అవకాశాలు కూడా తగ్గాయి. హిందీపాటు దక్షిణాదిలోనూ ఆఫర్స్ రాలేదు. అయితే ఇప్పుడిప్పుడే పూజా మళ్లీ బిజీ అవుతోంది. ఇప్పటికే సూర్య 44వ చిత్రంలో పూజా హెగ్డే నటించనున్నట్లు వార్తలు వచ్చాయి. అలాగే దళపతి విజయ్ హీరోగా వస్తున్న 69వ చిత్రంలో కూడా పూజా హెగ్డే నటించే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. దీంతోపాటు బాలీవుడ్‌లోనూ వరుణ్‌ధావన్ హీరోగా తెరకెక్కుతోన్న ఓ కామెడీ ఎంటర్‌టైనర్‌లో నటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇలా వరుస ఆఫర్లు సొంతం చేసుకుంటున్న తరుణంలో పూజా హెగ్డే తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. కథల ఎంపిక విషయంలో గతంలో మాదిరిగా తప్పులు జరగకుండా చూసుకుంటానని, వచ్చే ఏడాదిలో వైవిధ్యమైన కథలకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొచ్చింది.

సినిమాల ఎంపిక విషయంలో మైండ్‌సెట్‌ను మార్చుకున్నాను అన్న పూజా.. కథల ఎంపికలో ఇకపై మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తానని చెప్పుకొచ్చింది. గత చిత్రాలన్నింటిని విశ్లేషించి ఎక్కడ తప్పులు జరిగాయో తెలుసుకుంటానని అంది. అలాగే వచ్చే ఏడాది మంచి విజయాల్ని అందిస్తుందనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేసింది.

## చాలా విషయాల్లో

# నేనే ఫస్ట్ : మీనాక్షి చౌదరి



ఒక నటిగా నేనేం చేయగలననేది ‘లక్కీ భాస్కర్’ సినిమాతో ఈ ప్రపంచానికి తెలుస్తుందని... ప్రతి ఒక్కరూ తమని తాము చూసుకునే చిత్రమిదని చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. దక్షిణాది భాషల్లో వరుస అవకాశాలు అందుకుంటూ కెరీర్‌ని పరుగులు పెట్టిస్తున్న కథానాయిక ఈమె. దుల్కర్ సల్మాన్‌కి జోడీగా ‘లక్కీ భాస్కర్’లో నటించింది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం దీపావళి సందర్భం గా ఈ నెల 31న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా మీనాక్షి హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించింది. ”నన్ను నేను సవాల్ చేసుకుంటూ... విభిన్నమైన పాత్రల్ని భుజానికె త్తుకుంటూ... నటిగా మరింత ఎదిగే అవకాశం నాకు లభిస్తోంది. చిన్న వయసులోనే ఇంత వైవిధ్యమైన ప్రయాణం సాగిస్తుండడం ఎంతో తృప్తినిస్తోంది. దర్శకుడు వెంకీ అట్లూరి ఈ కథ చెప్పగానే ఇందులోని భావోద్వేగాలు నా మనసుని హత్తుకున్నాయి. బ్యాంకింగ్ రంగం నేపథ్యంలో కొన్ని సిరీస్‌లు వచ్చాయి. కానీ ఆ నేపథ్యాన్ని కుటుంబ భావోద్వేగాలతో ముడిపెడుతూ వెంకీ ఈ కథని మలిచిన విధానం నాకు చాలా నచ్చింది. నేను పోషించిన సుమతి పాత్ర కూడా అదే స్థాయిలో ఆకట్టుకుంది. ‘

.గుంటూరు కారం’ తర్వాత సితార ఎంటర్‌టైన్ మెంట్స్ కుటుంబంలో నేనొక భాగమైపోయా. ఆ సంస్థ నుంచి ఇలాంటి మరో అవ కాశం రావడం ఎంతో తృప్తినిచ్చింది”.

”మధ్య తరగతి కుటుంబంలో పుట్టి పెరిగాను. మా నాన్న ఆర్మీ ఉద్యోగి. అమ్మ పదో తరగతి చదివిన ఓ గృహిణి. పంజాబ్‌లోని ఓ చిన్న గ్రామం మాది. మా ఊర్లో డాక్టర్ అయిన మొదటి అమ్మాయిని నేనే. నటిని అయిన అమ్మాయినీ నేనే. అలా చాలా విషయాల్లో నేనే ఫస్ట్. మా ఇంట్లో తొలి ప్రాధాన్యం చదువుకే. అలాంటి ఊరు, నేపథ్యం నుంచి వచ్చినదాన్ని కాబట్టి, డబ్బున్నా ఇప్పటికీ నా జీవితంలో పెద్ద మార్పేమీ ఉండదు. చాలా భారతీయ కుటుంబాలు ఇలాగే ఉంటాయి. ఆ నేపథ్యంలో సాగే ఈ కథ అలా అందరికీ కనెక్ట్ అవుతుంది. ‘గుంటూరు కారం’ సినిమాలో నా పాత్ర చాలా మందిని నిరాశపరిచింది.

# ‘జై హనుమాన్’ అప్‌డేట్ వచ్చేసింది..



సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని ముడిపెట్టి ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం ‘హను-మాన్’ ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. దీనికి కొనసాగింపుగా ‘శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?’ అనే ప్రశ్నకు సమాధానంగా ‘జై హనుమాన్’ రూపుదిద్దుకోనుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తికర విషయాన్ని చిత్ర బృందం పంచుకుంది. ‘జై హనుమాన్’ ఫస్ట్‌లుక్‌ను అక్టోబరు 30న విడుదల చేయనున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రకటించింది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రూపొందుతున్న ఈ మూవీలో హనుమంతుడి పాత్రను ఎవరు పోషిస్తారు? అన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ‘కాంతారా’ ఫేమ్ రిషభ్‌శెట్టి సహా పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ క్రమంలో ఫస్ట్‌లుక్ విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి రెట్టింపు అయింది. మరికొన్ని గంటల్లో ఆ ఉత్కంఠకు తెరపడనుంది. ‘హను-మాన్’కి మించి వందరెట్లు భారీ స్థాయిలో ‘జై హనుమాన్’ ఉంటుందని దర్శకుడు ప్రశాంత్ వర్మ ఇప్పటికే ప్రకటించారు. సీక్వెల్‌లో తేజసజ్జా హీరోకాదని, సీక్వెల్‌లోనూ అతడు హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. కానీ, ఆ సినిమా హీరో ఆంజనేయ స్వామి అని, ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారని తెలిపారు. ఇక ఈ మూవీతో పాటు, ‘అధీర’, ‘మహాకాళి’ చిత్రాలు కూడా తన సినిమాటిక్ యూనివర్స్‌లో విడుదల కానున్నా యి. మరోవైపు నందమూరి నట వారసుడు, బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ పరిచయ చిత్రానికీ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహిస్తుండటం గమనార్హం.




Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# 18 సంవత్సరాలు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి:కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ నవంబర్ 10:18 సంవత్సరాలు పూర్తయి అర్హత ఉన్న ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి బిఎల్ఓ లను ఆదేశించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 9,10 తేదీలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఆమె దామరచర్ల మండలం, వాడపల్లిలో ఓటరూ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.ఇప్పటివరకు ఓటరు జాబితాకు సంబంధించి చేసిన మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు ఎంతవరకు పూర్తయిందని, మాన్యువల్ గా,అలాగే ఆన్లైన్లో ఎంత శాతం పూర్తి చేశారని బిఎల్ఓ ల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని చెప్పారు. అదేవిధంగా ఓటరు జాబితాలో చనిపోయిన, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్ల తొలసగింపు పై ప్రత్యేక దృష్టి కేంద్రీ కరించాలని, మార్పుచేర్పుల దరఖాస్తు ఫారాలు జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని అన్నారు.అనంతరం వాడపల్లిలో ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్ద ఖాళీగా ఉన్న స్థలంలో కళ్యాణ



మండపం, తదితర దేవాలయ అభివృద్ధికి గాను పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారాఅంచనాలను రూపొందించి పంపించాలని ఎంపీ డీవోను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ జవహర్ లాల్, ఎంపీడీవో మూర్తి, వాడపల్లి స్పెషల్ ఆఫీసర్ నాగరాజు, దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జ్యోతి, గ్రామ కార్యదర్శి శేఖర్,ఉన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న తెలంగాణ పత్రిక చిన్నకోడూరు మండల జర్నలిస్ట్

చిన్నకోడూర్. తెలంగాణ పత్రిక. నవంబర్10: సిద్దిపేట జిల్లా, సిద్దిపేట పట్టణంలో. జంగాపల్లి నరసయ్య గారి జ్ఞాపకార్థంగా.వారి తనయుడు జంగాపల్లి స్వామి ముదిరాజ్. ప్రజా సమస్యల లో ముందు ఉండి.అటు ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళుతూ జర్నలిస్టుగానే కాకుండా, పలు సామాజిక కార్యక్రమాలలో ముందు వరుసలో ఉండి సిద్ది పేట పట్టణంలో పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలలో,కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాలలో,వెంకటేశ్వర స్వామి టెంపుల్ పరిసర ప్రాంతాలలో, యాచకులకు,వృద్ధులకు జంగాపల్లి నరసయ్య జ్ఞాపకార్థంగా పట్టణంలో అన్ని వీధులలో ఉన్న యాచకులకు వృద్ధులకు పండ్లు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశాడు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక చిన్నకోడూరు మండల జర్నలిస్ట్ జంగాపల్లి స్వామి ముదిరాజ్, జంగాపల్లి స్వామి మిత్ర బృందం సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు



# కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సమాజం తలదించుకునేలా ఉన్నాయి

## మూసీనది ప్రక్షాళన కంటే మీనోరు ప్రక్షాళన చేసుకోవాలి

## తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాషా

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక): మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సమాజం తలదించుకునేలా ఉన్నాయని, మూసీ నది ప్రక్షాళన కంటే ముందు సీఎం నోరు ప్రక్షాళన చేసుకోవాలని తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ అధ్యక్షులు జూనియర్ పాషా పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం చావు నోట్లో తలపెట్టి అహింసా మార్గంలో 14 ఏళ్లు పోరాటాన్ని కొనసాగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చరిత్రకారుడు కేసీఆర్ అని, ఆయన పాలనలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి కష్టాలు చూడలేదని, రైతుల సంక్షేమం కోసం సాగునీరు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రైతు కన్నుల్లో కన్నీళ్లు తుడిచిన కర్షకుడు కేసీఆర్ అని, కాంగ్రెస్ పాలనలో తాగడానికి బిందెడు నీళ్లు లేక మూసీ నదిలోని మురికి నీరు తాగిన ప్రజలు జేసీఆర్ చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగినీరు అందించారన్నారు. వ్యవసాయం బాగుంటే రైతు బాగుంటాడు అనే ఆలోచనతో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని ఆయన పాలనలో ఏ ఒక్క రైతన్న ఆత్మహత్య చేసుకున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. నేతన్నల సంక్షేమం కోసం ప్రతి బతుకమ్మ పండుగలకు నేత కార్మికులతో నేసిన చీరలను పంపిణీ చేశారని, గ్రామీణ ప్రాంత ప్రజల కోసం కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు అందడం కోసం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరికీ ఉచిత



విద్య అందాలనే ఉద్దేశంతో కేజీ టు పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తూ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ ఆడపడుచులకు అన్నగా మేనమామగా అన్ని రకాల సంక్షేమ పథకాలు అందించిన ఘనత కేసీఆర్ దేనని కేవలం
ముఖ్యమంత్రి పదవి పొందినామని అహంకారంతో మాజీ సీఎం కేసీఆర్ పై కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని నిజంగా తెలంగాణ ప్రజల మీద మీకు ప్రేమ ఉంటే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి చూపించాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి కేసిఆర్ పై చేస్తున్న ఆరోపణలు మానుకోవాలన్నారు. లేకుంటే తెలంగాణ ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని జుబేర్ పాషా తెలిపారు.

# పాఠశాల ఇక్కడ.. విద్యార్థులు ఎక్కడివారో?

నార్పల : మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో మండలంలో స్థానికంగా ఉండే నిరుపేద విద్యార్థులకు, తల్లి తండ్రి లేని అనాథ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యతగా అడ్మిషన్లు కల్పించాలని టిడిపి నాయకులు ప్రతాప్ చౌదరి స్థానిక ఎంఈఓ కార్యాలయంలో నార్పల మండల ఎంఈఓ లు కృష్ణయ్య, నారపరెడ్డిలను కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ చౌదరి మాట్లాడుతూ పేరుకే పాఠశాల ఇక్కడ ఉందని పాఠశాలలో స్థానికులకు కాకుండా ఇతర ప్రాంతాల నుండి వేరే తాలూకాలు వేరే జిల్లాల నుండి విద్యార్థులను ఉన్నత అధికారుల ఆదేశాలు అంటూ కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్చుకుంటున్నారు అని అప్పట్లో రాష్ట్ర ప్రాథమిక పాఠశాల విద్యా శాఖ మంత్రి రాష్ట్రంలో తల్లితండ్రులు లేని విద్యార్థినీలు నిరుపేద విద్యార్థినీయులు చదువుకు దూరం కాకూడదు అన్న సదుద్దేశంతో మండలానికి ఒక కస్తూర్బా గాంధీ పాఠశాలను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో నిబంధనల మేరకే స్థానికంగా ఉండే నిరుపేద అనాథ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. కాలక్రమంలో ఈ పాఠశాలల్లో విద్యార్థుల క్రమశిక్షణ కూడిన చక్కటి విద్యా బోధనతో పాటు అన్ని సౌకర్యాలు విద్యార్థినీయులకు రక్షణ బాగా ఉండటంతో ఈ పాఠశాలల్లో కూడా క్రమంగా పైరవీలు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పైరవీలు ఉంటే తప్ప కస్తూరిబా గాంధీ పాఠశాలల్లో అడ్మిషన్లు చిక్కడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నార్పల మండల కస్తూర్బా గాంధీ పాఠశాలకు



సత్యసాయి జిల్లా నుండి పలువురు విద్యార్థులను కేటాయించారని వారికి ఎలా అవకాశం కల్పిస్తారని స్థానిక ప్రజా ప్రతినిధులు తమను ప్రశ్నిస్తున్నారని కస్తూర్బా గాంధీ జిల్లా స్థాయి అధికారులతో విద్యాధికారి కృష్ణయ్య ఫోన్లో మాట్లాడగా విద్యార్థులు ఏ ప్రాంతం వారైనా కస్తూర్బా గాంధీ పాఠశాలలలో సీట్ల కనుగుణంగా తల్లిదండ్రులు లేని విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని స్థానికంగా తల్లిదండ్రులు లేని వారు కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకొని ఉంటే అటువంటి వారికి ఎవరికైనా పొరపాటున సీట్లు రాకపోతే కచ్చితంగా అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపినట్లు ఎంఈఓ కృష్ణయ్య తెలిపారు.

# ఐలాపూరం గ్రామంలో జనగణ కుటుంబ సర్వే బహిష్కరణ

## ఐలాపూరం షడ్యూల్డ్ తెగ గ్రామపంచాయితీకి తారు రోడ్డు నినర్మించాలి:ఐలాపురం గ్రామస్థులు

కన్నాయిగూడెం (ఐలాపురం) నవంబర్10 తెలంగాణ పత్రిక :ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపురం గ్రామంలో ఆదివారం రోజు గ్రామ పెద్ద మనుషుల ఆధ్వర్యంలో జనగణ కుటుంబ సర్వేని బహిస్కరించారు ఈసందర్భంగా ఐలాపురం మాజీ సర్పంచ్ మల్లెల లక్ష్మయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 75సంవత్సరాలు గడుస్తున్నా మా గ్రామానికి ఎలాంటి తారు రోడ్డు నిర్మించకపోవాటం గతంలో పాలించిన ప్రభుత్వాలకు ఇప్పుడు పాలిస్తున్నా ప్రభుత్వాలకు సిగ్గుసేటు మరియు గిరివికాస పథకం ద్వారా బోర్లు దింపి 7సంవత్సరాలు గడుస్తున్నా ఆ బోర్లాకు మూడు తీగల కరెంట్ కరువైంది కాబట్టి మా గ్రామానికి సరైన మౌలిక సౌకర్యాలు కలిపించే వరకు ఈ కులగణ జనాభ సర్వేని జరగనివ్వమని ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలోపెద్దమనుషులుకోడెసుధాకర్ ,చంద్ర య్య, మల్లేష్ బాలయ్యా,వెంకటయ్యా,




పగిడయ్యా,పేరెంటాలు సరస్వాతి,పార్వతి,పాపక్కా, సమ్మక్కా, సావిత్రి,యూత్ నాగేష్ లక్ష్మినారాయణ,సధానందం,ఆదినారాయణ,ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలి



రాయదుర్గం :గ్రామాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ ఇబి.దేవి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లిలో గ్రామస్తులు వాంతులు, విరేచనాల బారినపడ్డ విషయం పత్రికల్లో వచ్చిన విషయం తెలిసిందే. ఇందుకు స్పందించిన డిఎంహెచ్ఓ నాగిరెడ్డిపల్లిని సందర్శించారు. ఇందులో భాగంగా వైద్య, పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలో ఉన్న వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరాతీశారు. అనంతరం తాగునీటి ట్యాంకు, పైప్లైన్ లీకేజీ, కొళాయిల వద్ద అపరిశుభ్రతను పరిశీలించి తగు సూచనలు చేశారు. వీధుల్లో మురికి కాలువలు శుభ్రం చేయాలని, ట్యాంకును శుభ్రం చేసుకోవాలని కోరారు. కోరినేషన్ పనులు చేయించాలని పంచాయతీ కార్యదర్శి కొల్లప్పను ఆదేశించారు. వాంతులు విరేచానాలు తగ్గుముఖం పట్టేదాకా గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుజాత సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఒ డాక్టర్ రవిశంకర్, ఎపిడమిక సెల్ కో ఆర్డినేటర్ వేమరెడ్డి, ఆవులదట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజేంద్రప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ రామాంజనేయులు, ఎంఎల్హెచ్పి ప్రియాంక, ఏఎన్ఎం నాగమణి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసుల విచారణ వేగవంతం


కడప :మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి అదృశ్యమైన వారి జాడ తెలుసుకుని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చాలని ఎస్పి సిద్దార్థ్ కౌశల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అదృశ్యమైన వారి ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక టీమ్లు రాష్ట్ర, దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లి విచారించాలని ఆదేశించారు. గంజాయి నిర్మూలనకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక మేరకు పోలీస్ అధికారులు చర్యలు చేప ట్టాలని ఆదేశించారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కు పాదం మోపాలని పేర్కొన్నారు. గంజాయి కేసుల్లో పాత నేరస్థులపై నిఘా ఉంచాలని, పరారీలో ఉన్న నేరస్థులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని చెప్పారు. ఎర్ర చందనం




అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. దొంగతనాల నిరోధానికి గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశి ంచారు. పెండింగ్లో ఉన్న నాన్ బెయిలబుల్ వారంట్లను అమలు చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు ఎస్పి (అడ్మిన్) లోసారి సుధాకర్, జిల్లాలోని డిఎస్పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# అనుమతి ఎంత.. తరలిస్తున్నదెంత?

గోదావరిఖని: అదో మాఫియా సామ్రాజ్యం.. అక్కడ రెండు నుంచి మూడు వాహనాలు పహారాకాస్తాయి. చుట్టూ ఎవరూ రాకుండా చేతిలో కర్రలు, ఇతర ఆయుధాలతో పలువురు నిత్యం సంచరిస్తుంటారు. అటుగా ఎవరైనా కొత్త వారు కనిపిస్తే వెంటనే దాడి చేయడానికి సైతం వెనుకాడరు. కేవలం మట్టి తరలించే టిప్పర్లు.. లారీలు తప్ప మరో వాహనం అటుగా వెళ్లాలంటే జంకాల్సిందే. ఇదంతా మట్టి అక్రమ రవాణా దందాకు సంబంధించిన దృశ్యాలు. అంతర్గాం మండలం ముర్మూర్ చెరువులోంచి మట్టిని తరలించేందుకు అనుమతి పొందిన ఇటుక బట్టీల యజమాని అందులోంచి ఎంత వరకు తరలిస్తున్నారన్నది లెక్కేలేదు. మొత్తం 15,500 మెట్రిక్ టన్నుల సిల్టు మట్టిని రవాణా చేసేందుకు నీటిపారుదల శాఖ నుంచి అమనుతి పొందిన సదరు ఇటుక బట్టీ నిర్వాహకుడు లెక్కకు మించి రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ లెక్కలు వేసుకోవడానికి



లాగ్బుక్ నిర్వహించడం లేదు.

# గంజాయిపై ఉక్కు పాదం :ఎమ్మెల్యే మాధవి

కడప:జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామని, వైసిపి నాయకులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకుంటామని కడప ఎమ్మెల్యే మాధవి, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్లోని శ్రీనివాసరెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రభుత్వ, ప్రయివేటు భూములను కబ్జా చేశారని విమర్శించారు. దీంతో ప్రజలు భయాందోళనకు గురై టిడిపి కూటమికి 164 సీట్లు కట్టబెట్టారని చెప్పారు. 2019లో సిఎం జగన్ ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచామని చెప్పి, 2024లో ఓడిపోయిన తర్వాత ఇవిఎంలు ట్యాంపరింగ్ అనడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి 20 రోజులు కాకముందే హామీలు అమలు చేయడం లేదని గగ్గోలు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఏడాది సమయం అన్నా ఇవ్వండని అన్నారు. ఇలాగే విమర్శిస్తే 2029లో వైసిపికి ఒక్క సీటు మాత్రమే వస్తుందని హెచ్చరించారు. సంక్షేమం, సుపరిపాలన, పారిశ్రామిక, ఐటి సెక్టర్ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఢిల్లీ పెద్దలతో మంతనాలు జరుపుతున్నారని చెప్పారు. జగన్ ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా సొంత ఆస్తులను పెంచుకోవడానికి చూశారని విమర్శించారు. అమరావతికి హెచ్ఆర్



సంస్థ మళ్ళీ వస్తూవుందని తెలిపారు. కార్పొరేషన్ జనరల్ బాడీ మీటింగ్లో శ్మశాన వాటిక, దోబీఘాట్ల ధ్వంసం, భూ కబ్జాలు, పాఠశాలల స్థలాల ఆక్రమణ, జడ్పి, పోలీసు స్థలాల ఆక్రమణపై చర్చించామని ఎమ్మెల్యే తెలిపారు. ఆక్రమించిన వాటిని స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. మెగా డిఎస్సి ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. 117 జీవో రద్దు చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. మినిస్టర్స్ కాలనీ పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని, రామాంజనేయ పురంలో వంక పోరబోకు భూమిని కాపాడమని చెప్పారు. గంజాయి కేసులో పట్టుపడితే రౌడీషీట్ ఓపెన్ చేయమని పోలీస్ అధికారులను ఆదేశించామని ఎమ్మెల్యే తెలిపారు.

# నమ్మకంగా మెలుగుతూ.. యజమాని ఇంటికే కన్నం

కొత్తగూడెం:యజమాని ఇంటికి కన్నం వేశాడో ఓ ప్రబుద్ధుడు. కొత్తగూడెం రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓ రమేశ్కుమార్ ఈ వివరాలు వెల్లడించారు. రామవరం ఎస్సీబీ నగర్కు చెందిన ఎం. మనోహర్బాబుకు ఇద్దరు సంతానం. వారిలో ఒకరు అమెరికా, మరొకరు బెంగళూరులో ఉంటున్నారు. ఆయన తన సతీమణితో కలిసి సొంతింట్లో జీవిస్తున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం పై అంతస్తులో మహావీర్ కుటుంబం అద్దెకు దిగింది. యజమానులతో వారు సన్నిహితంగా ఉండేవారు. గతేడాది వారి ఇంటికి సంబంధించిన రెండో తాళం చెవిని దొంగిలించారు. ఆ తర్వాత ప్రతిరోజు వారి కదలికలను గమనిస్తూ వచ్చారు. ఈ ఏడాది ఫిబ్రవరి 15న మనోహర్బాబు, ఆయన భార్య గుడికి వెళ్లారు. ఆ సమయంలో తాళం తెరిచి బీరువాలోని 117 గ్రాముల బంగారు ఆభరణాలు తస్కరించి తమ అద్దె ఇంట్లో భద్రపరిచారు. మరుసటి రోజు అమెరికా బయల్దేరి వెళ్లేందుకు సిద్ధమవుతున్న ఇంటి యజమాని బీరువా చూడగా నగలు కన్పించకుండాపోయాయి. హడావుడిలో పోలీసులకు ఫిర్యాదు చేయకుండానే దంపతులిద్దరూ అమెరికాకు వెళ్లిపోయారు. అక్కడకు వెళ్లిన తర్వాత మనోహర్బాబు తన స్నేహితుడి ద్వారా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయించారు. విదేశం నుంచి తిరిగొచ్చిన తర్వాత బాధితుడు పూర్తి సమాచారాన్ని పోలీసులకు అందించారు. వాటి ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేయగా అద్దెకు నివసిస్తున్న మహావీర్పై అనుమానం వచ్చింది. అతడు చోరీ సొత్తును విక్రయించడానికి రామవరం వైపు వెళ్లగా స్థానిక గోధుమవాగు బ్రిడ్జి వద్ద పోలీసులు పట్టుకుని విచారించారు. దీంతో తానే దొంగతనం అంగీక రించాడు. రూ.7,60,000ల విలువ చేసే ఆభరణాలను స్వాధీనం చేసుకుని నిందితుడిని రిమాండ్కు తరలించినట్లు ఎస్హెచ్ఓ తెలిపారు.

# నేడు ప్రజావాణి కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో నిర్వహించబడును.



ములుగు నవంబర్10 తెలంగాణ పత్రిక( ములుగు జిల్లప్రతినిధి )ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలోనిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం సమావేశ మందిరంలోకొనసాగుతుందని, నేడు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆ సమావేశ మందిరం లో అధికారులతో సమావేశ నిర్వహించనున్న నేపథ్యంలో నేడు నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమమును వీడియో సమావేశ మందిరానకు మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**-అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మరల ఎన్నికైన గజెల్లి వెంకటయ్య**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):- జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు పై వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణంలో ఆదివారం రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆకుల సత్తన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మరల గజెల్లి వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా ఆకుల సత్తన్న, అధ్యక్షుడిగా గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులుగా చింతకింది రమేష్, భాస్కర్ రావు, రాజేందర్ రెడ్డి, బూర్ల జ్ఞాని, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా లాల్ కుమార్, పూజారి నర్సయ్య, అడిచర్ల రాజేశం, కార్యవర్గ సభ్యులుగా వొజ్జల మనోహర్, ఎస్టి రావు, రావుల ప్రతాపరెడ్డి, బొలిశెట్టి అంజన్న, డిఆర్డిఏ మల్లేష్, పెద్దిరెడ్డి, గోలి మనోహర్, కే కృష్ణారావు, విగ్నేష్, సలహాదారులుగా పోటు సుధాకర్ రెడ్డి, జి సత్యనారాయణమూర్తి, మంచిర్యాల ఎక్సైజ్ సీఐ గురువయ్య, ముల్కాల సత్యనారాయణ రెడ్డి, దండే మధు, జి తిరుపతి, పులగం తిరుపతి, పర్వతాలు యాదవ్, ఫారెస్ట్ ప్రభాకర్, లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు నూతనంగా ఎన్నిక కాబడిన నూతన కమిటీకి సభ్యులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మల్లేష్, సత్తన్న, వనం రఘు, రెడ్డన్న, ఓరం రాధాకృష్ణ, రాజయ్య, కే శంకర్ రెడ్డి, చందు లు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు పరామర్శ, ఆర్థిక సహాయం అందజేత







**-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-గూడూరు టౌన్ లో చంద్రు గూడెం ఎస్సీ కాలనీకి చెందిన, గుండమల్ల వెంకన్న అనారోగ్యానికి గురై మృతిచెందగా, అదేవిధంగా గూడూరు టౌన్ ఎస్సీ చెందిన నాగుల మహేందర్, హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదానికి గురై ఇటీవలే మృతి చెందగా, వీరిరువురి గృహాలకు వెళ్లి, వారి కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబాలకు మనో ధైర్యాన్నిచ్చి, ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం సహాయం చేసి, నాగుల మహేందర్ కుటుంబ సభ్యులకు 2000 వేల ఆర్థిక సహాయం చేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండీ. రసూల్, సీనియర్ నాయకులు రాసమల్ల రాములు. నాగెల్లి వెంకన్న. పసునూరి కట్టయ్య. గోపగాని శ్రీను. మండల రామచంద్రు, పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ లో శ్రీనిధి కూచిపూడి విద్యార్థులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):- జిల్లాలోని సీసీసీ నస్పూర్ కు చెందిన నృత్య గురువు కాపుడి వసుధ నిర్వహిస్తున్న శ్రీనిధి నృత్యాలయం విద్యార్థులు హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో శ్రీరాజరాజేశ్వర భారత కళాసేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస సంగీత నృత్య మహోత్సవం కార్యక్రమంలో ఆదివారం కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన చేసి, ప్రముఖ భరతనాట్యం, కూచిపూడి కళాకారిణి రాధా మోహన్ చేతుల మీదగా తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ అందుకున్నారు. జిల్లాలోని సీసీసీ నస్పూర్ కు చెందిన నృత్య గురువు కాపుడి వసుధ గత కొంతకాలంగా శ్రీనిధి నృత్యాలయం ఏర్పాటు చేసి, చిన్నారులకు కూచిపూడి నృత్య శిక్షణ ఇస్తున్నారు. ఈ నృత్యాలయంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు, నృత్య గురువు కాపుడి వసుధ శిక్షణలో చిన్నారులు గతంలో సైతం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, కళాకార్ బుక్ ఆఫ్ రికార్డ్, జిల్లా, రాష్ట్రస్థాయి బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా కూచిపూడి నృత్య గురువు వసుధ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో శ్రీనిధి నృత్యాలయం, కూచిపూడి నృత్య అకాడమీ వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసి, అనేక మంది కూచిపూడి కళాకారులను తయారు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను, కూచిపూడి విద్యార్థులను పలువురు అభినందించారు.

# సమగ్ర కుటుంబ సర్వే కుల గణనాలో కుమ్మరులు కుమ్మర అని నమోదు చేసుకోవాలి



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:కుమ్మరులు కుమ్మర అని కుల గణనలో నమోదు చేసుకోవాలి తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా కుల గణన నమోదు కార్యక్రమంలో కుమ్మరులు కుమ్మర అని నమోదు చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కుమ్మర సంఘం ఉపాధ్యక్షులు కూమ్మరి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చేపట్టిన సమగ్ర కుటుంబ కుమ్మరులు చాలామంది కుమ్మరులు అని చెప్పకుండా కొందరు శాలివాహన అని మరికొందరు ప్రజాపతి అని మరికొందరు బిసి బి అని కొందరు చెప్పారు. ఇలా నమోదు చేయడం వల్ల గతంలో చేసిన సమగ్ర కుటుంబ జనగణ సర్వేలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కుమ్మరులు మూడు లక్షల 85000 ఉన్నారని. కానీ అది సర్వేలో తప్పుగా ఉందని 13 లక్షల మంది కుమ్మరులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. కావున కుమ్మర సోదరులు కుమ్మర అని నమోదు చేసుకోవాలని అన్నారు. ఏదో గొప్ప కోసం పోయి వేరే వేరే చెప్పి తర్వాత బాధపడే పరిస్థితి తెచ్చుకోకూడదని కావున మనం ఈ జనగణనలో కుమ్మర అని నమోదు చేసుకోవాలని ప్రభుత్వ ఒకవేళ పథకాలు పెడితే అర్హులం కాకుండా పోతామని నష్టపోతామని కావున భవిష్యత్ తరాలకు కూడా మేలు జరుగుతుందని అది దృష్టిలో పెట్టుకొని అందరు కూడా కుమ్మర అని నమోదు చేసుకోవాలి కావున ప్రభుత్వం కూడా కుమ్మరి కులవృత్తిదారులు పెద్ద మొత్తంలోనే ఉన్నారని ఆలోచన చేసి పథకాలు అందజేసే అవకాశం ఉంటుంది కావున అందరూ తప్పనిసరిగా సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా చేపట్టే కులగననులో కుమ్మర అని నమోదు చేసుకోవాలని కామారెడ్డి జిల్లా కుమ్మర సంఘం ఉపాధ్యక్షులు కుమ్మరి యాదగిరి కోరారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి



**-ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం**

**-సభ ఏర్పాట్ల పరిశీలనలో ఎన్నికల సమన్వయకర్త**

**-ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 తెలంగాణ పత్రిక యావత్మాల్ జిల్లా దీగ్రాస్ నియోజకవర్గం ధార్వాలో సోమవారం నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహారాష్ట్ర లో యావత్మాల్ జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి దీగ్రాస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సభా ఏర్పాట్లను పరిశీలించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాణిక్ రావు ఠాక్రే విజయమే లక్ష్యంగా నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా శివసేన పార్టీ పెద్దలు ఉద్ధవ్ ఠాక్రే హాజరవ్వనున్నట్లు వారిని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలను నాయకులను ప్రజలను తరలించాలని స్థానిక నాయకులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ పార్టీల పెద్దలు,నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీజీ సీట్లు పొందిన విద్యార్థులు 12 లోగా కళాశాలలో చేరాలి



బెల్లంపల్లి నవంబర్ 10 తెలంగాణ పత్రికబెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే కాకతీయ యూనివర్సిటీ పీజీ రెగ్యులర్ కోర్సుల కోసం మూడవ విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్లో 800 రూపాయల అక్నాలెడ్జ్మెంట్ పేమెంట్ ఫీజు చెల్లించి ఈ నెల 12వ తేదీలోగా కళాశాలలో రిపోర్టు చేయాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, పీజీ సెంటర్ ఇన్చార్జి మేడ తిరుపతి తెలిపారు. ఇక్కడ ఎంఏ పొలిటికల్ సైన్స్ తో పాటు ఎంఏ ఇంగ్లీష్, ఎం.కామ్ కోర్సుల్లో మూడవ విడతలో విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. వీరు ఈనెల 12వ తేదీలోగా తమ యొక్క సీపీగెట్ ర్యాంకు కార్డులు, సీట్ అలాట్మెంట్ లెటర్, అక్నాలెడ్జ్మెంట్ పేమెంట్ ఫీజు రిసిప్ట్ మరియు ఒరిజినల్ టి సి ఇతర ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్లో 9959269975 సంప్రదించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు.

# బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతాం



**-బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా**

**-బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటన్న గౌడ్**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం వై.శాఖాపూర్ గ్రామానికి చెందిన వి. వెంకటన్నగౌడ్ ని నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు ఆదివారం రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా వి.వెంకటన్న గౌడ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానని,నాపై నమ్మకముంచి బాధ్యత అప్పజెప్పిన చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.నా నియామకానికి సహకరించిన మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సూగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్,రాఘవేందర్ లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్, శ్రీనివాస్ గౌడ్,కోళ్ల వెంకటేష్,బీఎస్పీ రాష్ట్ర నాయకులు సత్యం సాగర్,ఎరుకల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బలరాం,సుగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, యాపర్ల మాజీ ఎంపీటీసీ, విక్రమ్ గౌడ్,వై శాఖపూర్ మాజీ సర్పంచ్ రవి యాదవ్, గౌడ్ సంఘం నాయకులు రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నం, దొడ్డు రకాల వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలి

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మ్యాచర్ మిషన్ తేడాలను అధికారులు తనిఖీ చేసి రైతులకు న్యాయం చేయాలి**




బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ వెల్దుర్తి నవంబర్ 10 తెలంగాణ పత్రికకాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు దొడ్డు వడ్లకు 500 బోనస్ ఇస్తాం అని చేపి ఇపుడు సన్నలకు మాత్రమే బోనస్ ఇవ్వడం రైతు లను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ వెల్దుర్తి మండల పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లతో పాటు దొడ్డు రకాల వడ్లకు 500 బోనస్ ఇవ్వాలి అని అన్నారు. మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించారు. రైతులు వారి ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోతున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకుని వరి దానిని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధరతో పాటు బోనస్ కూడా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్.చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మ్యాచర్ మిషన్ తో ధాన్యం తేమశాతం పరిశీలించడంలో తేడాలు వస్తున్నాయని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తక్షణమే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

# ఘనంగా నందికొండ శ్రేష్టరావు పుట్టినరోజు వేడుకలు

**-ప్రభుత్వ ఆసుపత్రిలో అల్పాహారం వితరణ**

**-మాశెట్టి శ్రీనివాస్**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ నవంబర్ 10:నందికొండ శ్రేష్టరావు పుట్టినరోజు వేడుకలు సందర్భంగావారి తల్లిదండ్రులు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ షర్మిల దేవి కూతురుఅక్షిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు కరెంటు ఏఈ శ్రీనివాస్ రెడ్డి సింధు రెడ్డి మెయిన్ క్లబ్ ద్వారా షణ్ముఖ శ్రీ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు నిఖిల్ స్వామి భార్గవి కుక్కడపు చంద్రయ్య విజయలక్ష్మి లు దాతృతం వాయించడం జరిగింది స్థానిక మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 300 మందికి పైగా పేదవృద్ధులకి అల్పహార పంపిణీ చేయడము జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పుట్టినరోజు సందర్భంగా ఇలా పేదవారికి సహాయం అందించడంలో మా తల్లిదండ్రులు స్ఫూర్తిని మేము కూడా మంచి ఉన్నత చదువులు చదువుకొని పేదలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ముందుకు పోతామని సేవ చేయడంలో సంతృప్తి కలుగుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో లైన్ లీడర్స్ బియ్యం నాయుడు సింగు రాంబాబు సామా శ్రీనివాస మధు స్వప్న సుజాత పరమేష్ నాగభూషణం ఐ టెక్నీషియన్ రమేష్ తారా సింగ్ లయన్ మా శెట్టి శ్రీనివాస్ డైమండ్ మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# పందుల పెంపకం వ్యాపారస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి



**-తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, లోకిని రాజు**
**-33 జిల్లాల నుంచి పందుల మాంసం ఎగుమతి**
**-50వేల కుటుంబాలు పందుల పెంపకం పై ఆధారపడి ఉన్నారు**
**- పశు పశుసంవర్ధక శాఖ నిర్ధారణ**

పెబ్బేరు,నవంబర్ 10( తెలంగాణ పత్రికపెబ్బేర్ పట్టణ కేంద్రంలో తెలంగాణ పందల పెంపకం, వ్యాపారస్తుల సంఘం ఆదివారం రోజు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, హాజరైనారు. వారు మాట్లాడుతూ తెలంగాణ నుంచి భారత్ లో పలు రాష్ట్రాలకు పంది మాంసం విక్రయదారులు మోసం చేస్తున్నారని సరైన సమయానికి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది గురవుతున్నారని, దాదాపుగా 6 లక్షల బిల్లులకు కొంత డబ్బు ఇచ్చి, మిగతా డబ్బు, ఫోన్ పే ద్వారా ఆన్లైన్లో పంపిస్తామని చెప్పి మోసం చేస్తూ చాలా ఇబ్బందిగా గురి చేస్తున్నారు.పందులను ఎగుమతి చేయకుండా సమ్మె చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. కావున దయచేసి తెలుగు రాష్ట్రాల నుండి, పందులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా అందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మనరాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన సర్వే ప్రకారం రాష్ట్రంలో 50 వేల కుటుంబాలు పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారని పశువర్ధక శాఖ నిర్ధారించారు. ఎరుకల కులవృత్తి అయిన పందులను తాత ముత్తాతల నుండి పందులపైనే ఆధారపడి జీవిస్తూ బ్రతుకుతున్నాము. ప్రపంచవ్యాప్తంగా బీఫ్ తర్వాత ఫోర్క్ మాంసానికి డిమాండ్ ఉందని ప్రపంచ ఆరోగ్య శాఖ వారు నిర్ధారించారని పేర్కొన్నారు. తెలంగాణ 33 జిల్లాల నుండి, పందులను ఉత్పత్తి చేసేవాళ్లుపందుల వ్యాపారస్తులు రోజుకి దాదాపు 60 నుంచి 70 డీసీఎంల పందులను ఎగుమతి చేస్తారు. పందుల పెంపకాన్ని పందుల వ్యాపారాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి రాష్ట్రంలో పందులపై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసి ఎరుకల కుటుంబాల అభివృద్ధి కోసం పందుల పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీ కన్వీనర్ గా మంగరాయి వెంకటేష్, ములుగుమాను బాల కొండన్న, నల్లగొండ పోచన్న, మక్తల్ మొలప్ప,కోస్గి కిష్టప్ప, అలంపూర్ విశ్వనాథం,ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మానుపాటి ఎల్లయ్య,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కూరాకుల శ్రీనివాస్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహ,గద్వాల జిల్లా అధ్యక్షులు గుజ్జుల వీరస్వామి, మక్తల్ నియోజకవర్గం అధ్యక్షులు వెంకటయ్య,బూత్కూరుమండలఅధ్యక్షులుకురుమయ్య,అలంపూర్ రాజు ,పెబ్బేరు చిన్న రాముడు, వనపర్తి మానుపాడు వెంకటయ్య, ధన్వాడ జంసేడు వెంకటయ్య, కొత్తకోట ప్రవీణ్, చిట్యాల శేఖర్,రాజోలి మాదా శివ,తదితరులు పాల్గొన్నారు

# వసతుల్లేని వారాంతపు సంత









**-వసతుల్లేని వారాంతపు సంత**
**-రోడ్లపై కూరగాయలు అమ్మకాలు**
**-నిర్దిష్ట స్థలం లేక ఇబ్బందులు**
**-ఆదాయం వస్తున్నా పట్టించుకోని పంచాయతీ, అధికారులు**

ముస్తాబాద్, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక )
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లో వారాంతపు సంత దినదినాభివృద్ధి చెందుతున్నా పాలకులు వసతులు కల్పించడం లేదు. ఎండ,వానల్లోనే రోడ్డుపై కూరగాయలు,మాంసం,ఇతర అమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రతీ ఆదివారం అంగడి జరుగుతోంది.గ్రామాలు,మండలాల నుంచి వచ్చే వ్యాపారులు క్రయవిక్రయాలు కొనసాగిస్తున్నారు. వారికంటూ శాశ్వత అడ్డాలు లేక రోడ్లపైనే దుకాణలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ట్రాఫిక్‌తో అంగడి నిర్వహణ ప్రజలకు ఇబ్బందిగా మారింది.తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉన్న కూడలి దగ్గర ఇబ్బందులు తప్పడం లేదు. అంగడిలో కూరగాయలు,మాంసం,ఇతర అమ్మకాలతో పంచాయతీకి యేటా లక్షలకుపైగా ఆదాయం వస్తున్నా ప్రత్యేక స్థలం కేటాయించడం లేదు. కూరగాయల అమ్మకాలకు షెడ్లను నిర్మించాలి :సామాన్య రైతు శాగ మహేష్ ముస్తాబాద్ సంతలో నిత్యం కూరగాయల అమ్మకాలు బాగానే జరుగుతున్నాయి. జనం రద్దీగానే ఉంటున్నారు. దుకాణం లేక వ్యాపారస్తులు రోడ్లపైనే కూరగాయలు అనుకుంటున్నారు. పంచాయతీ, ప్రభుత్వం మాకు షెడ్లను నిర్మించాలి అని వ్యాపారస్తులు వాపోతున్నారు.సంతలో వసతులు కల్పించాలి :ముస్తాబాద్ మండలం లో ప్రతీ ఆదివారం జరుగుతున్న సంతకు వచ్చే వ్యాపారులకు, ప్రజలకు వసతులను కల్పించాలి.కూరగాయలు ,మేకలు, గొర్రెల కొనుగోళ్లకు నగరం నుంచి వ్యాపారుల వస్తుంటారు.వారికి నీడ,నీటి సదుపాయం కల్పించాలి అని సామాన్య రైతు శాగ మహేష్ తెలిపారు.

# కుకునూరుపల్లి ప్రజలు ఎవరిని కరునిస్తారో.!?

**- తేలిపోనున్న ఆశావాహుల భవితవ్యం**
**-ఎన్నికల సంకేతాలు ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
**- కీలకంగా మారనున్న ముదిరాజ్ సామాజిక వర్గం ఓటర్లు**
**-యువకుల్లో రాజకీయ చైతన్యం**

దళితులకు రిజర్వేషన్ దక్కుతుందా కుకునూరుపల్లి, నవంబర్ 10,(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమాయత్తం అవుతుందనే సమాచారంతో కుకునూరుపల్లి గ్రామంలో పంచాయతీ ఎన్నికల సమరంపై చర్చ మొదలైంది. గ్రామంలోని హెూటళ్లలో, రచ్చబండ వద్ద ఎక్కడ నలుగురు కలిసినా సర్పంచ్ ఎన్నికపై చర్చిస్తున్నారు. రాజధానికి, జిల్లా కేంద్రానికి చేరువలో, రాజీవ్ రహదారిని ఆనుకొని గ్రామం, మండల కేంద్రంగా కుకునూరుపల్లి ఉంటుంది. ఈ గ్రామపంచాయతీలో రెడ్డి, ఆర్యవైశ్య, మున్నూరుకాపు, మైనారిటీ, బీసీ సామాజిక వర్గాలకు సంబంధించిన వ్యక్తులు గతంలో సర్పంచులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈ గ్రామ పంచాయతీలో ఉన్న ముద్దాపూర్, బొబ్బాయిపల్లి గ్రామాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డాయి. కింగ్ మేకర్లుగా ముదిరాజు ఓటర్లుఈ గ్రామంలో యాదవ, గౌడ, రజక, నాయి, ముస్లిం మైనారిటీ, పద్మశాలి, ఆర్యవైశ్య, దళిత సామజిక వర్గ ఓటర్లు ఉన్నా, పంచాయతీ పరిధిలో ముదిరాజ్ సామజిక వర్గం ఓట్లు అత్యధికంగా ఉన్నాయి. ఎప్పటి లాగే ఈసారి కూడా కొత్త సర్పంచ్ గెలుపు, ఓటమిలో ముదిరాజులు కీలకంగా మారనున్నారు. ఇప్పుడు ఉన్న బీసీ మహిళా రిజర్వేషన్ మార్పు చెందితే పోటీలో ఉండే ఆశావాహుళ సంఖ్య పెరిగే అవకాశం ఉండొచ్చని గ్రామంలో చర్చించుకుంటున్నారు. యువకుల్లో రాజకీయ చైతన్యం ఏ గ్రామ రాజకీయ ముఖచిత్రంలో అయినా గెలుపు, ఓటములలో యువకుల పాత్ర కీలకం. గ్రామ అభివృద్ధికి యువకుల, యువజన సంఘాల సహాకారం ఎంతో ముఖ్య%శీ%. గెలిచాక ఏం చేస్తారో చెప్పే నాయకులను కాకుండా, యువకులే ముందు గ్రామ అభివృద్ధికి వారి మేనిఫెస్టోను సిద్ధం చేసే అవకాశం లేకపోలేదు.దళిత రిజర్వేషన్ దక్కుతుందా ఈ గ్రామంలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేని ఒకేఒక్క సామాజిక వర్గం దళిత సామాజికవర్గం. ఈ వర్గంలో సర్పంచ్ పదవి కాకుండా వేరే ఇతర పదవులు నిర్వహించిన వారు ఉన్నారు. దళిత వర్గంలో కూడా రాజకీయ, ఆర్థిక చైతన్యం ఉన్నప్పటికీ రిజర్వేషన్ అనుకూలించకపోవడంతో అవకాశం కోసంచూస్తున్నారు. రిజర్వేషన్ల మార్పులు జరిగితే ఈ సామాజిక వర్గం నుండే ముగ్గురు లేదా నలుగురు అభ్యర్థులు పోటీలో ఉండే అవకాశం ఉంది.మండలం ఏర్పాటు తర్వాత జరగనున్న ఎన్నికలురాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మండలాల ఏర్పాటులో భాగంగా కుకునూరుపల్లి కూడా మండలంగా ఏర్పాటు అయింది. మండలం ఏర్పాటు తర్వాత జరిగే ఎన్నికలు కాబట్టి వచ్చే కొత్త సర్పంచులకు ఎన్ని సవాళ్లు ఉంటాయోనని మేధావి వర్గాల్లో చర్చ మొదలైంది. నూతన సర్పంచులకు ముందు ఉండే సవాళ్లు బాగానే ఉండే అవకాశం ఉంది. నూతన గ్రామ పంచాయతీ పూర్తి నిర్మాణం, సమీకృత మండల కార్యాలయం నిర్మాణం, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, బాలికల వసతి గృహాలు ఇలా ఎన్నో ఉన్నాయి. నూతన సర్పంచులకు మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసే అవకాశం లభించనుంది. ప్రజలు సామాజిక సమీకరణాలతో ఉండవ్యక్తులను గెలిపించే అవకాశం లేకపోలేదు. చూడాలి ఫలితాలు ఎలా ఉంటాయో.

# కెమ్మసారం ఎల్లయ్య ఉద్యోగరీత్యా సౌమ్యుడు



**- ఈఈడబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగికి ఘనంగా సన్మానం**

సిద్దిపేట, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక): కెమ్మసారం ఎల్లయ్య ఉద్యోగరీత్యా సౌమ్యుడు.. కృషిపరుడు అని సిద్దిపేట ఏకలవ్య ఎరుకల ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రిటైర్డ్ డిపిఓ కెమ్మసారం పోచయ్యఅన్నారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సిద్దిపేట ఏకలవ్య ఎరుకల ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన టిజీఎస్ఆర్టీసీ రాజమణి-ఎల్లయ్య దంపతులను శాలువా, పూలదండలతో హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ ఎన్.వై.గిరి, ఈఈడబ్ల్యూఎస్ ప్రధాన కార్యదర్శి దేవర కనకయ్యతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిజీఎస్ఆర్టీసీ సంస్థలో సుదీర్ఘంగా ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతను నిర్వర్తించిన వ్యక్తి కెమ్మసారం ఎల్లయ్య అని అన్నారు. తాను ఆర్టీసీలో 30 సంవత్సరాలు ఒకే బస్ డిపోలో పనిచేసి సంస్థకు ఆక్యుపెన్సిని పెంచి ఐదుసార్లు ఉత్తమ డ్రైవర్ గా గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. డ్రైవర్ అంటే రోడ్డుపై క్షణం కూడా కన్నార్పకుండా 360 డిగ్రీల కోణంలో నిఘా ఉంచి ప్రయాణికులను సురక్షితంగా గమ్యాలకు చేర్చే ఉద్యోగమని అలాంటి ఉద్యోగంలో తాను 60 సంవత్సరాల వయసులో కూడా ఎలాంటి తప్పిదాలు చేయకుండా ఉద్యోగ విరమణ చేయడం గొప్ప విశేషమని తెలిపారు. గతంలో ఎల్లయ్య చేసిన మంచి పనులను, వారి ద్వారా సహాయన్నీ పొందిన కొందరు జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టియుఎస్ ప్రధాన కార్యదర్శి కెమ్మసారం రవీందర్, విద్యుత్ శాఖ ఏఈలు కెమ్మసారం కనకయ్య, మల్లేశం, ప్రభుత్వ ఉపాధ్యాయులు దేవర మల్లయ్య, ఏకలవ్య ఎరుకల ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కెమ్మసారం నర్సింలు, కెమ్మసారం యాదగిరి, కెమ్మసారం రవి, సిద్దిపేట ఏకలవ్య ఎరుకల సంఘం అధ్యక్షులు కెమ్మసారం రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల పెండింగ్ పిఆర్సి, డిఏ బిల్లులు వెంటనే చెల్లించాలి



**-బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న పిఆర్సి, డిఏ బిల్లులను వెంటనే చెల్లించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టియుపియుఎస్) ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తపస్ సభ్యులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రఘునాథ్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం రఘునాథ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ పిఆర్సి, డిఏ బిల్లుల చెల్లింపులపై రాబోయే అసెంబ్లీ సమావేశాలలో బిజెపి ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నవంబర్ 23 నుండి మరొకసారి పట్టభద్రుల ఓటు హక్కును నమోదు చేసుకుని వారు తప్పకుండా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మందమర్రి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):- పట్టణంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో 2000-2001 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు ప్రతి ఒక్కరూ విద్యార్థి జీవితంలో గుర్తుండిపోయే తీపి జ్ఞాపకాలను మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ, ఒకర్ని ఒకరూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని, మధుర జ్ఞాపకాలను తలుచుకుంటూ సంతోషంగా గడిపారు. వారు చదువుకున్న రోజుల్లో కొన్ని మధుర జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ, సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీల చైతన్యం కోసం త్వరలో పాదయాత్ర





**-కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం హర్షణీయం**
**-ఉమ్మడి జిల్లాలో బీసీలపై ఇంకా వివక్ష కొనసాగు తుంది -కొంతమంది బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు**
**-బిసి పొలిటికల్ జెఏసి ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 10 తెలంగాణ పత్రిక బీసీల చైతన్యం కోసం త్వరలో ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర చేపడతానని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలిపారు.ఆదివారం వనపర్తి పట్టణంలోని నాగయ్య రెసిడెన్సీలో బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాచాల యుగంధర్ గౌడ్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం హర్షణీయమని,ప్రతి ఒక్కరూ కుల గణనకు సహరించాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా బీసీల అభివృద్ధి కోసం ఎన్నో నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాత్రం బీసీలను విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర కుల గణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని కృషి చేస్తుంటే...మరోవైపు కొంతమంది నాయకులు మాత్రం బీసీలను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి జిల్లాలో బీసీలపై ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని,బీసీలను రాజకీయంగా ఆర్థికంగా అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.త్వరలో చేపట్టబోయే పాదయాత్రకు అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు,రూట్ మ్యాపుపై చర్చించేందుకు అన్ని మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,బిసి పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్,రాఘవేందర్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కోళ్ల వెంకటేష్, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎబిజె సత్యం సాగర్,ఎరుకల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బలరాం,సూగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్,యాపర్ల మాజీ ఎంపీటీసీ,విక్రమ్ గౌడ్, వై-శాఖపూర్ మాజీ సర్పంచ్ రవి కుమార్ యాదవ్,వాల్మీకి సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ నాయుడు,యాదవ సంఘం జిల్లా నాయకులు పరుశురాం యాదవ్ గౌడ సంఘం నాయకులు రవీందర్ గౌడ్, సూగురు శ్రీనివాస్ గౌడ్,మేఘనాథ్ గౌడ్,మత్స్య సంఘం జిల్లా నాయకులు గువ్వల చెన్నయ్య,శివ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండల ముస్లిం కమ్యూనిటీ హాల్ (షాదీఖానా) నిర్మాణ కమిటీ ఎన్నిక



**-కేసముద్రం ప్రతినిధి, నవంబర్ 10( తెలంగాణ పత్రిక)**

ఆదివారం కేసముద్రం మండలం లోని వివిధ గ్రామాల ముస్లింల మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేసముద్రం మండల ముస్లిం కమ్యూనిటీ హాల్ (షాదీఖానా) నిర్మాణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి అధ్యక్షులుగా కేసముద్రం స్టేషన్ కు చెందిన షేక్ మొహమ్మద్ అలీ, ఉపాధ్యక్షులుగా కల్వల గ్రామానికి చెందిన యాకుబ్ పాషా, అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ జాని టి.వి., ప్రధాన కార్యదర్శిగా పెనుగొండ గ్రామానికి చెందిన డా: షేక్ జావెద్, కార్యదర్శిగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అల్లావుద్దీన్ సహాయ కార్యదర్శిగా ఇంటికన్నె గ్రామానికి చెందిన డా: మహమ్మద్ తాజుద్దీన్, కోశాధికారిగా కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన షేక్ అక్బర్, గౌరవ సలహాదారులుగా మహమ్మద్ జలాల్ షరీఫ్ కేసముద్రం స్టేషన్, మహమ్మద్ అమీరుద్దీన్ ఉప్పరపల్లి, షేక్ ఖాదర్, అర్పనపల్లి, ఎన్నుకోవడం జరిగింది. మరియు కార్యవర్గ సభ్యులుగా కేసముద్రం స్టేషన్ గ్రామానికి చెందిన మహమ్మద్ రజాక్, షేక్ మహబూబ్, కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన షేక్ యాకుబ్ పాష, షేక్ సర్వర్, షేక్ నాగుల్, పెనుగొండ గ్రామానికి చెందిన సయ్యద్ ఖాదర్ బాబా, అర్పనపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మదార్, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ సలీం, ఇంటికన్నె గ్రామానికి చెందిన మహమ్మద్ అలీమ్, రంగాపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అంకూస్, షేక్ అహ్మద్, కల్వల గ్రామానికి చెందిన మహమ్మద్ నాగుర్ మీరా, మహమూద్ పట్నం గ్రామానికి చెందిన డా: షేక్ బాషమియా, కోరుకొండపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ రహీం పాష, మహ్మద్ సైదులు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మహ్మద్ హఫీజ్, షేక్ సర్వర్, షేక్ నయీం, మహ్మద్ గఫార్, షేక్ మైబు సుభాని, షేక్ జావిద్, మహ్మద్ మౌలానా, మహ్మద్ యాకుబ్ పాష, మహ్మద్ యాకుబ్ పాష, షేక్ నజీర్, మహ్మద్ అంకూస్, మహ్మద్ రహీంపాష, షేక్ ఇమాం, మహ్మద్ ఖాజా మొహినుద్దీన్, మహ్మద్ రహీం, మహ్మద్ ఖాజపాష, మజుహర్ పాష పాల్గొన్నారు. సమావేశం అనంతరం అధ్యక్షునిగా ఎన్నికైన షేక్ మొహమ్మద్ అలీ కి సభ్యులందరు శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారత రాష్ట్ర సమితి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



ూపెద్ద గూడూరు/ కొత్తగూడెం/ గంగారం:- నవంబర్ 10. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండల భారత రాష్ట్ర సమితి పార్టీ, గూడూరు పట్టణ ముఖ్య కార్యకర్తలు సమావేశం. గూడూరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చీదురు వెంకన్న అధ్యక్షతన జరిగిన, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నూకల సురేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలపరచలేదు. ప్రజలలో పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉన్నందున, స్థానిక సంస్థల్లో గూడూరు సర్పంచ్ స్థానాన్ని బిఆర్ఎస్ గెలుస్తుందని, దీనిలో ఎలాంటి సందేహానికి తావులేదన్నారు. ఇప్పటివరకు కొత్త సంక్షేమ పథకాల అమలు లేకపోగా, గతంలో మన బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుపరిచిన, సంక్షేమ పథకాలు కొనసాగించలేని, చేతగానికాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ప్రజల ఆకాంక్షను నెరవేర్చలేని ప్రభుత్వానికి, ప్రజలు త్వరలో బుద్ధి చెప్తారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్, రైతు కోఆర్డినేటర్ సంపంగి రామచందర్, మాజీ టౌన్ అధ్యక్షుడు ఎదునూరు వెంకన్న, మండల ప్రచార కార్యదర్శి భూక్య సురేష్ నాయక్, గూడూరు మండల బి ఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ ఎల్లయ్య,టౌన్ యూత్ అధ్యక్షుడు నూకల అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు సంపంగి రాములు, నీలం సతీష్, బొంత రాములు, వాంకుడోతు వెంకన్న,బత్తుల యాదగిరి, దోమ వెంకన్న, కసరబోయిన రంజిత్,వాంకుడోతు రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం

**-జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు**





గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక):బాల్యవివాహాలను నిర్మూలద్దాం బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం అని జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని, మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్యవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు సంబంధిత అధికారులు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందని చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం బాల్యవివాహాలను అడ్డుకట్ట వేసేందుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన హెల్ప్ లైన్ నెంబర్ ల ద్వారా వెంటనే సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని తెలిపారు. బాల్య వివాహం నేరం చట్టం ప్రకారం శిక్షార్హులు, బాల్య వివాహం చేసిన.. చేసుకున్న.. ప్రోత్సహించిన రెండేళ్ల జైలు లక్ష రూపాయల జరిమానా అనే నినాదాలతో తల్లిదండ్రుల్లో విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని బాల్యవివాహాలు చట్టవిరుదమని పిలునిచ్చారు.

# రాజకీయ నినాదం కాకుండా ప్రజల నినాదంగా మారాలి



**జేపీసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్**

చేర్యాల, నవంబర్ 10, (తెలంగాణ పత్రిక):
చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశం రాజకీయ పార్టీల నినాదం కాకుండా ప్రజల నినాదంగా మారినప్పుడే చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకు సాధ్యపడుతుందని జేఈసీ చైర్మన్ డాక్టర్ రామగాళ్ల పరమేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన చేర్యాలలో మాట్లాడుతూ జేఏసీలో ఉన్న అనుబంధ కమిటీలు తక్షణమే బాధ్యతలు చేపట్టి క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజల పక్షాన పని చేస్తూ రేపటి రోజుల్లో ప్రజలను ఉద్యమం వైపు నడిపిస్తూ రెవెన్యూ డివిజన్ సాధనకు ప్రతి ఒక్కరు జేఏసీ చైర్మన్ తో పాటు గ్రామస్థాయిలో ఉన్నటువంటి అధ్యక్షుల నుండి అనుబంధ సంఘాల బాధ్యులు అందరు కలిస్తేనే తప్ప అది ప్రజల నినాదంగా మారదని అన్నారు. రాజకీయ పార్టీల నినాదం ప్రజల నినాదమై రానున్న రోజుల్లో ప్రజల దైనందిన జీవన విధానంగా మారాలని అన్నారు. ఆ దిశగా మండల కమిటీలను ప్రకటిస్తున్నామని తెలిపారు. ప్రకటించారు. చేర్యాల టౌన్ కన్వీనర్ గా ఆడేపు నరేందర్, కో కన్వీనర్ కాటం సురేందర్, చెవిటి లింగం, పోలోజు కుమారస్వామి, చేర్యాల రూరల్ కమిటీ కన్వీనర్ గా నర్ర మహేందర్ రెడ్డి, కో కన్వీనర్ మంజ మల్లేశం, కొమురవెల్లి మండల కన్వీనర్ గా చెరుకు రమణారెడ్డి, కో కన్వీనర్లుగా దండ్యాల లక్ష్మారెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, మద్దూరు మండల కన్వీనర్ గా రామడుగు బాలరాజు, కో కన్వీనర్లుగా మోకు ఉదయ్ రెడ్డి, జంగిలి యాదగిరి, దూల్మిట్ట మండల కన్వీనర్ గా సుందరగిరి భాస్కర్, కోడెం యాదగిరి, వలబోజు నర్సింహా చారి, మహిళా జేఏసీ కన్వీనర్ గా ఇర్రి ఉమా సురేష్ రెడ్డి, అసంఘటిత కార్మికుల జేఏసీ కన్వీనర్ గా ముస్త్యాల గణేష్, కో కన్వీనర్ గా ఒగ్గు తిరుపతి, కార్యాలయ కార్యదర్శిగా బండి శ్రీనివాస్ గౌడ్ (చేర్యాల) లను అధికారికంగా ప్రకటించారు. ఈ సమావేశంలో డివిజన్ కో కన్వీనర్ తోకల ఉమారాణి, రాజకీయ పార్టీల సంప్రదింపుల కమిటీ సమన్వయకర్తలు పుర్మ ఆగంరెడ్డి, అందే బీరయ్య, జేఏసీ అధికార ప్రతినిధి అందె అశోక్, కార్యక్రమాల అమలు నిర్వహణ కమిటీ సమన్వయకర్త ఆది శ్రీనివాస్, కార్యాలయ కార్యదర్శి బండి శ్రీనివాస్ గౌడ్ లు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు







కొడిమ్యాల ప్రతినిధి నవంబర్ 10.తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో స్వామి వారి జన్మ నక్షత్రం అయిన శ్రవణ నక్షత్రము శనివారం సాముహిక సత్యనారాయణ స్వామి వ్రతములు ఘనంగా జరిగాయి. ఇట్టి వ్రతములో దాదాపు 75 మంది దంపతులు కుర్చున్నారు. వ్రతము అనంతరము అన్నప్రసాద వితరణ జరిగింది. ఇట్టి పూజ కార్యక్రమాలు అర్చకులు నాగరాజు రమేష్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి. కార్యక్రమంలో దాతలు, భక్తులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమానికి హాజరయ్యిన మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా నవంబర్ 10): ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన గుండమాల కాంతమ్మ గత నెల 31న స్వర్గస్తు లు అయ్యారు.శనివారం రూరల్ మండలంలోని సీఎంఆర్ ఫంక్షన్ హల్ లో ఆదివారం కుటుంబ సభ్యులు దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాలమహనాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాసరావు హాజరయ్యి గుండమాల కాంతమ్మకు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కరాటే వేణు,ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు,నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ పాలపాటి మిన్ను,గండి ఉపేందర్ రావు,నాగేల్లి లింగయ్య,దామళ్ళ అశోక్,గుండమాల ఆంజనేయులు, కుమ్మరి శ్రీను నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ టిడిపి నాయకులు మైపాల్ రెడ్డి



తెలంగాణ పత్రిక 10 రాయికోడ్ మండల పరిధిలోని ఔరంగాబాద్ గ్రామానికి చెందిన దండు నాగార్జున మానస రాయిపల్లి బృందావన్ గార్డెన్స్‌లో తాజా మాజీ సర్పంచ్ వివాహం వివాహ వేడుకల్లో పాల్గొన్న జహీరాబాద్ పార్లమెంట్ టిడిపి పార్టీ కార్యదర్శి మైపాల్ రెడ్డి ఆదివారం మధ్యాహ్నం పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దుర్గం మంజుల కు ఘన నివాళులు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 10 (తెలంగాణ పత్రిక):- నేతకాని మహర్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, బిజెపి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ మాతృమూర్తి దుర్గం మంజుల ద్వాదశ కర్మ ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ నేతకాని మహర్ సంఘం సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా దుర్గం మంజుల చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించి, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం ఎల్లయ్య, సీనియర్ నాయకులు కామెర లక్ష్మణ్, సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్, గోమాస కిరణ్ ,దుర్గం లింగయ్య, వెంకటస్వామి, చల్లూరి రాజు, జాడి రాజేష్ లు పాల్గొన్నారు.

# నేడు ములుగు జిల్లాకు కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి, బండి సంజయ్ కుమార్ రాక.

**-జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



ములుగుజిల్లా నవంబర్10 తెలంగాణ పత్రిక( ములుగు జిల్లా ప్రతినిధి )నేడు సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమము పై కేంద్ర హెూం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించనున్నారని నేడు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. తెలిపారుఅనంతరం కేంద్ర మంత్రి వెంకటాపూర్ మండలంలోని నందిపహాడ్ గ్రామమును సందర్శించి తదనంతరం ములుగు చేరుకొని, భూపాలపల్లి జిల్లాకు బయలుదేరుతారని ఆయన తెలిపారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించనున్న సమీక్ష సమావేశంనకు ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులందరూ సంబంధిత సమాచారంతో పాటు తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

# ఆల్ ఇండియా ఇంటర్ సాయి రోయింగ్ ఛాంపియన్ షిప్ లో రజితం సాధించిన హేమంత్



సముద్రం ప్రతినిధి, నవంబర్ 10( తెలంగాణ పత్రిక)ఆల్ ఇండియా ఇంటర్ సాయి రోయింగ్ ఛాంపియన్ షిప్ లో రజత పతకం సాధించిన నల్లగొండ హేమంత్. కేరళలో నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ సాయి రోయింగ్ ఛాంపియన్షిప్ లో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని రజిత పథకం సాధించడం జరిగింది.హేమంత్ ను జెఎన్టిహెచ్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ మరియు ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్ అలాగే లయోలా కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.హేమంత్ చిన్న తనం నుండి వివిధ వివిధ పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు మరియు రజిత పథకాలు సాధించడం జరిగింది